

నవతకు, నాణ్యతకు
మరోపేరు 'సరిత'
శారీస్ & డ్రెస్ మెటీరియల్స్
SARITA®
FABRICS
BOMBAY-1
SAREES, & DRESS MATERIALS
తయారుచేయువారు: సరిత శారీ సెంటర్
బొంబాయి 400001
అన్ని షాపులలోనూ లభించును

రాజుగారి నగ్న స్వరూపం!

"పూర్తిగా నగ్నం చేసేశారు" అన్నాడు నా టాక్సీ డ్రైవరు. మేం అప్పుడు ప్రధాన మంత్రికి రక్షణ వలయంగా కట్టినటువంటి అందవికారమైన పెద్ద గోడ పక్క నుంచి వెళుతున్నాం.

అది నాకు కొత్త మాట. అందుకే దాని అర్థం ఏమిటని అడిగాను. అతను నాకు ఒక కథ చెప్పాడు.

అనగా అనగా ఒక రాజుండే వాడు. ఆయన దగ్గర ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్నటువంటి నమ్మకస్తుడైన పనివాడు ఒకడుండేవాడు. ఒక రోజు రాజుగారు స్నానాల గది నుంచి బైటికి వస్తుండగా, ఆ పనివాడు పక్కనుంచి వెళ్తూ రాజును నగ్నంగా చూశాడు. పనివాడు క్షమాపణలు కోరుకున్నాడు గాని రాజు దిగి రాలేదు. ఆయన అక్కడికక్కడే ఆ పనివాణ్ని తొలగించేశాడు. "నన్ను నగ్నంగా చూసిన వాడు నా ఆస్థానంలో ఉండడానికి వీలు లేదు" అన్నాడా రాజు.

సరిగ్గా విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌కు జరిగినదిదే అన్నాడు ఆ టాక్సీ డ్రైవర్. ఆయన ప్రధాన మంత్రిని దిసమొలతో చూశారు. అందుకే అక్కడికక్కడే తొలగించ బడ్డారు. మరి రాజాసాబ్ అటువంటి పని చేయడంలో తప్పు చేశారా అని నేను టాక్సీడ్రైవర్‌ను అడిగాను. ఆయనేమీ తప్పు చేయలేదు. కాకపోతే ఆయన రాజీనామా చేయక పోవలసింది. ప్రధాన మంత్రి దిగిపోయేలా చూడవలసింది అని అతను జవాబిచ్చాడు.

అంటే ప్రధాన మంత్రి ఏం చేశాడని ప్రజలు అనుమానిస్తున్నారో ఆ పనులు ఆయన చేసినట్టేనా అని అడిగాను. చేసే ఉంటారు. ఏదో ఒక రోజు దిగి పోకా తప్పదు. ఎందుకంటే దేశాన్ని మోసం చేసి ఎవరూ తప్పించుకో జాలరు అన్నాడా టాక్సీడ్రైవర్.

భారత దేశంలో సామాన్య పౌరుడు ఆలోచించేది కొంచెం అటూ ఇటూగా ఇదేనని నేననుకుంటు న్నాను. రాజీవ్‌గాంధీ దుస్తులులేని చక్రవర్తి. ఆయన పార్లమెంటులో లేచి నిలబడి, సత్యాన్ని కనిపెట్టడానికి తన శక్తి మేరకు పని చేస్తానని చెప్పవచ్చుగాక, ఆయనను ఎవరూ నమ్మరు. ఒకసారి ఒక మనిషిని మీరు నగ్నంగా చూసిన తర్వాత ఇక ఆయనను పూర్తి దుస్తులలో చూడడం కష్టం.

రాజీవ్ గాంధీ సహచరులు చాలా ఆనందంగా ఉన్నారు. ఇప్పుడాయన వారిలో ఒకరు. బహుశా ఇటువంటి విషయాల్లో తమకంటే ఒక ఆకు ఎక్కువ చదివినటువంటి వారేమో కూడా. వాళ్ళు మోసగాళ్ళయితే ఆయన మోసగాళ్ళకు మోసగాడుగా కనబడ్డాడు. వాళ్ళు లక్షలలో జేబులు నింపుకునే టటువంటి వాళ్ళయితే, రాజీవ్ గాంధీ కోట్లకు పడగెత్తిన వాడని అంటున్నారు. ఎన్ని కోట్లు? 21వ శతాబ్దంలో కూడా ఎన్నికల్లో పోటీ చేయడానికి అవసరమైనంత డబ్బు తమ దగ్గర ఉందని కాంగ్రెస్ (ఐ) పార్లమెంటు సభ్యులు అంటున్నారు. బహుశా వాళ్ళకు సరిగ్గానే తెలిసి ఉంటుంది. ఐతే ఇంత సొమ్ము తమకు చివరికి మేలు చేస్తుందా అనే అనుమానం వాళ్ళకు లేకపోలేదు. పరిణామాల పరంపర ఇట్లా సాగడం చూసి రాజీవ్ గాంధీ సహచరులు చాలా ఆనందం పొందారు. ఐతే భవిష్యత్తు గురించి వాళ్ళు భీతి చెందుతున్నారు కూడా... ఒరిస్సాలో జె. బి. పట్నాయక్ లాగా, మహారాష్ట్రలో అబ్దుల్‌రహమాన్ అంతులే లాగా రాజీవ్ గాంధీ కూడా ఇప్పుడు స్పష్టంగా తలకు మించిన బరువై పోయారు. 1977 తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీ కూడా ఇలా తలకు మించిన బరువు అయినారు. వెంటనే విధేయులైన అనుచరులందరూ గుంపులుగా ఆమెను వదిలి వెళ్ళి పోయారు. ఇప్పుడు హర్యానా ఎన్నికలయి పోయిన అనంతరం, కాంగ్రెస్‌నేతలు తమ "ప్రియతమ" నాయకుణ్ని, ఆయన తల్లిని వదిలేసి నప్పటికంటే త్వరగా వదలి వెళ్ళిపోతారు. దుస్తులు లేని చక్రవర్తికి విధేయులైన పాలితులు కూడా ఉండరు.

న్యూఢిల్లీ లేఖ




డా. జయదుబాషి

ఒకప్పుడు రాజీవ్‌ను హీరోగా ప్రశంసించిన విదేశీ పత్రికలు ప్రస్తుతం అదే మాటంటున్నాయి. ఈ విషయం భారత దేశంలోని మనకు ఎప్పుడో సరిగ్గానే తెలుసు. 1980లో ది లండన్ ఎకానమిస్ట్ పత్రిక ఇందిరాగాంధీని మహారాణిగా అభివర్ణించింది. నాలుగేళ్ళ తర్వాత ఆమె రంగం మీది నుంచి అదృశ్యమైంది. అదే పత్రిక, మిగిలిన చాలా పత్రికల లాగే రాజీవ్‌గాంధీని ప్రశంసించింది. నిజానికి ఆ పత్రిక చాలా తరచుగా భారత దేశం గురించి వ్రాస్తూ నిరుత్సాహపూరితమైన వైఖరిని తీసుకుంటుంది. ఈ మధ్య ఆ పత్రిక ఏం వ్రాసిందో చూడండి! "రాజకీయాలకు అతీతంగా రాజీవ్ గాంధీ స్వయంగా నిర్మించుకున్న ఉన్నత స్థానం నుంచి ఆయన పడిపోవలసి వస్తున్నది. ఆయనకు తన పార్టీ మనుషులను సంరక్షించక తప్పడం లేదు. ఆయన మరొక రాజకీయవేత్తలాగా మాత్రమే కనబడు తున్నాడు. ఆయన సహచరులు ఆనందిస్తున్నారు."

కాని, ఆయన దేశంలో ఉన్నవారు మాత్రం ఆనందించడం లేదు. బహుశా జాతీయ వార్తా పత్రికలుగా చెప్పబడుతున్న పత్రికల సంపాదకులు కొందరు మినహాయింపు కావచ్చు. తనకు మద్దతును, లేదా కనీసం మౌనం వహించేందుకు ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధమై రాజీపడి ఉన్న వ్యక్తి నుంచి ఒక రాయబారాన్ని గ్రహించేందుకు ఇదే సమయమని వాళ్ళు లెక్కలు కట్టుకుంటూ ఉండవచ్చు. ఎవరైనా లంచాలు తీసుకునే వాళ్ళే తిరిగి లంచాలు ఇవ్వగలరు కూడా. కాని తానింకా రాజునేనని నమ్మేలా చూడడానికి జాతి యావత్తుకూ లంచం పెట్టడం ఒక రాజుకైనా సరే

(70వ పేజి చూడండి)



గోద్రెజ్

క్రొత్త

మేగా

నీలి డిటర్జెంట్ బిళ్ల

ఎఓఎస్ కల్గినది



భారతదేశపు ప్రముఖ అధికార-రక్షకురాలు రజని ఇప్పుడు ఉపయోగించేది కేవలం మేగా.

*ఎఓఎస్ – మరింత నురుగు, మరింత శుభ్రపరిచే శక్తి ఇచ్చే ఒక అద్భుత దినుసు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

29 మే-4 జూన్, '87

శ్రీ ప్రభవ నామ సం. జ్యేష్ఠ శు. విదియ

సంపుటము 79 : సంచిక 39

ముఖ్య సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :

మతుకుమల్లి మాధవరావు

విడిప్రతి వెల	రు. 2.75
పోస్టులో 6నెలల చందా	రు. 80.60
పోస్టులో 12నెలల చందా	రు. 161.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి : రమ్యకృష్ణ

(ఫోటో : ప్రభుశంకర్)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు

ముఖచిత్రం

1–7 మే సంచిక "ముచ్చర్ల అరుణ" ముఖచిత్రంతో మమ్ములను మురిపించింది.

–గోరంట్ల అనంతపద్మనాభయ్య, ధర్మవరం

వేయి పడగలు

అర్ధ శతాబ్దం తర్వాత, మళ్ళీ
ముద్రిస్తున్న మహాకవి
వేయి పడగలు
నేయి మీగడలు
చదివే వారికి చాలవు
రేయి పగలు
తెలుగు సంస్కృతి, సంప్రదాయం
వెలుగుకు తెచ్చే కవిసామ్రాట్
కలం.... చదువరుల కేంతో బలం.....
అందిస్తున్న మీరు
అందుకోండి మా వందనాలు.....

–డాక్టర్ వేసారపు మాధవయ్య, పుత్తూరు

★ ★ ★

శ్రీ కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి "వేయి పడగలు" సీరియల్‌గా ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించడం యావదాంధ్ర జగత్తుకే మహా పర్వమని భావిస్తున్నాను. వేయి పడగలు నవల వేయి పడగలు గల ఫణిరాజు వంటిది. విశ్వనాథ చాలా చమత్కృతి గల మహామనీషి. మాట కఠిన మైనను మనసు వెన్నపూస. 1970లో విశాఖ నగరంలో జరిగిన ఒక మహాసభలో వారిని సన్నిహితంగా చూచి చేరుట జరిగింది. శ్రీ తెన్నేటి విశ్వనాథం గారి ద్వారా నన్ను పరిచయం చేసుకుని భయపడుతూ వారిని చిన్న ప్రశ్న అడిగితిని.

వారు నన్ను మొదట పరిశీలనగా చూచినను తరువాత చిరునవ్వుతో ఆశీర్వదిస్తూ చక్కని సమాధానం ఇచ్చారు. నేటి వరకు ఆ మహానుభావుని నా మనస్సులో పూజిస్తూనే యున్నాను. ఆ మహనీయుని "వేయి పడగలు" ఆంధ్ర సచిత్ర వారపత్రిక ద్వారా ప్రచురించి పండిత పామరులందరికి లభింప జేయుచున్నందులకు నా అభి నందనము లను సమర్పించు చున్నాను.

–పప్పు లక్ష్మీనారాయణ, విశాఖపట్టణము

★ ★ ★

10–4–87 సంచికలో ప్రారంభమయిన కవిసామ్రాట్ గారి "వేయి పడగలు" చూచి మా ఆనందానికి హద్దులు లేవు. కారణం? మాతాతయ్య ఈ నవలగురించి చెప్పారు. మేము చదివి ఆనందించే అదృష్టంలేదు. మేము దూరప్రాంతంలో ఉన్నాము. అదే నవల మరల పత్రికవారే ప్రచురించుచున్నందులకు మా హృదయపూర్వక అభివందనాలు.

–వంజాశ్రీనివాసరావు, జాల్కానగర్ (మ. ప్ర.)

కథలు

"ఎన్‌కౌంటర్" కథ చాలా బాగుంది. ఈ కథ నేటి సమాజానికి అద్దం పడుతుంది. రచయితకు నా అభినందనలు. –యక్కంటి శ్రీనివాసరావు, నందిగామ

★ ★ ★

'అరుణ' ముఖచిత్రంగల పత్రికలో 'కళ్యాణ ఘడియ' కథ చాలా బావుంది.

–చోడవరపు నాగేశ్వరరావు, రమాదేవి, హైదరాబాదు

★ ★ ★

1–7 మే 1987 పత్రిక ముచ్చర్ల అరుణ ముఖచిత్రంతో బాగుంది. శ్రీ దూరి వెంకటరావు గారి 'కళ్యాణ ఘడియ' కథ బాగుంది. చంద్రంలాంటి అకతాయి కుర్రాళ్ళున్నంత కాలం కొన్ని కొన్ని ఇబ్బందు లెదురైనా కొన్ని సమయాల్లో మంచే జరుగుతుంది. అదే ఈ కథలో రచయిత వివరించారు. చంద్రం లాంటి వారికి కనువిప్పు కలిగేలా వుంది.

–పోలోజు వెంకటాచారి, హైదరాబాదు

★ ★ ★

"ఇంతకు మించి ఏమీ వద్దులే" కథ వాస్తవానికి దగ్గరగా ఉంది. మహాలక్ష్మి, మహాదేవయ్య పాత్రల చిత్రణ బావుంది. రచయిత్రికి మా ధన్యవాదాలు.

–శ్రీపాద శ్రీనివాస్, కొల్లూరు శాంతామణి, బొబ్బిలి

★ ★ ★

1–7 మే '87 సంచికలో 'బిందగిలి పోనాది', 'ఇంతకు మించి ఏమీవద్దులే' కథలు బాగున్నాయి.

–యన్. కనకారావు, పర్లాకిమిడి

(70 వ పేజీ చూడండి)

విక్టోరియా ఫాల్స్

ప్రపంచంలోని జలపాతాల్లో జింబాబ్వే దేశంలో ఉన్న 'విక్టోరియా ఫాల్స్' గురించి గొప్పగా చెప్పుకుంటారు. ఆఫ్రికా ఖండంలో ప్రవహించే నాల్గవ మహానదైన 'జాంబేజీ' నది ఈ ఫాల్స్‌కు రూపం పోసింది. 2700 కిలోమీటర్ల పొడవున్న జాంబేజి నది తన జన్మస్థలం నుండి 1300 కిలోమీటర్ల దూరంలో – జింబాబ్వే మరియు జాంబియా దేశాల సరిహద్దు వద్ద – వర్ణనకు అందుబాటులో లేదన్నట్లుగా పాతాళలోకానికి దారి చేసుకుందా అన్నట్లుగా తటాలున వంగి పోతుంది. భూగర్భ శాస్త్రజ్ఞులు ఫాల్స్ వయస్సును 150 మిలియన్ల సంవత్సరాలని అంచనా వేసారు.



ఏ కోణం నుండి చూసినా అందమే!

ఎన్నో వంపు సొంపుల్ని ఇముడ్చుకున్న ఈ జలపాతం కన్నుపడని కన్యలా 1855 వ సంవత్సరం వరకు మానవ ప్రపంచానికి తెలియకుండానే ఉంది. ఈ సంవత్సరంలో నవంబర్ 16 నాడు డా. డేవిడ్ లివింగ్ స్టోన్ మొదటిసారిగా ఈ జలపాతం ఉనికిని గుర్తించి 'విక్టోరియా ఫాల్స్' గా నామీకరించాడు. గౌరవార్థం ఫాల్స్‌కు దగ్గరలో లివింగ్‌స్టోన్ యొక్క పెద్ద కంచు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కాలక్రమేణా, మెల్ల మెల్లగా మనిషి చర్యలు మొదలయి అక్కడ ఓ పట్టణం నెలకొల్పడానికి దారి తీసాయి. 7000 జనాభాతో ఉన్న 'విక్టోరియా ఫాల్స్ టౌన్'అందంగా ఉండి దర్శకులకు కావలసిన సదుపాయాలను సమకూరుస్తుంది.



డా. డేవిడ్ లీవింగ్ స్టోన్ విగ్రహం

విక్టోరియా ఫాల్స్ సుమారుగా ఒకటిన్నర కిలోమీటర్ల కంటె ఎక్కువ వెడల్పుగా ఉంటాయంటే నమ్మవలసిందే! ఫాల్స్ ఎత్తు పలు చోట్ల – 61 మీటర్లు మొదలుకొని 108 మీటర్లు – వేరువేరుగా ఉంటుంది. ఇంత ఎత్తుల నుండి బలంగా పడ్డ నీరు భూమిని తాకగానే సన్నని తుంపర ఏర్పడి దాదాపు 500 మీటర్ల పైకి ప్రయాణించి మేఘాల నేర్పరుస్తాయి. కొన్ని చోట్ల ఈ తుంపర ఒడ్డునున్న చెట్లకు తగిలి బిందువులు ఏర్పడి కిందికి పడడంతో దర్శకులకు వర్షంలో నిల్చున్న అనుభూతి కలుగుతుంది. జలపాతం వెడల్పునంతా చూడడానికి ఎదురు ఒడ్డు అంచు అంతా చక్కని కాలిబాట నిర్మించారు. నచ్చిన చోటల్లా కాస్సేపు కూర్చోని తనివి తీరా 'ఫాల్స్'ను చూస్తుండవచ్చు.

ఫాల్స్ నుండి మళ్ళి, నది రూపాన్ని సంతరించుకొని ప్రశాంత లక్షణాన్ని ప్రస్ఫుటంగా ప్రదర్శిస్తూ, ఇంకా 1400 కిలో మీటర్లు తూర్పు దిశగా ప్రయాణించి, జాంబేజి నది ఇండియన్ మహాసముద్రంలో కలిసిపోతుంది.


జింబాబ్వే దేశం వెళ్ళిన వారు విక్టోరియా ఫాల్స్‌ను సాధారణంగా చూసి, ఎంతో వింత అనుభూతిని మోసుకు వస్తారు. ఈ అనుభవాన్ని తోటి నలుగురికి తెలుపాలని ఉత్సాహపడడంతో విక్టోరియా ఫాల్స్‌లో ఉన్న మహత్తర శక్తి బయటపడుతుంది.

కిలో మీటర్ సగానికి పైగా వ్యాపించిన విక్టోరియా ఫాల్స్




వ్యాసం – ఫొటోలు :
టి. సంపత్‌కుమార్

ఉక్కుతో దీటైన శక్తినిచ్చే...



విష్ణు సిమెంట్

ప్రత్యేకమైన హైగ్రేడ్ లైమ్‌స్టోన్‌తో తయారై
మరేయితర సిమెంటుకన్నా
అత్యధిక ధృఢమైనది



నాణ్యతకు గుర్తు
శ్రేష్ఠతకు మెట్టు

శ్రీ విష్ణు సిమెంట్ లిమిటెడ్

గుల్‌మొహర్ ఎవెన్యూ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్ - 500 482.

MARS SVCL 15/86

నిత్య నూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

రామేశ్వరము గారికి తలకొట్టినట్లయ్యెను. రంగారావుగారి వంక చూచెను. ఆయన పెద్ద తల్లి కుమారుని వంక చూచుటలేదు. రామేశ్వరము గారికి ఏమి చేయవలయునో తెలియదు. కాని యెట్లో గౌరవము కాపాడు కొనెంచి, "యేమే రత్నగిరి! బాగుగానున్నది! మీ దేవదాసి ధర్మారావు ఉంచుకొనెనా యేమి? తండ్రికొడుకు లిద్దరు తల్లికూతుండ్ర నిద్దఱ నుంచుకొనుట. సరే మీకు వరుసయేమి, వావి యేమి!" అని పెద్దగా నవ్వి అల్లరి చేసెను

రత్నగిరికి కోపము వచ్చెను "అయ్యా! మన మెంతవార మయినను మాటలాడుట తెలిసి ఉండవలయును. ప్రతిదానికి హద్దు కలదు. ధర్మారావుగారును దేవదాసియు అన్నయు చెల్లెలును. మేము కులము తక్కువ వారమని నోటికొచ్చినట్లెల్ల మాటాడరాదు. మీరు దమ్మిడి యిత్తురని రాలేదు. రామేశ్వర శాస్త్రిగారిచ్చిన పది యెకరాల సుక్షేత్ర మున్నదినాకు. నాకు పొట్ట జరుగకపోదు. ఈ గడ్డమీద పుట్టితిమి. ఈ గడ్డ మీద

(గత సంచిక తరువాయి)

పెరిగితిమి. తరతరముల నుండి ఈ ప్రభువుల ఉప్పు తిన్నాము గనుక, బాబయ్యగారి పట్టాభిషేకమునకు నావిద్య చూపించుటకు వచ్చితిని గాని, తమరిచేత నిట్లు మాటలు పడుటకు రాలేదు. నావిద్య మీకు తెలియలేదు. తుచ్ఛములైన కీర్తనలు నేర్చుకొని, యే కోశమున అభినయ మన్నది యెరుగని వయసుకత్తెలు మీకు నచ్చినట్లు నేను నచ్చెదనా! మనదేశము నుండి యీ భరతము నశించి యెన్నాళ్ళయినది? బాబయ్యగారు కూడ చెప్పిపొమ్మన్నచో వెళ్ళిపోదును. మాకును గౌరవము కలదు" అని పెద్దగా విదలించెను.

అప్పుడు ప్రభువుగా రేమియు మాటాడలేదు. రామేశ్వరముగా రింత అయిన తరువాత ఊరకుండినచో తమ గౌరవభంగ మనుకొని జమీందారు గారు చెప్పినట్లే "నిన్నస లెవరు పిలిచిరి? పొమ్మని గద్దించిరి. రత్నగిరి ప్రభువు వంక చూచెను. ప్రభువు పెద తల్లి కొడుకు పక్షమున అభిమానపడి రత్నగిరిని పొమ్మనెను. రత్నగిరి అందఱకు నమస్కారములు చేసి తన మేళముతో సభ నుండి నిష్క్రమించెను. పోవుచుండగా తొందరలో ఆమె కాలియందె సీల వదులుగా నున్నది కాబోలు జారి క్రింద పడెను. ఆమె అందె తీసికొనుటకైన ఆగలేదు. ఒక పరిచారకుడది తీసి ఆమె కీయబోయెను. ఆమె వానితో మాటాడక, అందె పుచ్చుకొనకయే చరచర నడచి పోయెను.

తరువాత సభలో కలవరము పుట్టెను. సభికులు తెగ గుసగుసలాడ మొదలు పెట్టిరి. కొందరు "భోగముదాని కంత పొగరేమి? ప్రభువు ఎదుట ఆయన బంధువును పెదతల్లి కుమారుని పెత్తన దారునట్లు విదలించునా? రాజు మంచివాడు కనుక అంతతో సరిపోయినది" అనియు, మఱి కొందరు "ఎవరి గౌరవము వారిది. భోగము వాండ్రయిన మాత్రమున వారికి వరుస లేదా? సభలో అట్లు పరాభవించినచో ఎవరూర కుందురు?" అనియు, వేఱొక తెగవారు "ఈ ధర్మారా వెవరయ్యా? ప్రభువునకు కూడ ఎదురు నడువ చాలిన వాడు! ఆయనను రాజుగారు కూడ ఏమియు అనలేదు.

ఆయన అంత గొప్పవాడు కాబోలు' అనియు అనేక విధముల జన మన్నది అనకుండ పెద్ద రొద చేసిరి

ఆ నా డంతటితో సభ ముగించ బడెను దొర లందఱు మొగము లందు లజ్జాభిమానములు, అసూయా కోపములు కనరాగా మౌన ముద్ర వహించిరి రంగారావుగారు మేడ మీదికి పోయిరి దివానుగారును, తక్కిన ముప్వురును సమావేశమైరి జమీందారు గారు రామేశ్వరముగారి మీద నీవు సర్వమును పాడు చేసితివి ఏమిటీ గోల తెచ్చితివి? ఇవ్వేళ మన కెంతపరువు నష్టమైనది? ఆ బోగము దానిని చీల్చినను పాపము లేదు అది యిన్నెన్ని మాటలన్నది? ఇంతకు దాని దేమి తప్పు? తప్పంతయు నీది ఛీ! ఛీ! నలుగురితో నవ్వుబాటుపని దానిని మనమేమి చేయగలము? ఈ ధర్మారావుతో వచ్చునది? వీని కేమి పని? అది పోయి వీని మరుగు చొచ్చుటయేల? వానిది గుండెయా చెరువా? దాని నెట్లు రానీయ లేదు? సర్వవిధముల నా కీ నాడు తల కొట్టుకొన్నట్లయినది రామేశ్వరమూ! ఇంతయు నీవు చేసితివి ఆ పిల్ల నేమయినను నీవు కామించితివా యేమి, కర్మము! నేను నీ వైపు మాట్లాడనా, వారి వైపు మాట్లాడనా! నిజమున కిందులో వారి దేమియు తప్పు కన్పడలేదు గ్రామములో నున్నవారి మేళమును మి రెందుకు మాట్లాడలేదు? ఛీ! ఛీ! ఛీ! అని యొక పెద్దవాన కురిపించిరి

అది ఆషాఢశుద్ధ సప్తమి వర్షాకాలము వచ్చెను నెలనాళ్ళ నుండి కొంచెము కొంచెము జల్లులు పడుచున్నను, ఆనాటి సాయంతనము చచ్చిపోయిన లక్ష్మణస్వామి సహస్రాకారములు తాల్చివచ్చిన ట్లాకాశ మంతయు నల్లని మేఘము చేత విహితమై కారులు క్రమ్ముకొని వచ్చెను స్వామి తన తొండముతో మందాకినిని పీల్చి, తపించి పోవుచున్న భూమిని చల్ల బఱచుటకు తజ్జల ములు ధారా రూపమున వదలినట్లు మేఘములు సంతతధారగా వర్షించెను ఉన్న ప్రాణి ఉన్న చోటు నుండి కదలకుండ అష్టదిగ్బంధనము చేసినట్లు వర్షములు విజృంభించెను నగారాలు, మద్దెలలు, డోళ్ళు మొదలయిన సర్వ చర్మమయ వాద్యములు దమ్ముకొని పోయెను వాని ధ్వని అంతయు పోయి తననే ఆశ్రయించినట్లు వాన మ్రోతలే యెక్కు వయ్యెను ఈ చెవి నుండి ఆ చెవికి, ఈ పెద నుండి ఆ పెదకు హోరుమని పిచ్చి గాలి విసరి, పందిళ్ళు, పాకలు నేల కూలెను సర్కసు డేరా చిరిగి జీర్ణమై, స్తంభములు, తక్కిన సామాను విరిగి సర్వము శిథిలమై పోయెను ఉరుములు, మెరుపులు భయంకరమై ఆకాశ మంతయు శబ్దమయము, తేజోమయము, జలమయమన్నట్లు నీ రంధ్రమై దశ దిక్కులను కబళించెను ఉత్సవము లంతతో ఆగి పోయెను ఇతర గ్రామజనులు బహుకష్టము మీద తమ స్థానములు చేరుకొనిరి ఆ ముసురు పది రోజులదాక వదల లేదు

ఐదవ అధ్యాయము

వానలు సరిగా తెఱపి యీయక మునుపే రంగారావుగారు చెన్నపురి చేరిరి సుబ్బన్నపేట చెన్నపురివలె సుఖనివాస భూమికాదు దొరలు, దొరసానులు, సినిమాలు, టీపార్టీలు, గవర్నరులు, మహాధికారులు, తారు రోడ్లు, సముద్రతీర విహారములు, చల్లగాలులు, చెన్నపురి అన్న చెన్నపురియా! రంగారావుగారిని తన వానిని చేసికొనెను పల్లెయయిన పేట యేట్టి యేమి లాభము!



వేయిపడగలు

అప్పటికి పోయిన పది రోజులలో రాజధానిలోని సమస్తోద్యోగులకు దొరలయిన వారికి తమ పట్టాభిషేక సందర్భమున గొప్ప విందు జరిపిరి విందయిన మరునాడు డాంబలీసు హోటలు వారికి స్పెన్సరు కంపెనీ వారికి ఏబది వేల రూపాయలు బిల్లుల కింద రంగారావుగారు చెల్లించిరి ఇదిగాక గవర్నరుగారికిని వారి పత్నికిని ఇద్దరకును చెరియొక లక్షరూపాయల వెలగల రత్నహారములు కానుకగా ఇచ్చిరి

చివరకు లెక్క చూచునప్పటికి పట్టాభిషేకమునకు నారు లక్షలును చెన్నపురిలో మూడు లక్షలును తొమ్మిది లక్షలు వ్యయమయ్యెను ఇందులో పాతబాకీలు వసూలయినవి లక్షపోగా ఎనిమిది లక్షలు వ్యయము కనబడెను హరప్పనాయుడు చనిపోవునప్పటికి కోటలో పది లక్షలు నిలువ ఉండెను కృష్ణమనాయుడుగారు వాని నిరువది లక్షలు చేసిరి - వారు యథేచ్ఛముగా ఖర్చు పెట్టిరి పరగణా సొమ్మంతయు ప్రజలే తినిరి అంత దన మెట్లు కూడబెట్టిరో తెలియ లేదు వారు నిలువ జేసి ఉంచిన యిరువది లక్షలలో రంగారావుగారప్పుడే యెనిమిది లక్షలు వ్యయ పఱచిరి రాజ్యమునకు వచ్చి ఆరు నెలలు కాలేదు

యథార్థమైనదేమో తెలియదు కాని దివాను గారును పెత్తనదారులును తలా ఒక యేబది వేలు ఈ దెబ్బలో మూటకట్టిరని వదంతి బయలుదేరెను మొత్తము మీద దుబారా ఖర్చు మిక్కిలిగా జరిగెను పదార్థములు సర్వము ఎక్కడి వక్కడ మాయమయ్యెను గుంపిళ్ళు పాకలకు వేసిన గుంజల దగ్గఱ నుండి అదృశ్యమై పోయెను వానలు వెలిసిన తరువాత దివానుగారు కూడ చెన్నపురి కేగిరి రాధాకృష్ణయ్యంగారాయుడుగార్లు తమ స్వగ్రామములకు పోయిరి కోటలో రామేశ్వరము గారొకరు వారు దానిని మనుతేవో చూచుకొన మొదలిడిరి కాపుసయుగిరిని పదార్థములు సామానులు ఏమయినవో వాని అజ చూచువారు లేకపోయిరి

వానలు వెలిసి కోటకు తామే సర్వాధికారులైన తరువాత రామేశ్వరముగారు పాత పగలు తద్చుకొనవలయునని గాఢముగా వాంఛించిరి తన కొక్క పెద్ద శత్రువులు రత్నగిరి ధర్మారావు వీరిని సాధించుటకు ప్రయత్నములు సాగించిరి భోగము దాని కేమి, అది వంట యింటి కుందేలు! ధర్మారావుని పట్టవలెను ధర్మారావును పిలిపించి, కోటలోనే ఒక తడిపెట్టవలెనని ఊహించి. ఒక సేవకుని పిలిచి ధర్మారావును తాను పిలుచు చుంటినని రమ్మని కబురంపెను ధర్మారావు అతడెవరోయి నన్ను పిలుచుటకు! నేను రానన్నానని చెప్పుము అని కబురంపెను రామేశ్వరమునకు నాభి దగ్గఱ ఒక క్రోధవీచిక బయలుదేరి గుండెలో నొక తావు లాచి, మొగమున కెగదన్ని, భ్రూయుగ మధ్య ప్రదేశము కన్నులతో గలసిన చోట నల్లని నెత్తురు గూడు కట్టెను ధర్మారావుగారి పూర్వపు సంగతి, వారి యూరిలో నున్న గౌరవ ప్రపత్తులు రామేశ్వరము గారికి సమగ్రముగా తెలియును పోయి వారి యింటివద్దనే ధర్మారావు నేదైన చేసినచో అల్లరి అగును గ్రామస్థులందరును ధర్మారావు పక్షమునే అవలంబింతురు అందుచే కోపము పట్టలేక తనకు తోచినన్ని అబద్ధములు కల్పించి ధర్మారావును గూర్చి చెన్నపురిలో ఉన్న రంగారావు గారికి కొండెములు పెద్ద యుత్తరము వ్రాసి పంపించెను. కొంత కోపము తగ్గినది

రామేశ్వరము కాసావాని నొకనిని పిలిచి మరునాడు రత్నగిరి నెట్లయినను పరాభవించవలెనని చెప్పెను కాసావాడు చిత్తము అని ఆ సాయంతనము పోయి యీ సంగతి రత్నగిరితో చెప్పెను దాసీవాండ్రును భోగము వాండ్రును ఆ గ్రామములో ఒకటి రత్నగిరికి తమ్ముడొక యుండెను వాని పేరు కబీరు కబీరు మహా బలశాలి పచ్చి పోకిరీ! బండిమీద రెండు పుట్లు వేసి రోజా అడ్డకు భుజము మోపి సునాయాసముగా లేవనెత్త గలడు కత్తిసాము, కఱ్ఱసాములలో అద్వితీయుడు వాని వయస్సు నలువది యేండ్లుండును రంగారావు గారి చిన్నతనములో వాడు కృష్ణమనాయుని వద్ద ఈ విద్య నేర్చుకొని రంగారావు గారికి కూడ చెప్పుచుండెను కాని రంగారావుగారి కది అంటలేదు కబీరు రంగారావును సరిగా నేర్చుకొనలేదని కొని సారు తాడించెను రంగారావు గారు తండ్రితో చెప్పిరి కృష్ణమనాయుడు పూర్వపు పాపములు కలవాడు దొర కొడుకైనను తొడపాశములు పెట్టి బుగ్గలు నులుమక ఒప్పరాదు అని చెప్పి అపుడు నేర్చుకొనవలెను కత్తి పట్టలేక పోయిన దొర యేమిటి? అనెను అప్పటి నుండి కబీరన్న రంగారావు గారికి కోపము వెధవ! జమీందారు బిడ్డను తన్ను కొట్టునా? అని కాసావాండ్రకు తక్కిన అలువవు మనుష్యులకు కబీరన్నచో ఎక్కువ అభిమానము వారందరును వాడెంత చెప్పిన అంత వారిలో వారి కెక్కువ చెలిమి

వాని అప్పగారిని గురించి రామేశ్వరముగారిట్లు చెప్పగా, వాని మిత్రు డొర్పునా? ఓర్చక పోయి దానితోనే చెప్పి వచ్చెను

కృష్ణమనాయుడు గారి భార్య రుక్మిణమ్మారావు గారు అబిద అఱువది యేండ్ల వృద్ధురాలు రత్నగిరి ఆ సాయంవేళ ఆమె దర్శనమునకు పోయి, పట్టాభిషేక వేళ జరిగిన వ్యవహార మంతయు చెప్పి, రామేశ్వరము గారు తన కేదో అపకారము చేయుచున్నాడనియు, ఆ కాసావాడు తన కట్లు చెప్పెననియు విన్న వించెను పెద్దరాణి యీ కథ పట్టాభిషేకము నాడే కొద్ది కొద్దిగా వినెను ఇప్పుడు సమగ్రముగా తెలిసికొని ఆ కాసా వానిని పిలిపించి, రామేశ్వరము గారట్లన్నది నిజమేనా? అని అడిగెను వాడు అమ్మగారూ! నిజమేనండి నాతోనే చెప్పెను! అనెను రుక్మిణమ్మారావుగారు రత్నగిరిని పంపించి, రామేశ్వరమును పిలిచి తల వాచునట్లు చీవాట్లు పెట్టెను చివరకు మా అక్కగారి కడుపున నీ వెట్లు పుట్టితివిరా? అనెను రామేశ్వరము గారు తలవంచుకొని ఆ కాసావాని మీద కూడ కారములు మిరియములు నూర బోచ్చెను కాని కోప మంతయు బొక్కలో నుంచుకొని తరువాత పైకి చక్కగనే మెలగ జొచ్చెను

నాయుడు చనిపోయినప్పటి నుండియు రుక్మిణమ్మారావు గారు తమ గదిలోనే ఉండెను గడివదలి యివతలకు రాలేదు ముసలి తనమున విది తనకీ పాత పెట్టెనేమో అని ఆమె దిగులుపడెను దొరగారికన్న నేను ముందుపోయి ఉండరాదా? పునిస్త్రీ చావున కెంత నోచుకొనవలయును! అని ఆమె ప్రక్క నున్న దాసీలతో అనుచుండెను

ఆమె ప్రతి ఏకాదశియు ద్వాదశియు వేణుగోపాలస్వామి వారి ఆలయమునకు పోయి, ఆ రెండు దినము లేక యక్కముండి చాల నియమములు పాటించును నాయుడు పోయిన ఆఱు నెలలు ఆమె స్వామి దర్శనమే చేయలేదు రామేశ్వరము గారిని కోప పడిన రోజా శ్రావణ శుద్ధ దశమి ఆనాడు రాత్రి రుక్మిణమ్మారావు గారికి కలలో స్వామి కనబడెను

యూధపులు ధరించు కోర తలపాగ, శిరోవేష్టనము మెడలో తులసి మాల సూర్యహారములు, చంద్రహారములు భుజములందు బాహుపురులు బొడ్డున చింతామణి పీతాంబరము కుచ్చెలలు దిగజార్చి సీల మంచల మీదికి వేలాడునట్లు ధరించెను జరిపని చేసిన ఎఱని కాశ్మీర రత్న శాలువ భుజముల మీద కప్పుకొనెను హస్తముల యందు కంకణములు, సింహతలాటపు మురుగులు పది వ్రేళ్ళకు వజ్ర వైడూర్యములు పొదిగిన ఉంగరములు, మెలికలు తిరుగుచున్న పంచలయందు బాజా

జరిగిన కథ –7 : సుబ్బన్న పేట ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఐదవతరం గణాచారి "వేయి పడగల పాము విప్పారుకొని వచ్చి కాటుందు కొన్నది కలలోన రాజాను అంటూ పాడుతుంది వీధుల్లో. ఆమెను చాలా మంది చాదస్తురాలిగా చూస్తారు ఇప్పటి తరం జమీందారు కృష్ణమనాయుడు. బ్రాహ్మణుడు రామేశ్వర శాస్త్రి రామేశ్వర శాస్త్రి దాన ధర్మాలతో ఆస్తి అంతా హరించుకు పోయి దరిద్రంతో బాధపడుతూ ఓనాటి రాత్రి దేవాలయంలో ప్రాణాలు విడుస్తాడు రామేశ్వర శాస్త్రి కొడుకు ధర్మారావు. కృష్ణమనాయని కొడుకు రంగారావు ధర్మారావు చదువు కృష్ణమనాయని మరణంతో ఆగిపోతుంది రంగారావుగారి పట్టాభిషేకానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తారు కృష్ణమనాయని పట్టపు టేనుగు మరణిస్తుంది రంగారావు గారికి పట్టాభిషేకం జరుగుతుంది రత్నగిరిని నిండు సభలో రంగారావుగారి పెద తల్లి కుమారుడు రామేశ్వరము అవమానిస్తాడు. గిరికను బలవంతంగా తీసుకు రమ్మని కాసా వానిని పంపుతాడు ఆమె రాదు పొమ్మని కాసా వానిని పంపి వేస్తాడు ధర్మారావు

బందులు, దక్షిణపాదమున అష్టాపదమయమ్మైన గండపెండేరము, కుడిచేతి వేళ్ళనందున మరకత మయమ్మైన వేణువు, పెదవుల మీద చిఱునవ్వు, కనులలో భక్తజనరక్షాశీలమైన ప్రసన్నత, మొగమున తీర్చి దిద్దిన పంగనామములతో వయసులోనున్న కృష్ణమనాయని వలె స్వామియే రాణిగారికి స్వప్న మందు సాక్షాత్కరించెను ఎంత యోగాభ్యాసముననను స్వామి సంపూర్ణమూర్తి సాక్షాత్కరించదు, ఏ అంగమునందును బుద్ధి నిలువదు ఒకవేళ నిలిచెనా, అంతలో మఱల చెదరిపోవును రుక్మిణమ్మారావుగారి పూర్వ పుణ్య మెంతయో' ఆమె యింద్రియముల నెంత అదుపులో పెట్టెనో! ఆ తపోమహిమ ఎట్టిదో! లీలాశుకునికైన ప్రత్యక్షముగాని స్వామి రాణిగారికి ఎక్కువ మనోహరాకారమును కనబఱచెను అందులో తాను కృష్ణమనాయనివోలె వచ్చి రుక్మిణమ్మారావుగారి పాతివ్రత్యము బగవంతుని యందు పలించె నన్నట్లు వ్యాఖ్యానము చేసెను


వచ్చిన స్వామి పెదవుల మృదువుగా కదల్చి యేమో అనెను రాణికి వినపడలేదు కాని పెదవుల కదలికను బట్టి 'రే పేకాదశి' అన్నట్లు తోచెను రాణిగుండె ఒక్కసారి పశ్చాత్తాపానంద దుఃఖా వేశము చేత ఉబికి పోయెను

అంతలో ఆమెకు మెలకువయు వచ్చెను తెల్లవాఱు చున్నది శౌఖశాయనికములు సాయం ప్రాతికములైన వాద్యములు' మ్రోయుచుండెను సన్నాయి శ్రవణ సుఖోపేతముగా ప్రాతర్మందానిల వీచికాగ్రములపై ఊగిన మధుర నినాదములచే రాణి మనస్సును ఆనంద నిమగ్నము చేసెను

'హేరామ! హేకృష్ణ! ఇహ సముత్తిష్ఠ!
హేరామ హేకృష్ణ! హే జగత్త్రయ గురో!
హేపుండరీకాక్ష! రక్ష నిజపక్షం– హేరామ

ఈ కృష్ణలీలాతరంగమును మంగలి రంగనాయ కులు ద్రావిడ దేశమున కూడ పేరు మ్రోగినవాడు– సన్నాయిమీద అనుచుండెను, ఆ సావేరి నిశ్చల ములై, నిశ్శబ్దములైన వాయు తరంగములపై 'అనుకూల వాయువు వేళ నదీతరంగములపై చిన్ని తెప్పలు జఱ్ఱున పాకినట్లు ప్రాకిపోవు చుండెను రంగనాయకులు కాలమును రాగముతో కలిపి నృత్యము చేయించెను రుక్మిణమ్మారావు గారికి సావేరి, మలయమారుతము చక్రవాకము ఈ రాగముల మీద ఎక్కువ యిష్టము భగవంతుడు మేల్కొనియే ఉన్నాడు ఇంకను మేల్కొలుపుట యేల అని ఆమె ఊహించెను

ఆమె అంతట లేచి శిరస్నానము చేసి నా దేకాదశి ఉపవాస ముండెను ఆనాడు భాగవతము వినవలెనని అనిపించినది ధర్మారావు నామె యెఱుగును అతనికి గబురంపించెను ధర్మారావు నకు వెళ్ళుటయో, మానుటయో తెలియలేదు కోటలో అంతయు తనకు వ్యతిరేకము, అయినను రామేశ్వరము తప్ప మఱి ఎవ్వరును లేరు అతడే ఏదైన అత్యాచారము చేయునేమో అనిపించెను వాడేమి చేయగలడని నిర్ధారణ చేసి కోటలోనికి



విశ్వనాథ పాఠం

నీరంధ్రము = ఏతములేనిది
రోజాఉడ్డ = బండి ఇరుసు, చూలము
శౌఖశాయనికములు = సుఖముగా నిద్రపట్టి నదా అని అడిగే ప్రశ్నలు
సాయం ప్రాతికములు = ఉభయ సంధ్యల యందున ఉన్నవి
విష్ణుపాదములు = శఠగోపము

వేయిపడగలు

బయలు దేరెను దారిలో అతనికి కబీరు కనబడెను కబీరతనితో ఎన్నడును మాటాడడు దర్మారా వెప్పుడు కనబడినను అతడు తల వంచుకొని పోవును నేడేలనో బాబుగా రెక్కడికి పోవుచున్నా రని అడిగెను దర్మారా వచ్చెరవు పడి కోటలోని కని చెప్పెను కోటలోనికా! కోటలోనికా!" అని రెండుసార్లని 'నేను కూడ వచ్చెదను పదండి అని వెంట నడచెను ఇద్దరును కోట వద్దకు పోయిరి ధర్మారావు గారిని రాణిగారు కబురంపినదని తక్కిన వారెవరికి తెలియదు గాన అందరు అతనిని విచిత్రముగా చూచిరి

అంతఃపురమునందు రామేశ్వరము గారు కనబడిరి వెంటనున్న కబీరును చూచి ఏమియు అనలేదు ధర్మారావు రాణిగారికి వచ్చితినని కబురంపగా, ఆమె లోనికి రమ్మని కబురంపెను కబీరు తా నచ్చట దిగబడి పోయెను ధర్మారావు లోనికి పోయెను కోటకు ప్రబల శత్రువని అనుకొన్న దర్మారావు రాణిచేత పిలిపించ బడుటకు రామే శ్వరముగారి హృదయ ముడికి పోయెను ఆ ఉడుకు బట్టలేక అనాడు మరొక చాడీల ఉత్తరము చెన్నపురికి పంపించెను

వచ్చిన ధర్మారావు నాదరించి, రాణి అతని నాసనమున కూర్చుండ చేసి, బాబూ! నే దేకాదశి నీవు భారత బాగవతములు చక్కగా చదివెదవు ఏమైన వినిపింతువేమోయని పిలిపించితిని' అనెను రాణి బాగవతమును తెప్పించి సిద్ధముగా ఉంచెను. ధర్మారావు నల్లనివాడు తో ప్రార్థన చేసెను వెంటనే అతనికి కృష్ణమనాయడు, గోపన్నయు జ్ఞాపకము నకు వచ్చిరి వెంటనే అతనికి కన్నీళ్ళు గిర్రున తిరిగెను రాణి ఎందుకు నాయనా! కన్నీరు పెట్టుకొందువు? అని అడిగెను "ఏమియు లేదు' అని చెప్పి ధర్మారావు చదువ నారంభించెను

తీయగనే రుక్మిణీ కళ్యాణము వచ్చెను కళ్యా ణాత్మకమైన విష్ణుకథ లాకర్ణించుచున్, అవి వినంగా క్రొత్త లౌచుండు రాణిగారు చిన్నప్పుడు రుక్మిణీ కళ్యాణము చదువుకొనిరి ఆమె కా పద్యము లన్నియు నోటికి వచ్చును "అవి వినంగా క్రొత్తలౌచుండు అనగనే, రాణి నాయినా! పోతన్నగారు ఏమన్నారయ్యా! నిజముగా ఎప్పటి కప్పుడు విష్ణుకథలు క్రొత్తలుగానే కనబడును సుమా! అరువది యేండ్ల నుండి వినుచుంటిని ఆ పద్య మిప్పటికి నాకు క్రొత్తగానే ఉన్నది అనెను దర్మారావు ముక్తులై కల్యుం డెవ్వడు తృప్తుడౌ" ననెను రాణి ధర్మారావు వివేకమునకు సంతోషిం చెను

ఏ నీ గుణములు కర్ణేంద్రియంబులు సోక దేహతాపమ్ములు తీఱిపోవు'

ఈ పద్యమును చదువుచు ధర్మారావు గద్గద కంఠుడై ఒక ఉద్వేగమును పొందెను అతని నేత్రములు బాష్పపూరితము లయ్యెను తద్భక్తి బావాకృష్టయై రాణియును బాష్పపూరిత లోచన అయ్యెను పురాణమై పోయిన తరవాత మరికొంత సేపు భగవత్ప్రసంగము చేసి, రాణీ, "బాబూ! చదువు మానితివేమి? అని అడిగెను ధర్మారావు మాఱుపలక లేదు రాణి గ్రహించెను

ఆ సాయంవేళ అద్దాల బండిమీద రాణి దేవాలయమునకు పోయెను దేవాలయాంత ర్భాగము నుండి పురుషు లందరు వెడలి పోయిరి దేవాలయము వెనుకనున్న ఒక పురుషుని అర్చకులు చూడలేదు, అందుచే అతడందే ఉండెను వెనుక ఇర్వురు దాసీలు రాగా రాణీ ప్రదక్షిణము చేయుచుండెను వెనుక వచ్చునున్న దాసీల అందెలు మ్రోగుచుండెను నాయడు చనిపోయిన తరవాత రుక్మిణమ్మారావు గారి పాదములందు నూపుర సౌభాగ్యము తక్కిన సౌబాగ్యములతో బాటు లుప్తమయ్యెను రాణికి దేవాలయము వెనుక నున్న సరస్సోపానముల మీద ఒక పురుషుడు, ఒక స్త్రీయు కనిపించిరి పురుషుని రాణీ ధర్మారావుగా గుర్తుపట్టి, ఆమె మనస్సు కలుక్కు మన్నది దాసీలని వెనుకనే నిలువుడని, తా నొక్కతియే నెమ్మదిగా చప్పుడు కాకుండపోయి ఆ ప్రక్కనున్న సంపెంగ మొక్క చాటుగా నిలు చుండెను. ప్రక్కనున్న పిల్ల ఎవరో రాణిగారికి తెలియదు

పురు భక్తివేరు, జ్ఞానము వేరు జ్ఞాన మందరికిని గలుగదు భక్తి సులభమైన మార్గము

స్త్రీ శివుడు సేవనీయుడా? విష్ణువు సేవ నీయుడా?

రాణి యీ మాటలు విన్నంతనే కొంత శాంతించి నది ధర్మారావును గూర్చి ఆమె భావము కొంత మారినది, కాని అసలు తత్త్వము తెలియలేదు ఆ పిల్ల ఎవరు?

పురు అది లీలాశుకులు పాడిర
సంసారే కింసారం?
కంసారేశ్చరణ కమల ప్పరిభజనం,

జ్యోతిః కిమంధకారే?

య దంధకారే రనుస్మంశుమ్

భక్తి యోగులకు కృష్ణస్వామి సులభుడు జ్ఞానయోగులకు శివుడు సేవనీయుడు

స్త్రీ సేవనియు డందువే? సులభుడు కాడా?

పుర తల్లీ! జ్ఞానయోగము సులభము కాదు

రాణిగారి కా పిల్ల వివేచనాశక్తి కబ్బురమైనది ధర్మారావు తల్లీ అని పిలుచుటతో వారిద్దరి సంబంధము తెలిసినది కాదు ధర్మారావునకు చెల్లెండ్రు లేరు తండ్రి చేసికొన్న యితర వివాహములకును ఆ వయసులో నున్న పిల్ల లేదు ఈమె ఎవరు? రత్నగిరి కూతురా? అయినచో అది వారాంగన వారాంగన అన్న రాణిగారికి కల దురభిప్రాయమునకు వీరి సంబంధమునకు ఆమె మనసులో లగింపలేదు

స్త్రీ భక్తియనగా ఏమి? జ్ఞాన మనగా ఏమి?

పుర సర్వము బ్రహ్మము బ్రహ్మమనగా బ్రహ్మ విష్ణు మహేశ్వరులలో బ్రహ్మకాదు ఈ త్రిమూర్తులకు అతీతమైన ఒక శక్తి అది నిర్గుణము సచ్చిదానంద స్వరూపము అది నీకు తెలియదు దాని సంగతి తరువాత చెప్పెదను ఇంద్రియములు, వాని విషయములు, తద్గుణములు సర్వము అబద్ధము అబద్ధమన్న జ్ఞానము, బహుజన్మ పరిపాకముచేత సహజమైనచో అతడు జ్ఞానియై, సంసార బంధము నుండి విముక్తు డగును ఈ సంగతి నేనును మరికొంత చదివి తెలిసికొన వలయును భక్తియన్న పోతన్నగారు చెప్పిరి కదా? తనువాఙ్మానసముల సఖ్యమున్ అని ఆ పద్యము నీకు వచ్చును గదా? ఏదీ, చదువుము

దేవదాసి ఆ పద్యమును చదివెను ధర్మారావు తాత్పర్యము చెప్పు మనెను ఆమె చెప్పెను

పుర ప్రహ్లాదుని భక్తి యెఱుగుదువు గదా! అట్టి భక్తి పురుషులకు తగినది స్త్రీలకు గోపికల భక్తి వంటి దాచరణీయము

దేవదాసి సరస్సులోనున్న స్వచ్ఛమైన నీటి వంక చూచెను అప్పటికి సూర్యాస్తమయమై ఎంతోసేపు కాలేదు ప్రక్కనున్న పొన్నచెట్టు, నీటిలో ప్రతిఫలించెను

దేవ అన్నా! భగవంతుడు గోపికల వస్త్రము లెత్తుకొని పోయి ఏ పొన్న చెట్టో ఎక్కెను నా చీర కూడ నెత్తుకొని పోడుగదా! అయినను నేను గొల్ల కులములో పుట్టలేదు కదా!

ధర్మా గోపికలనగా భగవంతుని యందు బద్ధానురాగలయిన స్త్రీ మూర్తులని కాని, గొల్లవారని కాదు నీవుకూడ గోపికవే అదె నంద నందనుండం తర్హితుండయ్యె పాటలీతరులార పట్టరమ్మ అన్నంత ఒడలు తెలియని తనము వచ్చుటయే గోపికాలక్షణము

దేవ ఆ పద్యము గోపికాగీతలలోనిది కాదా?

రాణి ఆనందము పట్టలేక పోయినది పిల్ల చూచినచో పన్నెండు పదమూడేండ్లకన్న ఎక్కువ లేవు రత్నపు మొలక లాగున్నది నెమ్మదిగా వారి దగ్గఱకు వెళ్ళెను కాలి అలికిడి కలిగి ధర్మారావు తిరిగి చూచెను రాణిగారు కనపడినంతనే లేచి నిలుచుండెను దేవదాసి ఏమో ఆలోచించుచుండెను ధర్మారావు గిరికా! అనెను ఆమె తల ఎత్తి చూచి ఎవరో తెలియక ధర్మారావు లేచి నిలుచుండెను గనుక తాను కూడ నిలుచుండెను

ధర్మా వీరు రాణిగారు, పెద్దరాణిగారు!

రాణి ఈ పిల్ల ఎవరు?

ధర్మారావు మాటాడ లేదు

దేవ రత్నగిరి మా అమ్మండి!

రాణి మీ రిద్దఱేదో మాట్లాడు చున్నారు మాట్లాడుడు

ఇద్దఱును సిగ్గుపడిరి అది పసియెదలు పడు సిగ్గు

రాణి మీ రేదో సత్సంగము చేయుచున్నారు మీరు కానిండు నేను దైవదర్శనము చేసెదను

వారు మేముకూడ వత్తుమని ఆమె వెంట నడిచిరి రాణి వెంటనే దేవదాసి నడచెను ధర్మారావు కొంచె మెడముగా వచ్చు చుండెను ఎందుకో జన్మాంతర సౌహృదము కాబోలు, రాణి అన్నచో దేవదాసికి భయము కలుగలేదు చనవుకూడ ఆమె అవయవచాలనమున గోచరించెను మొదట ధర్మారావు, అతనివెంట వారిద్దరు ఆలయాంతర్భాగమునకు పోయిరి ధర్మారా వెప్పుడును దేవతా దర్శనము వేళ ప్రార్థన శ్లోకములు పఠించును నాడు రాణి ఉన్నదని చదువలేదు అర్చకుడు ధర్మారావును చూచి భయపడెను పురుషుల నందఱను బయటకి పంపించినాడు ఇత డెక్కడ నుండి వచ్చెను? కాని అతని ఉనికి రాణిగారు పాటించినట్లు కనబడ లేదు కాన అతడును గుండె నిలుపద్రొక్కుకొనెను

విష్ణుపాదములు స్వీకరించిరి అర్చకు డిచ్చిన మందార పుష్పములు తీసికొనిరి రాణి బయలు దేఱెను దేవదాసి కదల లేదు రాణి ఏమి, రావేమి? అనెను

దేవ కృష్ణదేవునకు రుక్మిణి యందుకన్న సత్యభామయందే ఎక్కువ ప్రేమ స్వామి భామనే తనవద్ద ఉంచుకొనెను

రాణి ప్రాణములందుస్సురనెను

ధర్మా సత్యభామ యందుకన్న గోపికల యందు స్వామి ప్రేమ చెప్పుటకే వీలు లేదు

దేవ అవునవును, భ్రమరగీత లందుకనియేకదా!


రాణి మనసా యీ లోకమున లేదు దేవాలయము నుండి వెలికి వచ్చిరి స్వామి ప్రసాదము గొని కొంచెము విశ్రమించిన తరువాత దాసీవాండ్రతో కలిసికొని రాణి వెడలి పోయెను ధర్మారావు సెలవు తీసికొనెను దేవదాసి రాణివంక అమాయకపు కన్నులతో చూచెను రాణి చిన్నగా నవ్వెను అన్నా చెల్లెండ్రిద్దఱు కలసి యింటిదారి పట్టిరి గిరిక నింటిదాక దిగబెట్టి ధర్మారావు వెనుదిరిగెను గిరిక అతనిని లోనికి రమ్మనును అత డెన్నడును పోడు

ఇంటికి పోయినంతనే తల్లి చింతపండు పచ్చడితో అన్నము పెట్టెను ఇదివఱకే చుట్టుపట్ల నేతి అప్పులు జోలెడున్నవి ఈ పూట అప్పెవ్వరు ఇచ్చిరికాదు, ధర్మారావట్లే నాల్గు మెతుకులు కతికి, చల్లపోయుమనెను తల్లి మరి కొంచెము కలుపుకొను మనెను ధర్మారావుకు నేయిలేక సయించ లేదు తల్లి చల్ల పోసెను ధర్మారావు తినుచుండెను

తల్లి నాయనా! నేడు రంగాపురము నుండి మనిషి వచ్చెను పిల్ల పెద్దమనిషియై సంవత్సరము కావచ్చు చుండెను కార్యమునకు లగ్నము పెట్టించి, కబురంపించుమని మామయ్య చెప్పెనా టట

ధర్మారావు తల వంచుకొని తినుచు బాగున్నది లంకణాలలో మనుగుడుపు ఇదే కాబోలును అనెను

తల్లి సరే తండ్రి! అందుకని మానివేయుదుమా? అప్పులో పప్పు ఎట్లాగో చేసికొనవలయు గాని అదను తప్పిన పిల్ల నట్లుంచినచో నీలాప నిందలు పుట్టును గదా! (ఇంకావుంది)



చదువుకున్న కోడలు

సి.వి. సర్వేశ్వర శర్మ
కుమారి చావలి శ్రీవాణి

'అమ్మా! అర్డరు వచ్చింది!' సంతోషంగా చెప్పాడు వినాయకరావు.

'వచ్చిందా! ఎంతమంచి మాట చెప్పావు!' తాయారమ్మ పరమానంద భరితురాలయ్యింది.

'ఈ ఊళ్ళో బ్యాంకులోనే ఉద్యోగం' తల్లి చేతిలో కవరు, కాగితాలు ఉంచాడు.

తాయారమ్మ ఆకాగితాలు చూసింది. వినాయక రావుకు ఎంతో తృప్తిగా ఉంది. ఆమె కాగితాలు చదివి అర్థం చేసుకో గలదో లేదో అతనికి అనవసరం

వినాయకరావు ఏడాది క్రితం బి. ఎ. పాసయ్యాడు. తాయారమ్మ, సంగమేశ్వర రావుల ఏకైక సంతానం. అదృష్టం బాగుండి ఏడాది తిరక్కుండా ఊళ్ళో బ్యాంకులో ఉద్యోగం వచ్చింది.

సంగమేశ్వరరావు ముభావి. తన గొడవ తనదేగాని ఇతరులు అంటే ఎవరోకాదు ఇంట్లో భార్య, కొడుకుల విషయం కూడా ఎక్కువగా పట్టించుకోడు

తాయారమ్మ వచ్చీ రాని చదువుతో సంగమేశ్వర రావుతో జీవితం ప్రారంభించింది కొడుకు పుణ్యమా అని ఇంగ్లీషు పుస్తకం కూడబలుక్కుని చదవ గల్గుతుంది గాని అర్థం చేసుకునే స్థాయికి మాత్రం రాలేకపోయింది

తాయారమ్మది వింత మనస్తత్వం కబుర్లు చెప్పడం ఆమెకు మహాసరదా తెలుగు కథలు, నవలలు ఎడతెరిపి లేకుండా చదివేస్తుంది తనపరంగా ఆలోచించుకోవడంలో మంచి ఘటికురాలు.

'అమ్మా కూరలో ఉప్పు సరిపోలేదు. పప్పు కొంచెం మాడింది' వినాయకరావు అన్నం తింటూ అన్నాడు.

'ఉద్యోగం వచ్చింది కదా! నా చేతివంట అలాగే ఉంటుంది నీపెళ్ళాం వచ్చిన తరువాత బాగా వంట చేసి పెడు తుందిలే' కొడుకుని ఆప్యాయంగా చూస్తూ తాయారమ్మ అంది

'బలేదానివే అమ్మా! ఎప్పుడో నాపెళ్ళయిపెళ్ళాం వచ్చేదాకా మాడిన పప్పు, ఉప్పులేని కూర, పులిసిన పెరుగు వేసి అన్నం పెడుతూ ఉంటావా?' వినాయకరావు అడిగిన ప్రశ్నకు ఆమె తృళ్ళి పడింది

'నావంట గురించి అంత ఆలోచిస్తున్నావా? ఈ రోజున ఏదో పరాకులో ఉండడం వల్ల పప్పుమాడిందిరా' తల్లి అనునయంగా చెప్పింది.

రాత్రి వినాయకరావు సినిమాకు వెళ్ళాడు. భోజనం చేస్తుంటే భర్తకు కొడుకు గురించి చెప్పింది తాయారమ్మ


ఈ ఊళ్ళోనే ఉద్యోగం వచ్చింది చెప్పాడు' సంగమేశ్వరరావు అన్నాడు

వినాయకకు పెళ్ళి చేసేద్దాం! ఏమంటారు?' అడిగింది సంగమేశ్వరరావు మాట్లాడలేదు

'ఏమంటారు' మళ్ళీ అడిగింది

'నేను ఏమంటాను అలాగే' చిరునవ్వుతో తాయారమ్మ కేసి చూసి అన్నాడు

కంచంలో చెయ్యి కడుక్కుంటూ అడిగాడు



'మీ అన్నయ్య కూతుర్ని వినాయకకు చేసుకుందామనా?'

'ఎవరయినా నాకిష్టమే! నా ఇష్టం కన్నా వాడి ఇష్టం ముఖ్యం' తాయారమ్మ కొడుకు మీద తన వాత్సల్యాన్ని ప్రదర్శిస్తూ చెప్పింది

'మీకు కావలసినట్టు చేసుకోండి'

సంగమేశ్వరరావు పచ్చ జెండా ఊపేశాడు

వినాయకరావు ఉద్యోగంలో జేరాడు

పని కొత్త, చదివింది బి ఎ

మెల్లి మెల్లిగా పనికి అలవాటు పడుతున్నాడు

కొడుక్కి పెళ్ళి చేస్తామని తాయారమ్మ అందరితోనూ చెబుతోంది చుట్టు ప్రక్కల వాళ్ళు తమ బంధువుల్లో ఆడపిల్లల తండ్రులకు ఉత్తరాలు రాసేస్తున్నారు

వినాయకరావు పెళ్ళి చేసుకునేందుకు ఇష్టపడ్డాడు అభ్యంతరం చెప్పలేదు కాని మేనరికం మంచిది కాదని దాని వల్ల ఏవో ఇబ్బందులు వస్తాయని శాస్త్రీయంగా దానికి కారణాలు చెబుతారని తల్లికి చాలా విషయాలు ఆమెకు అర్థం అయినా కాకపోయినా చెప్పాడు

తాయారమ్మకు ఒక్క విషయం మాత్రం అర్థం అయ్యింది

వినాయక మేన మరదల్ని చేసుకోదల్చుకోలేదు

'ఎలాంటి అమ్మాయిని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నావు?' తాయారమ్మ అడిగింది

'గ్రాడ్యుయేట్ అయి ఉండాలి అందంగా ఉండాలనే విషయం మామూలే కదా?'

'చదువుకున్న కోడలు ఇంటికి నిండు నీ ఇష్టం వచ్చినట్టు చేస్తాం'

తాయారమ్మ సంబర పడుతూ భర్తకు కొడుకు అభీష్టం చెప్పింది .

సంగమేశ్వరరావు విన్నాడు

ఆదివారం ఉదయం

'సంగమేశ్వరరావు గారి ఇల్లు ఇదేనా?' ఎవరో అడిగారు

ఇద్దరు పెద్ద మనుష్యులు వచ్చారు ఒకాయన పంచె, చొక్కా ధరించాడు మరొకాయన పాంటు, షర్ట్ వేసుకున్నాడు

పంచెకట్టుకున్నాయనకు అరవై ఏళ్ళు పైబడి ఉంటాయి రెండో వ్యక్తి యాభయ్ ఏళ్ళు వయస్సున్నట్టు కన్పిస్తున్నాడు

'చూడు వినాయక ఎవరో వచ్చారు' తాయారమ్మ పిలిచింది

కుర్చీలు వేసి కూర్చో మన్నాడు వచ్చిన వారు పెళ్ళివారు

సంగమేశ్వరరావు బజారు నుండి వచ్చాడు

నమస్కార ప్రతి నమస్కారాలు పూర్తి అయ్యాయి

వినాయకరావును తనివి తీరా చూసుకుంటున్నాడు యాభయి ఏళ్ళ ఆసామీ

'వీరు ప్రసాదరావుగారు అమలాపురంలో లెక్కల మేష్టారు' పంచె కట్టుకున్నాయన చెప్పాడు

'వీరు రామేశం గారు నాకు పరిచితులు వివాహాల విషయంలో నాలాంటి వారికి సహాయపడుతూ ఉంటారు' ప్రసాదరావు చెప్పాడు.


'ప్రసాదరావు గారి అమ్మాయి పెళ్ళికూతురు. మీ దర్శనం చేసుకుందామని వచ్చాం' అలవాటు భాషలో రామేశం మొదలుపెట్టాడు.

'మీ అబ్బాయి పెళ్ళి కుమారుడని తెల్సింది. మా అమ్మాయిని మీ అబ్బాయికి ఇవ్వాలని కోరిక వీలు చూసుకుని పెళ్ళికూతుర్ని చూసుకునేందుకు రావలసిందిగా మీ అందర్నీ ఆహ్వానిద్దామని వచ్చాను' పాఠం అప్ప చెప్పినంత కంగారుగా ప్రసాదరావు చెప్పాడు

'మీ అక్కగారితో కూడా చెప్పండి' రామేశం అన్నాడు ప్రసాదరావుకు ముందర అర్థం కాలేదు. వెంటనే విషయం గుర్తించి

'పెళ్ళికుమారుని తల్లి గారితో ' ఆగిపోయాడు

'అలాగే!' ముక్తసరిగా సంగమేశ్వరరావు జవాబిచ్చాడు



ఎవరూ మాట్లాడటం లేదు రామేశం కలుగజేసుకున్నాడు

'మీకు ఎప్పుడు రావడం వీలు కుదురుతుందో చెప్పగలరా?'

తలుపు పక్కనుండి 'ఉత్తరం రాస్తాం మీ అడ్రస్ ఇవ్వండి' తాయారమ్మ జవాబు చెప్పింది

'వారికి పిల్లలు ఎంతమంది?' తాయారమ్మ అడిగింది

'ముగ్గురు ఇద్దరు మగపిల్లలు ఒక ఆడపిల్ల' ప్రసాదరావు చెప్పాడు

'ఏం చేస్తున్నారు మగపిల్లలు'

'పెద్దబ్బాయి ఎమ్ ఎ చదువుతున్నాడు రెండో వాడు ఇంటర్‌లో జేరాడు'

'పెళ్ళి కూతురు ఏమి చదువుతోంది'

'బి యెస్సీ ఆఖరి సంవత్సరం అమలాపురం ఎస్ కె బి ఆర్ కళాశాలలో చదువుతోంది'

తాయారమ్మకు సంబంధం బాగా నచ్చినట్లనిపించింది. వినాయకరావు వింటున్నాడు 'అమ్మాయి పేరు' అడిగింది.

'విద్యుల్లత'

ఎంతబాగుందో పేరు మనసులో వినాయకరావు అనుకున్నాడు

'అబ్బాయి లాగే అమ్మాయి చాలా బాగుంటుంది. కాలు పొడగరి. జంట ముచ్చటగా ఉంటుంది' రామేశం బాణం వదిలాడు

కాఫీలు అతికష్టం మీద ఒప్పించిన తరువాత తాగారు

సంగమేశ్వరరావు, తాయారమ్మ, వినాయకరావు అమలాపురం పెళ్ళిచూపులు కోసం వచ్చారు. మర్యాదస్థుల కుటుంబం అడుగులకు మడుగులొత్తుతూ ముగ్గుర్నీ బస్సుస్టాండు నుండి ఇంటికి తీసుకు వచ్చాడు ప్రసాదరావు

బస్సులో వస్తుంటే ప్రసాదరావు గురించి ఒకాయన చాలా మంచిగా చెప్పాడు తాయారమ్మ కోరిక ఒక్కటే ఆమెకు వంట చెయ్యడం అంటే బద్ధకం అయిష్టంగా వంట చేస్తుంది కోడలుకు వంట బాధ్యత అప్పగించి తనుకూడా భర్త, కొడుకుతో బాటు రుచికరమైన వంటకాలతో భోజనం చేయవచ్చుని ఆమె అసలు ఆశ

పెళ్ళికూతుర్ని కూర్చోబెట్టారు

గదిలోకి నడిచి వస్తుంటే గుండెల్లోకి నడచి వస్తున్నట్లన్పించింది వినాయకరావుకు

అమ్మాయి పొందికకు సంగమేశ్వరరావు వంద శాతం మార్కులు వేశాడు

తాయారమ్మ ఆమెను తన సొంతంగా ఊహించుకుంటోంది


ప్రసాదరావు కృతజ్ఞతతో చూస్తున్నాడు

'ఏం చదువుకుంటున్నావమ్మా!' తాయారమ్మ అడిగింది

'బి యెస్సీ' తలపైకెత్తి తాయారమ్మ కేసి చూసి చెప్పింది ఆ కళ్ళల్లో నిర్మలత్వం మాత్రమే కాదు ఎంతో ఆకర్షణ ఉంది

ఇంటర్వ్యూ మొదలయింది అంతా తాయారమ్మే. వినాయకరావు, సంగమేశ్వరరావులు ప్రేక్షకులు మాత్రమే ఎన్నో విషయాలు అడిగింది. 'పాటలు వచ్చా?' 'సంగీతం నేర్చుకున్నావా?' 'ముగ్గులు

ఈ వేమన పద్యాలు



ఇరుగుపొరుగు వారి కెనయు సంపదజూచి
తమకు లేదటన్న ధర్మమేమి
ధర్మమన్న తొల్లి తన్నుక చచ్చిరి
కర్మ ఫలము నేడు గలిగె వేమ

వేయగలవా?' 'కథలు రాయగలవా?' 'నవలలు చదువుతావా?' 'ఇల్లు బాగా సర్ది అలంకరించ గలవా?'

హాయిగా నవ్వులతో సాగుతోంది తాయారమ్మకు ఒకటే అనుమానం చదువుకున్న ఆడపిల్ల వంట చేయగలదా? ఆమె వంట చేయలేక పోతే తన ఆశలన్నీ అడియాశలైనట్లే అందుకే ఆఖరి ప్రశ్న వేసింది

'వంట చేయగలవా?'

'వంట చేయలేని వారందరకూ వండి పెట్టగలను' ఆమె అంది తాయారమ్మ సంబర పడి పోయింది విద్యుల్లత తెలివైంది తన కోరిక పసిగట్టింది తనకు వండి పెట్టగలదట

పెళ్లి చాలా బాగా జరిగింది విద్యుల్లతను చూసి

చదువుకున్న కోడలు

తాయారమ్మ సెలక్షన్ బెస్టు అని అందరూ మెచ్చుకున్నారు

పదహారు రోజులు పండగ పూర్తయింది చుట్టాలు అందరూ వెళ్లిపోయారు.

ఆరోజు ఆదివారం భోజనాలయ్యాయి విద్యుల్లత పైపనుల్లో సహాయం చేస్తోంది

హాల్లో నల్గురూ కూర్చున్నారు

'రేపటి నుండి మనింట్లో కొత్త వంట రుచి చూడ బోతున్నారు' తాయారమ్మ అంది

ఏమిటన్నట్లు అందరూ చూశారు

'విద్యుల్లతకు వంట బాధ్యత అప్పగిస్తున్నాను'

వినాయకరావు విద్యుల్లత కేసి చూశాడు తల్లికి వంట చెయడం బద్ధకం అని పదహారు రోజుల సంసార జీవితంలో విద్యుల్లతకు ఓ మధుర గడియలో మరచిపోయి చెప్పేశాడు.

'వంటచేయడం బద్ధకం అయితే ఎలా?' అప్పుడే ఆమె అంది వినాయకరావు విద్యుల్లతను తప్పించి మిగతా గొడవలు పట్టించుకునే స్థితిలో లేడు అప్పుడు

తాయారమ్మ విద్యుల్లత కేసి చూసింది

విద్యుల్లత నవ్వింది

'రేపు ఏమి వంటకాలు చేస్తావు?' తాయారమ్మ అడిగింది

'నేను వంట చేయలేని వారికి వండి పెడతానని మొదట్లోనే మీకు చెప్పాను'

'అవును' తాయారమ్మ అంది

'మామయ్య గార్కి, నా శ్రీవారికి వంట చేసి పెడతాను. వారిద్దరూ వంట చేయలేరు కాబట్టి' విద్యుల్లత అంది

తాయారమ్మ నెత్తిన పిడుగు పడినట్లయింది

'మరి నేనూ వంట చేయలేక పోతున్నాను' తాయారమ్మ అంది

'వంట చేయలేక పోవడం వేరు వంట చేయలేని వారంటే వంట రానివారని అర్థం నాకు వంట వచ్చు కాని నాకు నేను వండుకోను నాకు వంట ఎవరు చేస్తారు?' విద్యుల్లత అడిగింది

'నువ్వెందుకు వండుకోవు?' తాయారమ్మ ప్రశ్నించింది

'చెప్పాను గదా అత్తయ్యగారు! నేను వంట రాని వారికే వంట చేస్తాను వంట వచ్చిన వారికి వంట చెయ్యను మరి నాకు ఎవరు వంట చేస్తారు?' మళ్లీ అడిగింది

తాయారమ్మకు చాలా కోపం వచ్చింది కొడుకు, భర్త వినోదం చూసినట్లు ఆనందిస్తున్నారు

మొదటి సారిగా చదువుకున్న కోడలు విద్యుల్లత ఇస్తున్న షాక్ ట్రీట్‌మెంట్ తీసుకుంటోంది

పనిబద్ధకం ఎంత కొంప ముంచింది

ఎవరో వచ్చి సహాయం చేస్తారనుకుని ఎంత భ్రమించింది

ఎంతో అణుకువగా ఉంటున్న కొత్త కోడలు చేతిలో కాజాలు తింది

చదువుకున్న కోడలు,చదువుకోని అత్తగారు

లెఖ్ఖల్లో మనిషి లెక్కల మాష్టారు వియ్యంకుడు

తనెవరికి లెఖ్ఖ సొంత మనుమలే లెఖ్ఖ చేయటంలేదు

తాయారమ్మ నిర్ణయానికి వచ్చేసింది. భర్త, కొడుకు చెప్పలేని పాఠాన్ని చదువుకున్న కోడలు క్షణంలో చెప్పేసింది

'నేనే మీ అందరకూ వంట చేసి పెడతాను నువ్వు మాత్రం నాలా బద్ధకంతో స్నేహం చేయకు' తాయారమ్మ ఏడవలేక నవ్వలేక అంది

'అత్తయ్య గారూ! నేను తమాషాకు అన్నాను అందరికీ నేనే వంట చేసి పెడతాను' అన్నది విద్యుల్లత మరోసారి అందరూ నవ్వుకున్నారు. □



పూర్తి వివరాలకై మీకు దగ్గరలోని న్యూ ఇండియా కార్యాలయానికి విచ్చేయండి. లేదా ఏజెంటును కలవండి.

న్యూ ఇండియా ఎష్యూరెన్స్

నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం — భీమా!


(జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)

కొత్త సీరియల్ ప్రారంభం!

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు

మెరుపులు మెరిసి వురుములురిమి, మిన్ను వెన్ను మీద తన్నినట్లు, నింగి నేల మీదకు అణ్వాస్త్రాలు ప్రేలుస్తున్నట్లు ఆకాశంలో అవిరళంగా భయంకర ధ్వనులు వినపడ సాగాయి! మబ్బులు మతి చెడి విలపిస్తున్నట్లు వర్షం కురవ సాగింది!




Rao

ప్రేమసాగర మథనం

ఢిల్లీ నుండి ఆగ్రా వెళ్ళే ట్రంకు రోడ్డు మీద బాణంలా దూసుకు వెళ్తున్న ఫియట్ కారులో ముందు సీటులో కూర్చున్న సందీప్

"డాడీ! వాతావరణం బాగా లేదు. మీరు బాగా డస్సిపోయి వున్నారు! నేను డ్రైవ్ చేయనా?" అని డ్రైవ్ చేస్తున్న నారాయణరావును అడిగాడు.

"డోన్ట్‌వర్రీ దీప్! ఐకెన్ మానేజ్!" అని బదులు చెప్పి డ్రైవింగ్ మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయసాగాడు నారాయణరావు.

కళ్ళు మిరుమిట్లు గొలిపేట్లు బ్రహ్మాండమైన మెరుపు – కళ్ళు చెదరి కొద్ది క్షణాలు ఏమీ కనపడలేదు సందీప్‌కు – అంతలో ఫెళ ఫెళమని నింగి విరిగి మీద పడ్డట్లు ప్రళయ గర్జనలా వురుము వురిమింది. షాక్‌తో చెదిరిన నవనాడులను కూడదీసుకుని ఎదురుగా వున్న రోడ్డు మీదకు కాన్‌సెన్‌ట్రేట్ చేసి చూస్తున్న దీప్

"డాడీ!"

అని పెద్దగా అరచాడు

ఆ క్షణంలో నే ఎదురుగా వస్తున్న లారీ కబళించే మృత్యుదేవతలా ఫియట్ కారు ముందు భాగాన్ని ఢీకొని, కారును రోడ్డు పక్కకు నెట్టి వేసింది కొలిజన్ వల్ల ఫియట్ కారు ముందు భాగం పప్పు పప్పయిపోయింది ముందున్న అద్దం ముక్కలయిపోయింది కారు బాలెన్సు తప్పి పల్టీలు కొట్టుకుంటూ రోడ్డు పక్కనున్న గుంటలో పడిపోయింది!

లారీ ముందు మడ్‌గార్డ్ కొంచెం సొట్టపోయింది అంతే! కొంచెం స్లో అయిన లారీ నుండి డ్రైవర్ వెనుదిరిగి చూచాడు

కారుకు పట్టిన గతి చూడగానే ఏక్సిలరేటర్‌ను బలంగా తొక్క సాగింది అతని కాలు! క్షణాలలో వేగం పుంజుకున్న లారీ ఢిల్లీ వైపుగా దూసుకు వెళ్ళిపోయింది

గాజు పెంకులు, రక్తం స్పృహ తప్పిన దీప్ వంటికి అతుక్కుని పోయాయి తల్లకిందులుగా వున్న కారులో దీప్, నారాయణరావు యిరుక్కు పోయి వున్నారు



అనడం కంటే, వంకర టింకరలుగా వంగిపోయి వున్న ఫియట్ కారు చట్రంలో బిగుసుకుపోయి వున్నారనటం నిజానికి దగ్గరగా వుంటుందేమో!

దీప్! దీప్!" ముందుగా స్పృహ వచ్చిన నారాయణరావు శక్తినంతా కూడదీసుకుని పిలిచాడు

నారాయణరావు ఛాతీలో గుచ్చుకున్న గాజు పెంకు రక్తనాళాన్ని ఛేదించి రక్తం చివ్వున ఎగసి దీప్ ముఖాన పడ సాగింది!

స్పృహలోకి వచ్చిన దీప్‌కు పరిస్థితి అర్థం అయేసరికి మరో నిముషం పట్టింది!

డాడీ!"

"దీప్! యు అర్ సేఫ్?!

క్షణాలలో ఎలర్టుగా మారిపోయాడు దీప్ కారు ముందు విండ్ షీల్డ్ నుండి బయటకు పాకాడు వంటి మీద వున్న గాజు పెంకులు కిందకు రాలాయి స్టీరింగ్ వీల్ వైపుకు వచ్చి నారాయణరావును బయటకు లాగాలని చూచాడు దీప్

స్టీరింగ్ వీల్‌కు సీటుకు మధ్య యిరుక్కు పోయి వున్నాడాయన! ఛాతీని బలంగా నొక్కుతూ వుండిపోయింది స్టీరింగ్ వీల్! పక్కటెముకలు విరిగి ఛాతీ లోపలకు నొక్కుకుపోయి విపరీతమైన నొప్పి కలిగి, ఆ షాక్ వల్ల స్పృహ కోల్పోయి మళ్ళీ తెప్పరిల్లుకుని వున్నాడాయన

దీప్‌కు ఏమీ పాలు పోలేదు! డాడీని కారు నుండి బయటకు లాగాలన్న ప్రయత్నం ఆయనకు బాధను ఎక్కువ చేస్తున్నట్లు తెలిసిన తర్వాత విరమించుకున్నాడు

బలమంతా వుపయోగించి తల్లకిందులుగా వున్న కారును సరిగా వుంచాలని చూసాడు కారు రోడ్డు పక్కన గుంటలో యిరుక్కుని వుండడంతో ఆ ప్రయత్నమూ మానుకోవాల్సి వచ్చింది

ట్రంకు రోడ్డున నిలబడి వచ్చేపోయే వాహనాలను ఆపమన్నట్లు చేతులు వూపసాగాడు గాలివానలో రోడ్డు పక్కన నిలబడ్డ అతను ఎవరకూ కనబడ్డట్టూ లేదు – కనబడ్డా ఆ వాతావరణంలో కారు ఆపి అతనికి లిఫ్ట్ ఇవ్వాలనే సద్బుద్ధి ఎవరకూ కలుగలేదు

"దీప్! డాడీ పిలుపు విని కారు దగ్గర కొచ్చాడు దీప్

"అబ్బా! డాడీ మూలుగు వినగానే దీప్ ఎలర్టయిపోయాడు ఏదో వొకటి చేయాలి! ముందు డాడీని బయటకు తీయాలి అనుకున్నాడతను


స్టీరింగ్ వీల్‌ను బలం కొద్దీ లాగి చూసాడు వీల్ కదలలేదు సీట్ బాక్‌రెస్ట్‌ను బలం కొద్దీ వెనక్కు నెట్టాడు సీట్ కొంచెం కదలినట్లు అనిపించింది!

శరీరంలోని శక్తినంతనూ కూడదీసుకుని సీటును వెనక్కు నెట్టాడు ఏక్సిడెంటు సమయంలో కొద్దిగా విరిగిన సీటు లోపలి చట్రం ఫెళుక్కుమని పూర్తిగా విరిగి సీటు వెనక్కు వెళ్ళిపోయింది! స్టీరింగ్ వీల్‌కు సీటుకు మధ్య యిరుక్కున్న నారాయణరావు గారి ఛాతీపై వొత్తిడి తగ్గింది!

బలం అంతా వుపయోగించి డాడీని కారు బయటకు లాగాడు దీప్ జోరున వాన ఈదురు గాలి – రక్తం అట్టలు కట్టిన నారాయణరావు శరీరం క్షణాలలో వాన నీటితో తడిసిపోయింది

ఎలాగో డాడీని రోడ్డు పక్కన వెల్లికిలా పడుకోబెట్టగలిగాడు దీప్!

రచయిత పరిచయం



చిన్నప్పట్నుంచి ఇంగ్లీషు, తెలుగు నవలలు పుస్తకాలు చదవడం అలవాటు అయిదు సంవత్సరాల క్రితం ఆకస్మికంగా అనుకోకుండా కల్పనా సాహిత్యరంగంలో కృషి చెయ్యాలనే కోరిక కలిగింది మొదట్లో చిన్న, పెద్ద కథలు మూడు నాలుగు సంవత్సరాల నుండి నవలలు, వ్యాసాలు, పుస్తక సమీక్షలు, రేడియో ప్రసంగాలు, నాటికలు వ్రాస్తూ వున్నాను

డాక్టరుగా, సర్జనుగా సుదీర్ఘానుభవంలో ఎదురయిన అనుభవాలను నెమరు వేసుకుంటూ, మనసులో కలిగే అనుభూతులను నలుగురితో పంచుకోవాలనే ఆకాంక్షతో రచనలు సాగిస్తున్నాను

తెలుగులో ప్రాచీన కావ్యాలు, ఆధునిక ప్రక్రియలు ఏమి వదల కుండాను, ఇంగ్లీషులో పాత కాలం క్లాసిక్స్ నుండి ఆధునిక కాలం నవలల వరకు చదివినందు వలన పాత కొత్తల ప్రభావం నా మీద వుంటుందను కుంటున్నాను

ఊహ వచ్చిన దగ్గర్నుండి కనుపించిన ప్రతి పుస్తకం చదివినందు వలన పద్ధతి లకుండా ప్రయోజనం ఆశించకుండా రకరకాల విషయాలు నా మెదడు పొరలలో జొరబడి పోయాయి మొదటి నుండి రచయితను కావాలని కోరిక వుంది వున్నట్లయితే మరో విధంగా ఎక్కువ ప్రయోజనకరంగా వుండేదేమో అనిపిస్తుంది

మొదటి నవల, మొదటి కథ వేసి ఆంధ్రపత్రిక వారు యిచ్చిన ప్రోత్సాహం మరచి పోలేను

ఆంధ్రజ్యోతి వీక్లీలో నా నవలలకు 1983లోను, 1986లోను ప్రథమ బహుమతులు వచ్చాయి

ఇప్పటివరకు 200 కథలు, 200 వ్యాసాలు, పద్దెనిమిది నవలలు రాశాను పలు రేడియో ప్రసంగాలు, నాటికలు ప్రసార మయ్యాయి

నా రచనలు వేసుకుంటూ నా సాహిత్య కృషికి ప్రోత్సాహం యిస్తున్న చీఫ్ ఎడిటర్ శ్రీ రాధాకృష్ణ గారికి నా, ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటాను – రవీంద్రబాబు

'దీప్!' శక్తి నంతా కూడదీసుకుని పిలిచాడు నారాయణరావు హీన స్వరంలో వున్న డాడీ పిలుపు వినగానే దీప్ మనసులో గూడు కట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకుని కన్నీరై కారింది

'దీప్! పుట్టిన ప్రతివాడు మరణించక తప్పదు! చావు గురించి భయపడడం అవివేకుల లక్షణం! ఛాతీ మీద తగిలిన గాయం ప్రమాదకరమైనది ఆగ్రా గాని ఢిల్లీ గాని జేరే దాకా నేను జీవించి వుండక పోవచ్చు'!

'డాడీ! పసిపిల్ల వాడిలా రోదించాడు దీప్

"దీప్! సమయం ఆటేలేదు! జీవిత సమరంలో జయాప జయాలు, సుఖదుఃఖాలను, ఆపదలను ఆనందాలను సమతూకంతో చూడడం నేర్చుకోవాలి!

డాడీ! కనులు తుడుచుకుంటూ అన్నాడు దీప్

'బి ఎ బ్రేవ్ బోయ్ దీప్! దగ్గరకు రా! పెద్దగా మాట్లాడటానికి నాకు శక్తి చాలడం లేదు!

దీప్ నారాయణరావు తలను తన వొడిలో వుంచుకుని శ్రద్ధగా వినసాగాడు అంధకార నిశీధిలో, కుండపోతగా కురుస్తున్న వర్షంలో తడుస్తూ హోరుమని వీస్తున్న గాలిలో చెవులు రిక్కించుకుని డాడీ చెబుతున్న భయంకర రహస్యాన్ని వింటుంటే దీప్ వళ్ళు గగుర్పొడిచింది

దీప్! ప్రాణం కన్న మిన్నగా నన్ను ప్రేమించిన అక్కను హత్య చేసాను!

దిగ్భ్రమ చెంది స్థాణువై పోయాడు దీప్

'నారాయణరావు అనాథ ఆయనకు నా అన్నవాళ్ళు లేరు! కేవలం స్వయం కృషితో పైకి వచ్చాడు అని అందరూ అనుకుంటారు!

పోలీసాఫీసరు కూతురైన మీ అమ్మ షాలిని కూడా అలానే అనుకునేది మా వివాహం కాక పూర్వం – ఆ తర్వాత యిప్పటి వరకు ఆమెకీ రహస్యం చెప్పలేదు కూడాను–

కాని సోదరి శాంత హత్యా పాతకమనే భయంకర ఘాతుకం బడబాగ్నిలా నా హృదయాన్ని దహించి వేస్తూనే వుందిప్పటి వరకూ!

దీప్ సర్వేంద్రియాలనూ రిక్కించి వినసాగాడు

"నా చిన్నప్పుడే అమ్మ పోయింది అయినా ఆలోటు తెలియకుండా అక్క తనే అమ్మ అయి పెంచింది నన్ను! తల్లి లేని పిల్లలకు అన్యాయం జరుగుతుందనే వుద్దేశ్యంతో నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు

పెళ్ళీడు రాగానే అక్కకు వివాహం జరిపించాడు నాన్న వూళ్ళో సంబంధం అని కోరిన కట్నంయిచ్చి అక్కను రాఘవరావు కిచ్చి వివాహం జరిపించాడు

వివాహ మంత్రాలు వినపడడం మానిన క్షణం నుండే అక్క జీవితం బుగ్గిపాలవడం మొదలయింది రాఘవరావు నరరూప రాక్షసుడు అక్కను నిలువునా కాల్చుకు తినేవాడు ఆదాయం చాలక కొద్ది ఆస్తిని హారతి కర్పూరంలా కరిగించి వేస్తూ అదేమని అడుగక పోయినా అక్కను నానా హింసల పాలు చేస్తుండే వాడు

పురిటికి పుట్టింటికి వచ్చిన అక్కను డబ్బులివ్వమని వేధించాడో రోజు అప్పటికి అక్క ప్రసవమై పదిహేను రోజులు నాన్న నడిగి డబ్బు తెచ్చి యిమ్మంటే అక్క మారాడక వూరుకున్నదని గొడ్డును బాదినట్లు బాద సాగాడు అక్కను అతనలా బాదడం చూచి సహించ లేక అడ్డం వెళ్ళాను బండబూతులు తిడుతూ నన్ను ఎడా పెడా తన్నాడు! ఆవేశంలో వొళ్ళు తెలియని నేను పక్క నున్న గొడ్డలి ఎత్తి పశువులా ప్రవర్తిస్తున్న అతని తల పగుల గొట్ట బోయాను నిజానికి ఆ వేటుతో అతను పరలోకానికి జేరుకునే వాడే!

నారాయణా! అంటూ అక్క ఎంగటుకు వచ్చి ఎదురుగా నిలబడ్డది పశువులాటి రాఘవరావు నెత్తి మీద పడవలసిన దెబ్బ కన్న తల్లిలాటి అక్క తలను బద్దలు చేసింది!

ఆరాత్రే అక్క మరణించింది! రాఘవరావు నామీద పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ యిచ్చాడు `ఇంట్లోంచి పారిపోయి వచ్చేసాను! నిజానికి పోలీసులకు, న్యాయస్థానంలో పడే శిక్షకు వెరచి నేను పారిపోలేదు తల్లి లాటి అక్క మరణంతో దిక్కు తోచక మతిలేని స్థితిలో అలా పరారయ్యాను

విజయవాడ స్టేషన్లో కదలటానికి సిద్ధంగా వున్న రైలెక్కి ఉత్తరదేశం వచ్చాను టాకూర్‌దాస్ అనే సింధీ వ్యాపారస్తుని ఫరమ్‌లో జేరాను అదే ఫరమ్‌లో పని చేస్తున్న మీ అమ్మ షాలినిని వివాహం చేసుకున్నాను

ఉత్తరదేశం పరారయి వచ్చిన తర్వాత సంవత్సరం వున్నాక నువ్వు పుట్టావు

నువ్వు పుట్టిన తర్వాత కొద్ది సంవత్సరాలకు స్వంతంగా వ్యాపారం మొదలెట్టాను అదృష్ట వశాత్తు వ్యాపారంలో కలిసి వచ్చి ఐశ్వర్య వంతుడి నయ్యాను

"డాడీ! మీ నాన్న ఇప్పుడెక్కడున్నారు?

దీప్! ఒక వైపు అంతులేని భోగభాగ్యాలతో తులతూగుతూ మరో వైపు మనసు మారుమూలన వ్రణం సలపినట్లు బాధతో క్రుంగిపోతూ వుండి పోయానిన్నాళ్ళు

స్వంత వూరికి వెళితే జైలుకు ఆ తర్వాత వురికంబం వద్దకు– వెళ్ళ వలసి వస్తుందన్న భయంతో మా స్వగ్రామం వెళ్ళలేదు!

కాని కష్టం మీద ఇంటివిషయాలు తెలుసుకునే వాడిని, ఆ ప్రాంతం నుండి వచ్చిన వారి ద్వారా! అక్క పోయిందన్న దిగులుతో నాన్న కొద్ది రోజులకే గుండె ఆగి చనిపోయాడు

రాఘవరావు మరలా వివాహం చేసుకున్నాడు అక్క కూతురు సవతి తల్లి వల్ల తండ్రి వల్ల నానా బాధలు పడుతున్నట్లు తెలిసింది

ప్రేమసాగర మథనం

డాడీ! ఈ విషయం మమ్మీకి తెలుసా?

తెలియదు దీప్! ఈ విషయం యిన్నాళ్ళు నా మనసులో గూడుకట్టుకున్న వ్రణంలా వుండి పోయింది!

జీవితంలో ఆఖరు ఘడియలు సమీపించిన సమయంలో దగ్గర నువ్వు వుండడం నా అదృష్టం!

జీవితంలో నేను చేసిన ఒకే ఒక మహాపాతకానికి ప్రాయశ్చిత్తంగా అక్క కూతురును ఆదుకోవాలని, ఆమె జీవితం సుఖ శాంతులతో భోగభాగ్యాలతో నిండే విధంగా చూడాలని ఆశపడ్డాను!

మేనగోడలు కిద్దామనే వుద్దేశంతో అప్పుడు కొంత అప్పుడు కొంత డబ్బు పంజాబ్ బాంక్ లాకరులో దాచాను! ఆ లాకర్ తాళం నా ఆఫీసు గది డ్రాయర్ సొరుగులో వుంటుంది! లాకర్ నా పేర వున్నది! అందువలన నేను పోయాక నువ్వు ఆ లాకర్‌లో డబ్బు తీసుకుని ఆంధ్ర దేశానికి వెళ్ళి విజయవాడ సమీపం లోని సిరివాడ గ్రామంలో వున్న నా మేనగోడలుకు అంద జేయాలి! నికృష్ట జీవితం గడుపుతున్న ఆ నిర్భాగ్యు రాలికి అండగా నిలబడాలి!

డాడీ! మీరు అలా అనవద్దు! మిమ్మల్ని ఢిల్లీ లోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్‌కు తీసుకుని వెళ్తాను త్వరలో నే మీరు కోలుకుంటారు!

దీప్! మనిషి జీవితంలో ఏ విషయం తెలిసినా తెలియక పోయినా మరణ మాసన్న మయిందన్న విషయం ఖచ్చితంగా తెలుస్తుందంటారు నేనెంతో సేపు బతుకనన్న సంగతి నా మనసుకు స్పష్టంగా తెలుస్తున్నది! 'జాతస్య మరణం ధృవం' అన్నారు నేను చావుకు వెరవడం లేదు! అశ్రద్ధ చేయకుండా వీలున్నంత తొందరలో సిరివాడ వెళ్ళు!

తండ్రి మాటలు వినగానే దీప్‌కు ఎక్కడలేని ఆందోళన కల్గింది రోడ్డు వార నిలబడి వచ్చే పోయే వాహనాలను ఆప మన్నట్లు చేతులూప సాగాడు!

కొంత సేపున్నాక టూరిస్టు బస్ ఒకటి అక్కడ ఆగింది దీప్ ద్వారా విషయం విన్న ప్రయాణీకులు సాయం చేసి కొనవూపిరితో వున్న నారాయణరావును బస్సులో జేర్చారు

తర్వాత మూడు గంటలకు తండ్రిని ఆలిండియా ఇన్‌స్టి ట్యూట్‌కు తీసుకు వెళ్ళాడు దీప్

ఎమర్జెన్సీ రూమ్‌లో నారాయణరావును పరీక్షించిన డాక్టర్లు ఇతను మరణించి కొన్ని గంటలయింది! అనగానే దీప్ కుప్ప గూలి పోయాడు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

దీప్ ఎంటర్ ప్రైజెస్ స్టాఫ్ మొత్తం నారాయణరావు బంగళా దిల్‌ఖుష్ ఆవరణలో గుమి గూడారు కొద్ది కాలం లోనే మోటార్ సైకిళ్ళ మార్కెట్‌లో విపరీతమైన పాప్యులారిటీ సంపా దించిన దీప్ మోటారు సైకిల్ మాడల్ సృష్టించటమే గాక ఫీల్డ్‌లో అందరి మన్ననలు పొందిన బాస్ ఆకస్మిక మరణం వారందరిని దిగ్భ్రమలో ముంచింది!– నారాయణరావు భార్య షాలిని దిగులుతో కుప్ప గూలి గదిలో పడివున్నది!

సముద్రంలో వుప్పుకు అడవిలో వుసిరికి బాంధవ్యం కలసినట్లు ఆంధ్రదేశం నుండి వచ్చిన నారాయణరావు, ఉత్తర ప్రదేశ్ పోలీస్ ఆఫీసర్ కుమార్తె షాలిని ఠాకూర్ దాస్ కంపెనీలో పని చేస్తున్నప్పుడు ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది అచిరకాలం లోనే వివాహం చేసుకున్నప్పటి నుండి అన్యోన్యంగా, అరమరికలు లేకుండా దాంపత్య జీవితం గడుపుతున్న షాలిని నారాయణరావు లిద్దరూ ఒకరి నొకరు మాట అనుకుని ఎరుగరు!

భర్త హఠాన్మరణం షాలిని మనసులో తీవ్రాఘాతం కల్గించింది

దీప్ సంగతి సరేసరి! తండ్రి ఆకస్మిక మరణ మే గాక చనిపో బోయే ముందు ఆయన చెప్పిన బయంకర రహస్యం అతని మనసులో పెను తుఫానులా అలజడి సృష్టించింది

నారాయణరావు గారి అంత్య క్రియలకు ఏర్పాట్లు చేయిస్తూ కూడా అతను తండ్రి చెప్పిన విషయం గూర్చే ఆలో చించ సాగాడు!

డాడీ చెప్పింది నిజమేనా?

ఏక్సిడెంట్ వలన కలిగిన షాక్‌లో ఆయన మనో విభ్రాంతికి లోనయి అలా చెప్పలేదు గదా?

డాడీకి బంధువు లెవరూ లేరు! తెగిన గాలిపటం లా ఉత్తరదేశం వచ్చాను అని తరచు ఆయన అంటుండడం విన్నాను– మా పెళ్ళి అయిన కొత్త రోజుల్లో – అని మమ్మి తనతో ఎన్నో మార్లు చెప్పింది!


సోదరిని హత్య చేసానని, తన కొక మేన గోడలుందని ఆమెకోసం కొంత డబ్బు దాచాననీ డాడీ చెప్పిన విషయం గుర్తొచ్చింది దీప్‌కు


డాడీ పంజాబ్ బాంక్ లాకర్‌లో డబ్బు దాచిన మాట నిజమేనా? వీలున్నంత త్వరలో లాకర్ తెరచి చూస్తే చెప్పిన మాట నిజమయిందీ, కానిదీ తెలుస్తుంది అనుకున్నాడు దీప్

నారాయణరావు గారి అంత్య క్రియలు జరిగిన సాయంత్రమే పంజాబ్ బాంకుకు వెళ్ళాడు దీప్ బాంక్ మేనేజరు తెలిసిన వాడు కావడంతో వేళదాటి వచ్చినా దీప్‌ను లాకర్ రూమ్‌లోకి తీసుకొని వెళ్ళాడు మేనేజర్ అవతలకు వెళ్ళగానే తన దగ్గరున్న తాళం చెవితో లాకరు తెరిచాడు దీప్

వంద రూపాయల నోట్ల కట్టలు చిన్నవి పెద్దవి చూడగానే డాడీ చనిపోబోయే ముందు చెప్పిన విషయం అబద్ధం కాదని అర్థం అయింది దీప్‌కు! సూట్‌కేస్‌లో డబ్బు దొంతర లుంచుకుని లాకర్ రూమ్ నుండి వచ్చేసాడు దీప్

(ఇంకా ఉంది)





పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

జ్ఞానోదయం

"కంగ్రాచ్యులేషన్స్ మాలతీ' యస్ డి టి రిజల్ట్సు వచ్చాయి మీకు పుట్టబోయేది ఆడపిల్ల" కన్సల్టింగ్ రూం లోకి వస్తూ అంది డాక్టర్ సౌజన్య మాలతి మొహంలో ఆనందం తళుక్కు మంది ఆమెకిది రెండవ కాన్పు మొదటి సారి అబ్బాయి రెండవసారైనా అమ్మాయి పుట్టాలని దేవుణ్ని ప్రార్థిస్తోంది మాలతి కాని మాలతి భర్త శేఖర్‌కు ఆడపిల్లలంటే ఎంత మాత్రం ఇష్టం లేదు ఇంటికి వెళ్లిన దగ్గర నుండి శేఖర్ మనసు మనసులో లేదు ఆడపిల్ల అని తెలిసినప్పటి నుండీ అతనికి దిగులు ప్రారంభమైంది చివరికి ఎలాగైనా భార్యకు అబార్షన్ చేయించాలని నిశ్చయించుకొన్నాడు



చక్కగా చదువుకొని కూడ మూర్ఖంగా ఆడపిల్ల వద్దని పట్టుపడుతున్న భర్తను చూస్తే ఒళ్ళు మండి పోతోంది మాలతికి

అయినా • అతని అభిప్రాయాన్ని ఖండించే సాహసం లేదు ఆమెకు ఇద్దరూ డాక్టర్ సౌజన్య నర్సింగ్ హోమ్‌కి వెళ్ళారు అబార్షన్ చేయించు కోవటానికి ఎంత మాత్రమూ మాలతి కిష్టం లేదని, చూడగానే గ్రహించింది డాక్టర్ సౌజన్య

చూడండి మిష్టర్' ఈ విషయంలో మీ భార్య అభిప్రాయం తెలుసు కున్నారా? సౌజన్య ప్రశ్నకు ఇబ్బందిగా చూచాడు శేఖర్

'తన అభిప్రాయంతో నా కనవసరం డాక్టర్? రేపు కష్టపడి కట్నాలిచ్చి, పెళ్ళి చేసి, అప్పుల పాలయ్యేది నేను దేవుడ దయవల్ల సైన్సు ఎంతో ప్రగతిని సాధించింది ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడం తప్పంటారా' ఆవేశంగా అన్నారు శేఖర్

మృదువుగా నవ్వింది సౌజన్య చదువుండీ ఎంత వివేకరహితంగా ప్రవర్తిస్తున్నారో తెలుసా మీరు? అసలు ఆడపిల్లలంటే ఎందుకు మీకీ చులకన? కేవలం పెళ్ళి చేసుకొని, పిల్లల్ని కనటమే ఆడదాని జీవితానికి పరమావధి కాదు ఇప్పుడు మగవారితో సమంగా అన్నిరంగాలలో ఆడవారు ప్రగతి సాధిస్తున్నారు మొన్నటి వరకు మనను పరిపాలించిన ఇందిరమ్మ ఆడది కాదా' ఇక పోతే ప్రపంచ శాంతి దూతగా నివాళు లందుకొంటున్న మదర్ థెరీసా' ఎవరండి' నిన్న సియోల్‌లో మన పేరు ప్రతిష్ఠలు నిలబెట్టిన 'ఉష ఆడది గాదా'' ఏమో మీకు పుట్టే ఆడపిల్ల ఓ సరోజిని కాకూడదా' ఒక కస్తూరి బాయి కాకూడదా? అంతెందుకు' నేను ఆడపిల్లగా పుట్టానని మా నాన్నగారు ఎన్నడూ దిగులు చెందలేదు ఈ ఊళ్ళో ప్రఖ్యాత గైనకాలజిస్టును నేనే నన్నది మీకూ తెలిసిన నిజమే కదా' మీ అమ్మాయి పెరిగి పెద్దయ్యే నాటికి ఈ కట్నాలవీ నశించి పోతాయేమో' ఒకవేళ మీ 'అదృష్టం బాగుంటే మళ్ళీ కన్యాశుల్కమే ఆచారం గావచ్చు మీ మనసు బాధ పెడితే క్షమించండి నవ్వుతూ ముగించింది శేఖర్ మారు మాట్లాడకుండా లేచి నిలబడి రెండు చేతులూ జోడించాడు సౌజన్యకు మాలతి ముఖం సంతోషంతో వెలిగి పోయింది

–టి వి సునంద, గూడూరు

* * *

మా కోరిక తీర్చరూ

సమయం పన్నెండు గంటలైంది స్వర్ణ ఆస్పత్రి నుండి వచ్చి అలసటగా సోఫాలో వ్రాలింది ఇంతలో అమ్మా అమ్మా అంటూ పిలుపు వినిపించింది ఉలికిపాటుతో -యిటూ, అటూ చూసింది


మేమమ్మా నీ కడుపులో వున్న బేబీలం, ఎందుకమ్మా రాగానే అలాగ పడుకున్నావు'' అలసటగా వుందా'' పాపం నీకు నీళ్ళు తెచ్చిచ్చే వారైనా యింట్లో ఎవ్వరూ లేరేం'' ఒక్క నాలుగు నెలలు ఆగమ్మా నీకు తోడు మేం వస్తాం నేనేమో అన్ని పనులు నేర్చుకొని నీకు సాయం చేస్తాను

తమ్ముడు చదువుకొని పెద్ద ఉద్యోగం చేసి నాన్న గారికి సాయం చేస్తాడు అని అన్నారు స్వర కడుపులోని కవలలు

పిల్లల మాటలు విన్న స్వర్ణ చిరునవ్వుతో బాగుంది అయితే మీరిద్దరూ మా కోరిక తీర్చరా'' అంటూ అడిగింది స్వర్ణ

ఏమిటమ్మా మీ కోరిక'' అంటూ ఏకంగా ఒక్కసారే అడిగేరు ఇద్దరూ నాకేమో డాక్టరు చదవాలనివుండేది చిన్నప్పటి నుండి కాని మా నాన్న గారికి ఆర్థికస్తోమత లేక వివాహం జరిపించేసేరు చిన్న తనంలోనే మీ నాన్న గారికి యింజనీరింగు చదవాలని వుండేదిట కానీ ఆయనకి చిన్నప్పుడే తండ్రి పోవుటచే కుటుంబ భారం మీద పడి చిన్నతనం నుండే ఉద్యోగంలో చేరేరు కనుక మా బిడ్డలయిన మీరు శ్రద్ధగా చదువుకొని అక్కేమో డాక్టరు తమ్ముడేమో యింజనీరు అవాలి తెలిసిందా' అంటూ బదులు చెప్పింది స్వర్ణ

అలాగేనమ్మా మేం యిద్దరం



తప్పకుండా చదివి మీ కోరిక తరుస్తాము మరేమో మాకు ఆకలిగా వుంది అన్నానికి పదమ్మా అన్నారు యిద్దరూ వారి ముద్దు ముద్దు మాటలకు స్వర్ణ ముసి, ముసిగా నవ్వుకొంది యింతలో ఏమిటోయ్ శ్రీమతిగారూ మీలో మీరే అలా నవ్వుకుంటున్నారు ఆస్పత్రి నుండి వచ్చి ఎంతసేపయింది' ఏమన్నారు'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించేడు భర్త మోహన్

అబ్బబ్బ అన్ని ప్రశ్నలే' అంటూ అన్ని సంగతులు చెప్పింది స్వర్ణ

అబ్బా' వాళ్ళ ముద్దు మాటలు నాకు కూడా వినిపించవూ'' అంటూ స్వర్ణ పొట్ట మీద చెవి ఆన్చేడు వ పొండి అంటూ సిగ్గుతో స్వర్ణ లేచి పోయింది

–వల్లభజోస్యుల సరస్వతి, కంచరపాలెం, విశాఖపట్నం □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కథ వ్యాసం రాసిన వారి పేరు ______________________

____

పూర్తి చిరునామా ______________________________

పిన్ కోడ్ ______________________________



యం. సి. – హిందూపురం

నా వయస్సు 15 సంవత్సరములు చిన్నప్పటి నుండి ఇప్పటి వరకూ పక్కలో మూత్రం పోతున్నది ఎక్కడికైనా వెళ్ళాలంటే సిగ్గుగా వుంటున్నది పోసేముందు గుర్తుకురావటం లేదు దీనికి నివారణ ఏమిటి?

★ మీరు వెన్నెముక ఎక్స్‌రే తీయించుకో వలసి ఉంటుంది. వెన్నెముక భాగంలో పుట్టినప్పుడే ఏర్పడగల అవాంతరాల వల్ల మూత్రకోశంకి (యూరినరీ బ్లాడర్) వెళ్ళే నరాలు ప్రేరేపింపబడి మూత్ర విసర్జన జరిగే అవకాశం ఉంటుంది. అలా ఉన్నప్పుడు న్యూరో సర్జన్లు శస్త్ర చికిత్స మూలంగా నయంచేయగల అవకాశం ఉంటుంది

ఎస్. ఎ. జె. వి. – గుడివాడ

నా వయస్సు 20 సంవత్సరములు నాకు నెల నుండి కడుపులో మంటగా వుంటోంది ఈ మంట అన్నంతిన్న తర్వాత కొద్దిగా వుంటుంది కడుపు బిగతీసినట్లుగా వుండి, తర్వాత గాస్ పోతున్నది మోషన్ టెస్టు చేయిస్తే అమీబియాసిస్ ఉందని తెలిసింది మందులు వాడినా ఉపయోగం కనిపించలేదు

★ అమీబియాసిస్ ఉన్న వారు జాగ్రత్తగా క్రమబద్ధంగా చికిత్స చేయించుకో వలసి ఉంటుంది మెట్రోనిడ జాల్, క్లోరోక్విన్ మొదలైన మందులను వైద్యుల సలహా ప్రకారం కనీసం 15 రోజుల పాటు వాడ వలసి ఉంటుంది.

చికిత్స పూర్తయిన తర్వాత వరుసగా మూడు సార్లు (ప్రతిసారీ ఒక వారం వ్యవధిలో) మల పరీక్ష చేయించు కొని అమీబాలు లేవని నిర్ధారణ చేసుకోవలసి ఉంటుంది

యన్. యస్ డి , రాయగడ

నా వయస్సు 30 సంవత్సరములు నాకు రోజుకి కనీసం 15 సార్లు యూరిన్ పాస్ అవుతుంది ఇలా అయినపుడల్లా రెండు నిముషాలు కడుపు నెప్పి వుంటుంది యూరిన్ అయ్యాక కొంచెం వీకుగా కూడా వుంటుంది బ్లడ్ టెస్టు, యూరిన్ టెస్టు చేసి అన్నీ నార్మల్‌గా ఉన్నాయన్నారు

మీరు యూరాలజిస్టుల వల్ల చూపించుకోటం మంచిది. మూత్రపిండాలలోను, యూరినరీ బ్లాడర్‌లో ఏదయినా లోపం ఉన్నదీ, లేనిదీ వారు కొన్ని పరీక్షలు చేసి నిర్ణయిస్తారు.

జి బి యస్., నాగర్‌కర్నూల్

కంటికి సంబంధించిన విటమిన్లు ఏఏ పదార్థములలో వుండునో తెలుప ప్రార్థన

ముదురు పచ్చని ఆకు కూరలు, కేరట్, మామిడి పండ్లు, పాలు, గ్రుడ్లు మొదలైనవాటిల్లో కంటి చూపుకి చాలా అవసరం అయిన విటమిన్ 'ఏ' ఎక్కువగా వుంటుంది. మునగ ఆకు, చేమ ఆకు, గోంగూర, తోటకూర మొదలైన వాటిలో ఈ విటమిన్ చాలా ఎక్కువగా వుంటుంది. □

ఆశయానికి అడ్డుగోడలు

ఉమళ్ళదిన్నె పద్మశ్రీ

"సోదరీ మణులారా! ఈ నాటి యువకులు కట్నపిశాచి కబంధ హస్తాల్లో ఎలా నలిగి పోతున్నారో నేను కొత్తగా వివరించ నవసరంలేదు రోజూ ప్రొద్దున్నే మనం ఎన్నో వార్తలు వింటున్నాం అందులో తొంభైశాతం కట్నం గురించిన చావులూ, ఆత్మహత్యలే, ఈ కట్న పిశాచాన్ని పారద్రోలాలంటే 'నా ఒక్కదివల్లనే అవుతుందా' అని ప్రతి ఒక్కరూ వెనుకంజ వేస్తున్నారు కానీ అలా బావించకండి ప్రతి ఒక్క మనిషి కలిస్తేనే అది సంఘం అలాగే ఒక్కొక్క నీటి చుక్క కలిస్తేనే అది నదిగాను, పెక్కు నదులు కలిస్తేనే అది సముద్రంగాను అవుతోంది కాబట్టి మనమందరము కలసి కట్టుగా నిలబడాలి మన చదువులయి పోగానే మనమందరము విడిపోతాము కానీ మనమందరమూ ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి 'కట్నం తీసుకునే మగవాణ్ని నేను పెళ్లి చేసుకోను' అని

మరి స్త్రీని పెళ్లాడుతారా? ఎవరో యువకుడు విసిరిన కొంటి ప్రశ్న సుమిత్ర వాక్ప్రవాహానికి అడ్డుపుల్ల వేసింది

అంతా పెద్దపెట్టున నవ్వేసారు ఒక్కసారిగ

ఎఱ్ఱబడిన మొహంతో ఒకసారి ఆడియన్సు వేపు చూస్తూ ఆ అన్న వారెవరో ఒక లక్షరూపాయలు డబ్బు యిస్తానన్న పురుషుణ్ని పెళ్ళాడగలరా? కొద్ది క్షణాలాగి మరలా అంది సుమిత్ర

ఒక ఎడ్యుకేటెడ్ అయిఉంటే రేపు బాద్యతకల పదవులు చేపడుతూ కూడ, బావి బారత పౌరులం అని నినాదాలు చేసే యువకునికి, యిలా అసంబద్ధమైన మాటలు మధ్యలో మాట్లాడకూడదనే చిన్న విషయం కూడ తెలియనందుకు నేను చాలా చింతిస్తున్నాను మీరు మాట్లాడదల్చుకుంటే వచ్చి ఈ డయాస్ మీదే మాట్లాడవచ్చు"

ఆడియన్స్‌లో ఎవరూ కిక్కురమనలేదు ఇంతకు ముందర నవ్వినవారు కూడ ఏం మాట్లాడలేదు ఆ తర్వాత కొద్ది క్షణాల్లోనే సుమిత్ర తన ప్రసంగం కానిచ్చి కిందకు దిగింది రెండు నిమిషాల పాటు హాలంతా చప్పట్లతో కదిలిపోయింది యువతులందరూ సుమిత్ర చుట్టు గుమిగూడారు

హాయ్ సుమిత్రా, ఎక్సలెంట్, సూపర్బ్

చాలా కరక్టుగా చెప్పావ్ నువు చెప్పినట్లే అందరూ ఉంటే త్వరలోనే కట్నం అనే మాటే మర్చిపోయేలా చెయ్యొచ్చు, అని ఒకరు

అబ్బా నువ్వింతలా ఆవేశ పడతావనుకోలేదు మన మేడమ్సు కూడ ఎంత మెచ్చుకొన్నారో, అని ఒకరు

కరక్టుగా దెబ్బకొట్టావే, మానవుడు నోరెత్తలా మళ్లీ అని యింకోళ్లు యిలా, గోల గోలగా మాట్లాడేస్తున్నారు సుమిత్రతో అందరూ

ఆ రోజు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'వరకట్నం' మీద వక్తృత్వ పోటిలో సుమిత్రకు ప్రదమ బహుమతి వచ్చినట్టు ప్రిన్సిపాల్ అనౌన్స్ చేసారు

ఎంతో సంతొషంతో షీల్డ్ అందుకుంది సుమిత్ర మరోసారి హాలంతా క్లాప్స్‌తో మారుమ్రోగింది

★ ★ ★ ★ ★ ★

నాన్నగారూ సంతోషంతో గట్టిగా పిలుస్తూ లోపలికొస్తున్న సుమిత్రని చూసి చెయ్యూపుతూ

తెల్సిందమ్మా, తెల్సింది నీకు ఈ రోజు డిబేట్స్‌లో పస్ట్ ప్రయిజ్ వచ్చింది అవునా అన్నారు ఆనందరావుగారు

నీకపుడే ఎలా తెల్సిందబ్బా అంటూ ఆశ్చర్యం నటిస్తున్న సుమిత్ర దృష్టిలో ఆదిత్య పడగానే వోహో, యిది తమరి చలవా అంటూ షీల్డ్ బల్లమీద పెట్టింది

తల్లి అందించిన కాఫీ తాగుతూ ఆఁ ఏవిటి పట్టువదలని విక్రమార్కా, తమరి ఉద్యోగ విజయాల గూర్చిన విశేషాలు వివరించగలరా! ఆదిత్యవంక చూస్తూ అంది సుమిత్ర

సరదాగా అడిగినా కూడ సుమిత్ర మాటలకి ఆదిత్య మొహంలో విచారరేఖలు అలుముకున్నాయి

నీకు తెలీందేముంది సుమిత్రా మామూలే ఎక్కడి ఉత్తర దక్షిణాల మాటలు తప్పితే మెరిట్ సంగతి ఎవరు పట్టించుకుంటున్నారు చెప్పు అయినా యిపుడు విషయం ఎందుక్కాని నీ ప్రసంగం సంగతి చెప్పి మా వీనులకు విందు చేయండి సుమిత్రా దేవిగారూ పోయిన ఉత్సాహాన్ని కొని తెచ్చుకుంటూ అన్నాడు ఆదిత్య

కొత్తగా మాట్లాడతావేంటి బావా మనిద్దరివీ ఒకే రకమైన బావాలు అని నీకు తెల్సుకదా ఎంతైనా నేనదృష్టవంతురాల్ని నేను ఈనాడు ఏదో ఆవేశంలో అంటున్నాననుకుంటున్నావేమో కానీ కానేకాదు నేను నా బావాల కనుగుణంగా నా జీవితాన్ని మలుచుకుంటాను నేను చాలా ప్రాక్టికల్‌గా ఆలోచించేదాన్ని, మాట్లాడేదాన్ని

మళ్లీ ఆవేశంతో మాట్లాడుతున్న సుమిత్ర ఎఱ్ఱబడిన మొహం చూస్తూ అన్నాడు ఆదిత్య–

కూల్ డౌన్ సుమిత్రా, ఏంటి యిక్కడే పెద్ద ఉపన్యాసాలిచ్చేస్తున్నావు ఇపుడు నీ బావాలకి వ్యతిరేకంగా ఎవరన్నారని అంతలా ఆవేశ పడుతున్నావ్? సాద్యమయినంత వరకు స్త్రీలకి హెల్పింగ్‌గానే ఉంటాను నా కళ్లెదుట ఏ స్త్రీ కూడ అవమానింప బడటం నా కిష్టంలేదు అలాగే స్త్రీలని పట్టి పీడిస్తున్న ఈ కట్నాన్ని నేను సమూలంగా నాశనం, చేయలేక పోయినా, నా చేతిలో ఉన్న పనిగా, చంద్రునికో నూలుపోగులా నామటుకు నేను కట్నం తీసుకోను నేను నీలాగా ఉపన్యాసాలు యిచ్చి పదిమందినీ ప్రోత్సహించ లేకపోవచ్చు నినాదాలు చేయలేక పోవచ్చు, కానీ ఆచరణలో చూపిస్తాను

అబ్బబ్బా, ఏమిట్రా మీ గోల రోజూ ఉండేదేగా వినలేక చస్తున్నా ఏమండీ ఓ మాటు యిలా రండి అంటూ వచ్చిన సుబద్రమ్మగారి మాటలకు యిద్దరూ నవ్వుతూ చర్చ ఆపారు

ఇలా అయితే లాబం లేదే, యింక వీరిద్దరికీ ముడిపెట్టెయ్యాల్సిందే, తప్పదు అంటూ వచ్చిన ఆనందరావుగారితో అయితే నాకు వాక్స్వాతంత్రం యింకెన్నాళ్లో లేదన్నమాట అంటూ జోక్ వేసాడు ఆదిత్య

ఆదిత్య ఎమ్మే పస్ట్‌క్లాసులో ఈ మద్యే పాసయాడు తండ్రిని చిన్నతనంలోనే పోగొట్టుకున్న దురదృష్టవంతుడు చిన్నతనంనుండీ తల్లే అన్ని అయి పెంచి పెద్దచేసింది తండ్రి మిగిల్చిన ఆస్తి ఆదిత్య ఎమ్మే చదువు అయేవరకు అతికష్టంమీద లాక్కొచ్చింది ఆదిత్యతల్లి సుగుణమ్మ అన్న సహాయం చేస్తానన్నా అబిమానంతో నిరాకరించిన సుగుణమ్మకి యిపుడిపుడే అది తప్పేటట్టు అన్పించటల్లేదు యింకో ఏడాది ఆదిత్య యిలాగే ఉంటే తను అన్న ముందర చేయిచాపక తప్పదు ఈ లోపలే దేవుడు కరుణించి ఆదిత్యకి ఉద్యోగం చూపిస్తే బాగుండు' అని ఆవిడ రోజూ వంద సార్లయినా అనుకుంటూ ఉంటుంది

ఆస్తంతా కరిగిపోగా ఉండటానికి చిన్న పెంకుటిల్లు మాత్రం మిగిలింది అప్పటికి ఆదిత్య యేదో చిన్న ఉద్యోగాలకి ట్రైచేస్తూనే ఉన్నాడు అవి దొరికినట్టే దొరికి కొద్దిరోజుల్లోనే వూడిపోవడం జరుగుతోంది

★ ★ ★

కాలప్రవాహంలో మూడేళ్ళు గడిచిపోయాయి తుమ్మితే వూడిపోయే ముక్కులాంటి వుద్యోగాలతో నానా అవస్థా పడుతున్నాడు ఆదిత్య రాను రాను జీవితమంటే నిరాశా నిస్పృహలు ఆవరిస్తున్నాయి అతనిలో ఈ మద్యే చేరిన చిన్న వుద్యోగం కూడా పోయింది కారణం మామూలే ఒకచోట కుల పట్టింపయితే, ఒకచోట డబ్బుదగ్గిర గొడవ ఇంకోచోట అవినీతి ఇలా ఎన్నో అవాంతరాలు అతన్ని ఏ ఉద్యోగంలోను స్థిరంగా ఉండనీటం లేదు ప్రస్తుత ఉద్యోగం ఊడటానికి కారణం ఆ సంస్థ అధికారి మరదలికి యింట్లో ఏమీ తోచకపోవటం అది ఆదిత్య పాలిటి శాపంలా ఆ ఉద్యోగం నుండి బయటపడేస్తే యింట్లో ఏమీ తోచని ఆ మరదలు ఎల్లకి మటుకు చక్కని కాలక్షేపం అయింది

ఇంటికి వస్తే ఎటువంటి పరిస్థితుల్ని చూడాల్సొస్తుందో అని ఆదిత్య బయం దీనంగా ఉండే తల్లి మొహం, పదేళ్లయినా కలర్లు కాదు కదా కనీసం సున్నం మొహం కూడ చూడని యింటిని చూడాలంటే, ఆదిత్యలో ఒక విదమైన ఆవేదన, బయమూను

ఇపుడిపుడే మావయ్య దగ్గర డబ్బు తీసుకుంటూ ఉండటంవల్ల ఆయన్ని చూడాలన్నా మొహమాటం ఎటొచ్చీ మండు వేసవిలో చల్లటి గాలిలాగా సుమిత్ర ఒక్కతే అతనికి పెద్ద ఓదార్పుగా అన్పిస్తూంటుంది

ఆలోచనల్లోనే ఆనందరావు యింటిని సమీపించాడు ఆదిత్య గేటు తీసుకొని లోపలి కొస్తున్న ఆదిత్యని చూసికూడ తల తిప్పుకుని పక్కవాళ్లతో మాట్లాడ్డంలో పడ్డారు సుబద్రమ్మగారు ఈ రకమైన నిరసనకు ఈ మద్యే అలవాటు పడుతున్నాడు ఆదిత్య లోపలి కొచ్చి కుర్చీలో కూలబడి టీపాయ్ మీదున్న పేపర్ అందుకని తిరగేస్తున్నాడు పేపర్ పట్టుక్కూర్చున్నాడే కానీ ఆలోచనలు వదలట్లేదు ఆదిత్యని ఇదే ఇదివరకయితే సుబద్రమ్మగారి ట్రీట్‌మెంట్ ఇలాగే ఉండేదా? తన్నంత దూరంలో చూస్తూనే సుమీ, ఆదిత్య వచ్చాడే అని ఓ కేకపెట్టి రా నాయనా, రా ఏంటిన్నాళ్లక్కనిపించావూ, అంటూ ఆహ్వానించేది తను సుమిత్రకోసం కళ్ళు తిప్పేంతలోనే కాఫీ కప్పుతో ప్రత్యక్షమయ్యేది కానీ ఈనాడా అబిమానమంతా ఏమయింది ప్చ్ అనుకుంటూ బలవంతాన పేపర్‌వేపు దృష్టి మళ్లించాడు ఆదిత్య అతని దృష్టి దానిమీద నిలవనీయకుండానే మళ్లీ గట్టిగా మాటలు విన్పించాయి ఆ అవును మా ఆడపడుచు కొడుకే ఉద్యోగమూ, పాడా ఇంతవరకూ ఏమీలేదు అయిన నిలకడ ఉండాల్లెండి దేనికయినా" అంటున్నారు సుబద్రమ్మగారు

చాలా మారిపోయాడే పాపం ఏదైనా అనారోగ్యమా?" అవతలావిడ అడుగుతోంది ఉత్సుకతతో అనారోగ్యమేమీలేదు అయినా ఆ అబ్బాయ్ ఉండేదే అలాలెండి చిన్నప్పటినుండి పన్నవిడితనం" అవతలావిడ ఏదో అడుగుతోంది సుబద్రమ్మగార్ని

ఆ, ఈ రోజుల్లో అన్నీ పిల్ల చేష్టలమ్మా 'మందేముంది మా సుమి ఏమంటే అదే దానిష్టమె మా ఇష్టం చిన్నప్పటినుండే బావా మరదళ్ళు, బార్యాబర్తలు అని చెప్పటానికి మనతరంకాదు కదండీ యిది ~ప్రుడు ఎవరి అబిప్రాయాలు



వాళ్లవి" వింటున్న ఆదిత్య నిర్ఘాంతపోయాడు ఆ మాటలకి ఎవరి అభిప్రాయాలు వాళ్లవి అంటున్నారే, మరి చిన్నప్పటినుంచీ మా ఇద్దరి మధ్యా ఈ రకమైన బావాలు కలగచేసింది ఎవరోకాదు ఈ అత్తయ్యేకదా మొన్నటి దాకా దొరబాబులా ఉంటాడు మా ఆదిత్య కేమండీ మా ఆదిత్య సుమిత్ర వెళ్తూంటే చూడ్డానికి రెండు కళ్లు చాలవ్' అంటూండేదే యింతలోనే ఎంత మార్పు అవును తనింతవరకూ గమనించలేదు సుమిత్రలో కూడా ఈమద్య మార్పు వస్తోంది అది ఇలాంటిదే అని తను గ్రహించలేకపోయాడు తనకి ఉద్యోగం రానందుకు అమె కూడా అంతలా దిగులుపడుతోంది అనుకున్నాడే తప్ప ఆ ముభావానికి కారణం యిదని ఇప్పటిదాకా తెలియలేదు తనకి ఆదిత్య మనసులో సున్నితమైన గాజుపలక జారి క్రిందపడి బళ్ళున ముక్కలైన ఫీలింగ్ ఆలోచించడానికింకేమి లేనట్టుగా ఖాళీ అయిపోయింది మనసు శూన్యం లోకి చూస్తున్నట్టుగా లేచి నిలబడ్డాడు ఆదిత్య యింటికి వెళ్లడానికి ఉద్యుక్తుడవుతూ మాటలు చాలించి లోపలికొస్తూ అన్నారు సుబద్రమ్మగారు సుమిత్ర స్కూల్ కెళ్లింది ఆలస్యం అవుతుందీ రోజు అన్చెప్పింది యిప్పటికే ఎక్కువ మాటాడేశాను అన్నట్టుగా ఆవిడ అన్నతీరుకి ఆదిత్యలో నిర్లిప్తత ఆవరించింది ఆవిడమాటలో ఆలస్యం అవుతుందిగా నువ్వింకెళ్లు' అన్నబావం కన్పించింది ఆదిత్యకి ఎంత విచిత్రం ఇదే యిదివరకైతే ఎలాగూ యింతసేపున్నావుగా ఉండు నాయనా అన్నబావం తనకి కన్పించేది యివే మాటల్లో కానీ ఈనాడు అలా లేదెందుకో అంటే మనుషుల స్వబావాలు తెలిస్తే వాళ్ల మాటల్లో అర్ధాలు కూడా మారిపోతుంటాయ్ అన్నమాట- పేలవంగా లేదత్తయ్యా వెళ్లాలి చిన్న పనుంది అంటూ బయటపడ్డాడు ఆదిత్య తనలో అతి సున్నితమైన బాగం ఏదో పన్చేయడం మానేసినట్టు అన్పించింది అతనికి సందు మలుపులో కన్పించింది సుమిత్ర పక్కనే ఎవరో ఒకతను సుమిత్ర రావడానికి ఆలస్యం ఉంది" మళ్లీ అత్త మాటలు చెవుల్లో మారుమ్రోగాయి అదిత్యకి

ఆశయానికి అడ్డుగోడలు

'బావా ఈయన సాగర్ ఎల్ ఐ సిలో పన్చేస్తున్నారు' పరిచయం చేసింది సుమిత్ర యాంత్రికంగా విష్ చేశాడు ఆదిత్య వస్తా బావా ఈయన ఇల్లు కూడా పక్కసందులోనే అని చెప్పి వెళ్ళిపోయింది సుమిత్ర యిదే యిదివరకయితే అంత తొందరేంటోయ్ పద వస్తున్నా బాడీగార్డ్ పని తప్పితే ఇంకేం లేదుగా నాకు పని అంటూ ఆమెని అనుసరించేవాడు తను నిర్లిప్తంగా అడుగులు ముందుకు పడ్డాయి తన ప్రమేయం లేకుండానే

మనసున్న మనిషికి సుఖము లేదంతే ఎక్కడి నుంచో ఒక మహాకవి రాసిన జీవిత సత్యం పాట రూపంగా విన్పిస్తోంది

చిన్నప్పట్నుంచీ వింటున్నా ఈ పాటలో అర్ధం యింత బాగా యిప్పటిదాకా తెలియలేదే తనకు అంత నిర్లిప్తతలో నూ ఆశ్చర్యపడ్డాడు ఆదిత్య

★ ★ ★ ★ ★ ★

ఒరేయ్ ఆదిత్యా సుమిత్రకి పెళ్లి సంబందాలు చూస్తున్నార్ట తెల్సా? తల్లి ప్రశ్నకి నిదానంగా తలెత్తి చూసాడు ఆదిత్య ఆ చూపుకి అర్ధం తెలుసు' అన్నట్టుగా ఉంది

అంటే నీకు తెలిసే ఊరుకున్నావన్నమాట సుమిత్ర చిన్నతనం నుంచీ నీ బార్య అనుకుంటూ వచ్చాము ఆ విషయం అందరికీ తెల్సిందే పైగా ఈ మాట వాళ్లంతట వాళ్లే అనే వాళ్లు కూడ ఇది ఖచ్చితంగా మీ అత్తయ్యకి పుట్టిన బుద్ధే యింకా ఏదో అనబోతున్న ఆవిడ గేటు తీసిన చప్పుడుకి తలెత్తి చూసారు

సుమిత్ర లోపలికి వస్తూ కన్పించింది చిలక పచ్చరంగు చీర, అదే రంగు బ్లౌజ్‌తో ఎంతో అందంగా కన్పించింది ఆవిడ కళ్ళకి కాళ్ళ పట్టీలు సన్నగా చప్పుడు చేస్తూంటే, తలంటి పోసుకున్న జుట్టు మునివేళ్ళతో సవరించుకుంటూ లోపలి కడుగు పెట్టింది సుమిత్ర మంచి తెలుపుతో ఆకర్షణీయంగా ఉండే సుమిత్ర ఆ రోజు యింకా అందంగా కన్పించింది ఆవిడకీపరాయి వాళ్ళ సొతు

అయిపోతూంటే అవతల వాళ్ళ అందం రెట్టింపుగా కన్పిస్తుందేమో ప్చ్ అయినా యింత అందమైన కోడల్ని తెచ్చుకునే గీత తనకుండద్దూ

ఆలోచనల్లోంచి తేరుకుని రామ్మా రా అంటూ ఆహ్వానించారావిడ

ఆవిడ యింతకు ముందు ఆవేశంగా అన్న మాటలు ఏ గాలికి ఎగిరి పోయాయో పేదవాడి కోపం పెదవికి చేటు అనే విషయం ఆవిడ మర్చిపోలేదు అట్లాంటి చేదు అనుబవాల్తోనే జీవితం గడుస్తూంటె ఎలా మర్చి పోగలదు మరి

కూర్చోతల్లీ ఈ మద్య రావడమే మానేసావే ఆవిడ మాటకి చెప్పింది సుమిత్ర

ఏముంది అత్తయ్యా రోజూ స్కూలూ, నోట్సులు కుస్తీతో సరిపోతోంది సరదాగా చేరినా పని బాద్యతగా చేయాల్సిందేగా అందులో టీచర్ అంటే యింకా ఎక్కువ బాద్యతగా ఉండాలి

ఈ రోజు ఆదివారం కదా అందుకని వీలు చేసుకుని వచ్చానిలా?


మంచి పని చేసావు కానీ బోజనానికిరా ఎల్చారావిడ

లేదత్తయ్యా తినే వచ్చా అంటూ బావవేపు చూసింద

గడ్డం మాసిపోయి నిస్తేజంగా కూర్చున్న ఆదిత్యని చూడగానే ఒక్కక్షణం మనసు ఊగిస లాడింది సుమిత్రకి

ప్చ్ యిదివరకు ఎంత హుందాగా ఉండేవాడు తల విదిలించింది సుమిత్ర ఉహుం యిలాంటి ఆలోచనలు చేయకూడదు మరి సెంటిమెంట్స్‌లోకి వెళ్లిపోతున్నా తను ఎప్పటికి ప్రాక్టికల్‌గా ఆలోచించ గలగాలి అంతే అనుకుంటూ 'ఆ' బావా మొన్న ఏదో యింటర్వ్యూ కెళ్లా అన్నావు ఏమయింది? ఆ అడగడంలో ఆతృత ఏం లేదు రిజల్ట్ ముందరే తెల్సిన విద్యార్థి పేపర్ చూస్తున్నట్టుగా అంది మామూలే ఆదిత్య క్లుప్తంగా అన్నాడు యింక ఉండబట్టలేక అడిగేశారు సుగుణమ్మగారు అమ్మాయ్, నీకేవో సంబందాలు చూస్తున్నార్ట నిజమేనా అని చట్ ఎవరు చెప్పారు నీకు అలా అని నీకు నాకిప్పటిదాకా ఈ విషయం తెలీదే యిది ఆవిడ సుమిత్ర దగ్గరి నుంచి ఆశించిన జవాబు

కానీ సుమిత్ర చాలా నిదానంగా అక్కడే ఉన్న సినిమా బొమ్మల పుస్తకాన్ని పరీక్షగా చూస్తూ అవునత్తయ్యా, నా ఆశయాల కనుగుణంగా కట్నం వద్దనేవాళ్లు యిద్దరు ముగ్గురు కనిపించారు నాన్నగారికి వద్దు అనడానికి తగిన కారణం కనపడలేదు ఒకతని పేరు ఆం ప్రబాకర్‌ట బేంక్‌లో వర్క్ చేస్తున్నాట్ట అంతా బానే వుంది నాన్నగారికి నచ్చిన సంబందమే కానీ నేనే సంశ యిస్తున్నా వాళ్ళమ్మా చెల్లెలు, ఒక తమ్ముడూ యితని దగ్గరే ఉంటార్ట వాళ్ళ నాన్నగారు ఈ మద్యే పోయారు అన్నట్టు మొన్న సాగర్‌గార్ని పరిచయం చేసాను చూడు బావా అతను ఒకడే చెల్లెలుకి పెళ్ళి అయిపోయింది పెళ్ళంటూ జరిగి పోయింది కాబట్ట



మన బాద్యత అంతగా ఉండదు కదా అతను కట్నాలకి వ్యతిరేకే కట్నం ప్రసక్తే ఉంటే నీతో చెప్పేంతదాకా రాదనుకో?

తనవైపు నుండి తప్పు కనబడకుండా ఉండటానికి కొంచెం ఎక్కువే మాట్లాడింది సుమిత్ర

ఈ మాటలు వినలేనట్టుగా బారంగా లేచి పనున్నట్టు లోపలికెళ్ళి పోయారు సుగుణమ్మగారు

చ నువ్వింత సిగ్గు, అబిమానం లేనిదాని వనుకోలేదు సుమిత్రా మనం ఎన్ని కలలు కన్నాం ముందర జీవితాన్ని గురించి నాకు ఉద్యోగం లేదనేగా ఇలా ప్రవర్తిస్తున్నావ్ పైగా యింత ధైర్యంగావచ్చి నా ముందరే ఎవర్ని చేసుకో మంటావ్? అని చాయిస్ అడుగుతున్నావంటే నువ్వెంతటి చ, చ నీతో మాట్లాడ్డం వేస్ట్ లోపల అనుకున్న ఒక్కమాట కూడ పైకన్లేదు ఆదిత్య అది అతని స్వబావానికే విరుద్ధం గతకాలంలో జరిగిన విషయాలు ఆమె అంత ఈజీగా తీసుకుందీ అంటే అక్కడే ఆమె చీప్ మెంటాలిటీ బయట పడుతోంది అలాంటి అమ్మాయి కోసం ఆమె ఎంతటి సౌందర్యవతి కావచ్చుగాక, తాను ఏడుస్తూ దేవదాసులా మారడమనేది అతనికి చాలా అసహ్య కరమైన విషయం

తను ఊహించినట్లుగా ఆదిత్య మండిపడుతూ తన్ని పస్తు బయటికి పో అనకుండా పైగా తను చెప్పిన సమస్యకి పరిష్కారం ఆలోచిస్తున్నట్టుగా కూర్చున్న ఆదిత్యని చూస్తే సుమిత్ర మనసు చెప్పలేనంత అసంతృప్తితో నిండిపోయింది అతడు తన్ని మాటలతో అవమానిస్తే తను ఎదురు తిరిగి నీలాంటి ఉద్యోగం లేనివాణ్ని కట్టుకుని నేనేం చేయాలి మొన్న మొన్నటి వరకూ నిన్నే చేసుకుంటా అన్నాను నిజమేకానీ నీకు ఉద్యోగం లేకపోవటం అనేది ముందర, ముందర చిన్నతనంలో అను కున్నాంకదా అని బవిష్యత్తునంతా నాశనం చేసుకునేంత అవివేకినికాదు నేను నేను చాల ప్రాక్టికల్‌గా ఆలోచించే మనిషిని అని చెప్పి ఈ విషయంలో తనతప్పు మాత్రం లేదని ప్రూవ్ చేసుకోవాలని సుమిత్ర ఉద్దేశం ఆ అవకాశం యివ్వకుండా చేస్తున్నాడు ఆదిత్య ముఖ్యంగా ఆ ఉద్దేశంతోనే పని గట్టుకొని వచ్చింది సుమిత్ర

ఆదిత్య అంటీ ముట్టనట్టుగా ఉన్నా ఎలాగో రెండు గంటలు గడిపేసి ఇంటికి బయల్దేరింది సుమిత్ర

కానీ ఎవరూ ఊహించని విధంగా సుమిత్ర వచ్చేసిన రెండు రోజులకే అత్యాశ్చర్యకరమైన విషయం ఒకటి తెలిసింది అది ఆదిత్యకి ఉద్యోగం రావటం అదీ అట్లా ఇట్లా జాబ్‌కాదు క్లాస్ వన్ ఆఫీసర్ ఉద్యోగం ఆ ఉద్యోగం వచ్చే ముందరే సెంటర్‌లోని ఒక్కగా నొక్క యిల్లు అమ్మేశాడు అంటే తప్పకుండా యిది లంచం యిచ్చి తెచ్చు కున్నదే అని అందరూ అనుకోవడం కూడా ఆమె చెవుల పడింది


ఎలాగయితేనేం ఆదిత్య బ్రహ్మాండమైన ఉద్యోగం సంపాదించుకున్నాడు అది తనకి కావలసినది

సుమిత్ర హృదయం ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయిపోయింది

రిక్షా దిగి ఒక్క పరుగున యింట్లోకి పరిగెత్తిన సుమిత్రకి ఆదిత్య సామాను పాక్ చేస్తూ కనబడ్డాడు 'కంగ్రాచ్యులేషన్స్ బావా' అంటూ ఎక్కడ లేని ఉత్సాహంతోను చెప్పింది సుమిత్ర అంత పెద్దగా చెప్పాల్సిన ఘనకార్యం సాదించ లేదులే పురికొన ముడేస్తూ అన్నాడు ఆదిత్య

'ఇంతలో ఎవరది? అంటూ వచ్చారు సుగుణమ్మ గారు ఆవిడ మొహం వింత వింత కాంతులతో వెలిగిపోతోంది తన యిరవై అయిదేళ్ళ కష్టానికి ఫలితం యిప్పుడే వచ్చింది మరి అందుకనే ఆ . మొహంలో అంత కాంతి

నువ్వేటే అమ్మాయ్, చూడమ్మా సుమిత్రా ఈ అదృష్టం యింకొంచెం ముందరే తలుపు తట్టి నట్టయితే బంగారు లాంటి నిన్ను కోడలిగా చేసుకుందును కదా! సుమిత్ర అంతకు ముందు అన్న మాటలు తెలిసి కూడా ఆమె తన బావాల్ని దాచుకోలేక పోయింది కారణం ఆవిడ ఈతరం మనిషి కాకపోవటమేనేమో



యిప్పుడయితే మటుకేం అత్తయ్యా నా కింకా పెళ్ళయి పోలేదుగా చేసేపని ఆపి ఒక్కసారిగా తలెత్తి చూశాడు ఆదిత్య సుమిత్ర మొహం యింతకు ముందు ఏమి జరగనట్టే ఉంది అది గడుసుదనమో లేక అమాయకత్వం నటించడమో అర్థం కాలేదు అతనికి

సుగుణమ్మ గారు కూడా ఒక్కసారి నిశ్శబ్దం అయిపోయి వెంటనే తెప్పరిల్లి మరే మరే ఎటుల మిద పెళ్ళిళ్ళు ఎన్ని ఆగిపోయాయి యిదో లెక్కా అంటూ లోపలికెళ్ళి పోయారు రక్త సంబంధం ఆవిడచేత ఆ మాట అన్పిస్తోంది ఆదిత్య ఒప్పుకుంటె బాగుండు ఆవిడ లోపలి కెళ్ళి అనుకుంది

ఆదిత్య తిరిగి తన పనిలో నిమగ్నమయాడు ఏం బావా నా మాట వినలేదా లేక విననట్టు నటిస్తున్నావా 'సుమిత్ర మాటలకి తల పంచుకుని పని చేసుకుంటూనే అన్నాడు ఆదిత్య 50 వేలు కట్నం యిస్తే సరే సుమిత్రా" ఎంటి జోకా కాదు నిజంగానే అంటున్నా

నువ్వెంత ప్రాక్టికల్‌గా ఆలోచించే దానివో దానికి రెండింతలు ప్రాక్టికల్‌గా ఆలోచిస్తాను నేను యిపుడు నువ్విచ్చే యాభైవేలతో నేను రిటైరయి పోయేదాకా అంటే యింకా ముప్పయేళ్ళపాటు సం కి కనీసం నలభైవేలు చొప్పున నువు కనీసం ఇరవై ఏళ్ళపాటు అనుబవిస్తావు

ఇంత మానవత్వం లేకుండా ఆలోచిస్తావనుకో లేదు బావా

సుమిత్ర మాటలకి కొంచెం గట్టిగా అన్నాడు ఆదిత్య

సుమిత్రా నీకు మానవత్వం గురించి మాట్లాడే హక్కు ఏమాత్రం లేదు చిన్నప్పట్నించీ పెంచి పెద్ద చేసిన తల్లినే నువు మొగుడు నీసొంతం అవగానే, ఆవిడ కొడుకుదగ్గర ఉండకూడదు అనీ, తోడ-బుట్టిన చెల్లెళ్ళ బాద్యత ఉండగూడదని, కోరుకునే నీకేమాత్రం మానవత్వం ఉంది? పోతే కట్నం గురించి అంటావా అవును చిన్నప్పట్నించీ నేను కట్నానికి వ్యతిరేకినే ఆడపిల్లలకి పెళ్ళిళ్ళెంత ముఖ్యమో, మగవాళ్ళకి ఉద్యోగాలంత ముఖ్యం మీరు మీ పెళ్ళి అవటానికి కట్నాలరూపేణా డబ్బు యిస్తే మేము మెరిట్ ఉండి కూడ లంచాల రూపేణా ఉద్యోగాలు కొనుక్కోవాల్సొస్తోంది ఈ కట్నాల పెరుగుదలకి పరోక్షంగా కారణం మీరే లంచం తీసుకుని వచ్చిన మొగుణ్ని ఏస్త్రీ ఆదరించని రోజున తప్పకుండా కట్నాలు తగ్గి పోతాయి నువు ఒక ఆశయాన్ని ఆదర్శంగా పెట్టుకుని అలాగే మెలగాలని ప్రయత్నిస్తున్నావు మంచిదే కానీ ఆ ఆశయసాధన కోసం మానవత్వాన్నే విస్మరిస్తున్నావ్ ఎన్ని చట్టాలు చే ఎన్ని మార్పులు జరిగినా, ధనానికి ప్రాధాన్యతకీ మాత్రమే విలువనిస్తూ ఉంటె మీ సమస్యలూ ఎన్నివేల సంవత్సరాలయినా తరవుగాక తరవు గంబీరమైన స్వరంతో చెప్పి వెళ్ళిపోతూ ఏదో గుర్తొచ్చిన వాడిలా వెనక్కి తిరిగి మళ్ళీ అన్నాడు ఆదిత్య అయినా నేను నీకు కాబట్టి యాభైవేలు కట్నం అని అన్నానే కాని మరేపిల్లనయినా సరే కట్నం లేకుండా చేసుకోటానికి నేను సిద్ధం చెప్పి వెళ్ళి పోయాడు ఆదిత్య

మౌనంగా బయటికి నడిచింది సుమిత్ర

వారం తిరక్కుండానే సుమిత్రా వెడ్స్ ప్రభాకర్ అని వెడ్డింగ్ కార్డ్ అందుకున్నాడు ఆదిత్య □

డి వై ఎన్. ఖర్గపూర్

★ ప్రేమపేరు చెప్పి ముద్దులడిగి పెళ్లి పేరు చెప్పి ఒళ్ళు దోచుకునే వారి నేమనాలి?

● వాళ్ల నెందుకు అనడం- వాళ్ళు తెలివైన వాళ్ళు అన్నీ అయ్యాక పెళ్లెందుకనుకోవడంలో తప్పేముంది?!

★ ప్రేమ ఎంత మధురం! ప్రియురాలు అంత కఠినం అన్నారొక కవి రచయిత్రిగా మీరేమంటారు?

● నా కిలాంటి 'కవితోహలు' లేవు ప్రేమ గురించి ఆడదానికి ప్రేమ బాధ్యత మగవాడికి ప్రేమ- సరదా

జి బి జి ఎస్ మండపేట

★ అసాధ్యమని తెలిసీ మనసు అటువైపే పరుగెడుతుందెందుకు?

● సాధ్యపడకపోతుందా- అన్న అత్యాశ అలా పరుగులు పెట్టిస్తుంది!

★ మనసుకి ఊరట కల్గేలాగా మనిషికి ఆత్మీయత ఎలా లభిస్తుంది?

● మనసు- కోతి ఆశలు పెంచడం దానికి కల్లు పోయడమే అంచేత- ఆశలకు హద్దులు పెట్టుకోవడం- ఎదుటి వారిని సతాయించక పోవడం వల్ల- మనకి- ఊరటా ఆత్మీయతా కూడా లభిస్తాయి

★ నా నిస్సహాయత నాకే అసహ్యం వేస్తుంది దీనికి పరిష్కారం చెప్పండి ప్లీజ్?

● అనవసరంగా అంత డిప్రెషన్‌తో బాధ పడటం- మానసిక రోగలక్షణం తక్షణం మీ కుటుంబ డాక్టరుని సంప్రదించడం- ఆయన సలహా ప్రకారం మానసిక వైద్యుని సలహా తీసుకోవడం- అవసరం మానసిక వైద్యానికి వెళ్లడానికి మొహమాట పడనక్కరలేదు ఈ రోజులలోని జీవితపు ఒత్తిళ్ళు నూటికి తొంబయి మందిని- అటే ప్రయాణం కట్టిస్తున్నాయనడం- అతిశయోక్తి కాదు

కె వి ఎన్. ఎమ్ సికింద్రాబాదు

★ మగవాడు సాధారణంగా తప్పు అంచనా వేయడు మీరిది ఎందుకు ఒప్పుకోరు?



● ఒప్పుకోక పోవడం ఏమిటి మూర్తిగారూ మగవాడి అభిప్రాయం (స్వంత!)ఎప్పుడూ తప్పుకాదు!!

ఎల్ ఎమ్ ఆర్ కోటబొమ్మాళి

★ ఆడది మనసు యిచ్చి మరువ లేదంటారు కాని మనసిచ్చి మరిచిన ఆడదాన్ని మీరు ఏమంటారు?

● దూరదర్శి!

★ ప్రేమని డబ్బుతో చూసిన ఆడదాన్ని మీరే మంటారు?

● కట్నం కోసం అర్రులు సాచే అబ్బాయిని మీరేమంటారు?!

పి వి వి ఎస్ ఆర్ గ్వాలియర్

★ విద్యారంగంలో సెక్సు ఎడ్యుకేషన్ ఎంత వరకూ అవసరం?

● తల్లి తండ్రులు తమ బాధ్యతగా యీ విషయం తెలియ చెప్పక పోయినప్పుడు – తప్పదు కదా

ఎస్ వి వడ్లమూడి

★ ఒక మనిషి గొప్పవాడు కావాలన్నా, దుర్మార్గుడు కావాలన్నా పరిస్థితుల ప్రభావమో ఒక మనిషి ప్రోత్సాహమో వుంటుంది మరి మీకు?

● ఏం? స్వంతంగా ఎవరూ ప్రయోజకులవరనా మీ అభిప్రాయం?!

★ మగవారు అన్నీ తెలిసీ ఏమీ తెలియనట్లు నటిస్తారని నా అభిప్రాయం

● కాని వారి ముఖమే వారి నటనను ప్రతిబింబిస్తుందని తెలియదంటారా?!

ఎస్ వి ఆర్ జువారినగర్, గోవా

★ కట్నం లేనిదే పెళ్లి కాదు అనే సమస్యే మీ అమ్మాయి వరకు వస్తే ఏమి చేస్తారు?

● థాంగ్గాడ్! నా పిల్ల లెవరూ 'పెళ్లే పరమావధి'గా పెరగ లేదు నేనలా పెంచలేదు చదువుకోవాలి స్వంతంగా తమ కాళ్ల పై తాము నిలబడగల శక్తి సంపాదించు కోవాలి యిష్టం అయితే - ఇష్టమైన వ్యక్తి - అభిరుచులు ఆదర్శాలు, విలువలు- కలిసిన వ్యక్తి ఎదురైనప్పుడే పెళ్లాడాలి పెళ్లి కేం తొందర? ఆడపిల్లని 'ఎవడికో ఒకడికి' అంటకట్టాలన్న ఆత్రుత దేనికి తల్లి తండ్రులకి?

టి జె ఆర్ విజయవాడ

★ శాంతికి గుర్తు పావురం మరి అశాంతికి ఏమై వుంటుంది?

● గబ్బిలాన్ని పెట్టుకోండి! రాత్రి రెపరెప లాడడమే గాని పగటి వెల్గు చూడలేని జీవి కదా!

మధు, అంబుసోలి

★ ఆడదానికి అందం తెచ్చి పెట్టేది తాళిబొట్టా? నుదుటి బొట్టా?

● రెండూ కాదు ఆమె వ్యక్తిత్వం- ఆమెకి అందం

బాలాజీ, ఖర్గపూరు

★ ప్రపంచంలో ధనంతో కొనలేనిది విలువైనది ఏమిటి?

● బుద్ధి డిగ్రీలు కొనవచ్చునేమో గాని బుద్ధి కొనలేం స్వతహాగా వుండాలి

★ జయుడుబాషీ గారి న్యూడిల్లీ లేఖ చదువుతారా?

● చదువుతాను


★ మీరెప్పుడైనా ఖర్గపూరు వచ్చారా?

● ఆ, నా ప్రియ స్నేహితురాలు, మంచి రచయిత్రి శ్యామలారాణి కోసం-

పి ఎస్ ఆర్ చేబ్రోలు

★ కె రాగారూ, యండమూరి తులసి దళంలో క్షుద్ర శక్తుల గురించి సగం, సైన్సు గురించి సగం రాస్తారు అవి ఉన్నవీ లేనివీ చెప్పరు- అసలవి ఉన్నాయని మీరు నమ్ముతారా?

● నేను అలాంటి నవలలు చదవను-మనస్సు మొద్దుబారి పోతుందని నాభయం మంచికీ చెడుకీ మనిషి పట్ల స్పందించ వలసిన మనస్సు కఠినమై పోయి - మనిషిని హీనంగా చూడడం నేను సహించలేను అంచేత అలాంటి శక్తులు వున్నవీ, లేనివీ - పరిశోధన' చేయడం అనే ప్రసక్తే లేదు అసలు నా బుర్ర పరిశోధనంటే భయపడుతోంది మధ్య! వస్తున్న పరిశోధనాత్మక నవలా సాహిత్యం లాంటిది చూస్తుంటే! □




విజయ్ మిక్సీ
55 నిమిషాలు నిర్విరామంగా
పనిచేయుగలదు.
ఉచితం!
"ప్రతీ విజయ్ మిక్సీతో ఒక విజయ్ స్విచ్ ఐరన్ ఉచితం."
ఈ అవకాశం
కొద్ది రోజులు మాత్రమే
Vijay Mixie
Vijay - a friend of your family
JAISONS AMA 687

ఫాల్గుణి డైరీ

మానం కాపాడే లాగూలు!


కెనడా అంటారియోకు చెందిన హెరి బయిన్ అనే వో తాళాన్ని తయారు చేసి దాన్ని గురించి ఆశ్చర్యకరంగా ప్రకటన చేశాడట ఆ తాళం స్త్రీలు తమ మానం కాపాడుకోడానికి వుపయోగిస్తుందని కాళ్ళకు గానీ తొడలకు గానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా లోపల వేసుకునే లాగూ వలె వుంటుందని యీ చిన్ని తాళం లాగూ వేసుకుంటే చివరికి కీచకుడు వంటి వాడు కూడా ఏమ్కూరు మనలేడని వుద్ఘాటించాడటాతడు దాంతో తాళం లాగూలు ఎగబడి కొనేసుకుంటున్నారటా వూరి స్త్రీలు!

హత్యా! ఆత్మహత్యా!

పెదనకు చెందిన నాగలక్ష్మి మాదవి అనే 22 ఏళ్ళ ఆమెకు, గుడ్లవల్లేరుకు చెందిన ఆలమూరి వెంకట కనకదుర్గా ఆంజనేయ వరప్రసాదు అనే అతనికి పోయినేడు వివాహం జరిగిందట మాదవి న్యాయ శాస్త్రం (లా) చదువుతూ వివాహం వల్ల ఆపేసిందట ఈమె మొన్న ఏప్రియల్ ఆరో తేదీన అనుమానాస్పద మైన స్థితిలో మరణించిందట లెట్రిను కడిగే యాసిడ్ త్రాగి ఆత్మహత్య చేసుకుందని ఆమె భర్తా, అత్తమామలూ ప్రకటించారట ఆమెను కట్నం కోసం అత్తమామలు, భర్తా కాల్చుకు తినేవారనీ, వారే తన కూతుర్ని హత్య చేసి వుంటారనీ ఆమెను కన్న తండ్రి అన్నాడట

లిమ్కాలో విషం!

తెనాలికి చెందిన లియో క్లబ్ సెక్రటరీ 27 ఏళ్ళ రమేష్ అనే ఆయన లిమ్కాలో విషం కలిపి తానింత త్రాగి తన భార్య 25 ఏళ్ళ రమాదేవి కొంచెం, తన



ప్రియురాలు 27 ఏళ్ళ ఇందిరకు కొంచెం యిచ్చాడట దీనివల్ల ఆ ముగ్గురూ చనిపోయారట ఈ హాతుకాని క్కారణం పోలీసులు విచారిస్తున్నారట

నటి మంజుల సెక్రటరీ ఆత్మహత్య!

నటి మంజుల (తమిళనటి) నట జీవితానికి స్వస్తి చెప్పి లాస్ ఏంజలిస్‌లో వో హోటలు నడుపుతోందట ఆ హోటలులో పని చేసే మంజుల సెక్రటరీ శాంతకుమార్ అనే అతను ఇటీవల వురిపోసుకుని అక్కడ చనిపోయాడట ఇది హత్యా ఆత్మహత్యా అని అనుమానించి విసు గొచ్చి ఆత్మహత్యే అనేసుకున్నారట పోలీసులు

మృగరాజు ఇంద్రియ నిగ్రహం!

సింహ నిగ్రహాన్ని గురించి గిర్ వన్యమృగ సంరక్షణ శాఖకు చెందిన డెప్యూటీ కన్సర్వేటర్ రాజ్ పౌరా అనే ఆయన వెల్లడించారట ఆడసింహానికి కాన్పయిన తరువాత ఆ గర్భానికి కారణ మయిన మగసింహం ఓ మూడు సంవత్సరాలు ఆ ఆడసింహాన్ని కామంతో చూడదట ఇంద్రియ నిగ్రహంతో ఠీవిగా సంచరించి, పుట్టిన సంతానానికి సింహఠీవి, వేట వగైరా నేర్పుతుందట – అహో

ఆదివారం మాత్ర!

లక్నోలోని మేధావులలో కొందరు గర్భనిరోదక మాత్ర నోదాన్ని కనుగొని, రూపొందించారట ఈ మాత్ర వారాని కోటి వేసుకుంటే అలా వేసుకున్నన్నాళ్ళూ కడుపు రానే రాదట ఆదివారం మాత్రగా దీన్ని వారు వర్ణించి, ప్రతి ఆదివారం ఒకటి వేసుకుంటే వారమంతా ఆ స్త్రీలు గర్భనిరోధక శక్తిని కలిగి వుంటారని వక్కాణించారట!

పిడుగు పడి ఒకవ్యక్తి మృతి

ఏప్రిల్ 27 వ తేదీ పడిన వానలోని వో పిడుగు పాటుకు ఏలూరుకు చెందిన 50 ఏళ్ళ చిన సిద్దయ్య అనే అతను చనిపోయాడట ఈ జంఝూ మారుతం వో పావు గంట సేపు తన ప్రతాపాన్ని చూపిందట

కరెంటు షాకు తగిలి మృతి!

చెప్పులు కొనుక్కోవాలన్న ఆశతో విజయవాడకు చెందిన 12 ఏళ్ళ శ్రీనివాసరావు అనే కుర్రాడు ఎగ్జిబిషనులోని వో స్టాలులో రోజుకు నాలుగు రూపాయల కూలీతో పనికి చేరి రెండ్రోజులు పని చేసి, మూడో రోజున పనికి వచ్చి చూసుకోకుండా వో కరెంటు తీగను ముట్టుకుని, షాకు తగలి, చనిపోయాట్ట అతను పట్టుకున్న చోట ఆ మెయిన్ తీగకు ఇన్సులేషను లేకుండా వున్నదట –

నిమిషానికో ఇల్లు!

ఆంధ్రప్రదేశ్‌లో మార్చి నెల 30 రోజులలో బీదాబిక్కీల కోసం 38,800 ఇళ్ళు కట్టిందట మన ప్రభుత్వం ఈ యిళ్ళకు 25 కోట్ల రూపాయలు ఖర్చయినదట ఒక నెలలో అన్ని యిళ్ళు అనగా నిముషానికో యిల్లు తయారైనట్టు తత్సంబంధ శాఖ వారు ప్రకటించారట

లెక్కల ప్రొఫెసర్‌గా 15 ఏళ్ల బాలిక!

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో 15 ఏళ్ల రూత్ లారెన్స్ అనే అమ్మాయి మాథమాటిక్స్ (లెక్కలు) ప్రొఫెసరుగా నియమింపబడినది ఈమె తన 10 వ ఏట డిగ్రీ పరీక్షను వ్రాసి, ఆక్స్‌ఫర్డ్ స్కాలర్‌షిప్ సహాయంతో రిసర్చి చేసి వో రెండేళ్ళలో పి హెచ్ డి తీసుకుని ప్రపంచ మేధావులనే ఆశ్చర్యంలో ముంచేసిందట అలనాడు 1717లో అదే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో కోలిన్‌మెక్ లారెన్స్ అనే ఆమె తన 15 వ ఏట లెక్కల ప్రొఫెసరుగా పని చేసిందట ఇపుడీ రూత్ లారెన్స్ తన మేధస్సులో ఆమెను మించిపోయిందట

వైర్లు లేని టెలిఫోను!


వైర్లూ వగైరాలు లేకుండా జేబులో ఇమిడే టైపు టెలిఫోనును పశ్చిమ జర్మనీ రూపొందించిందట ఈ ఫోను 22 నంబర్లను జ్ఞాపకం పెట్టుకుంటుందట 50 మీటర్ల దూరం వరకూ దీనిని తీసుకు వెళ్ళవచ్చునట

అమెరికాలో పిచ్చుక గూళ్ల పోటీలు!

కాలిఫోర్నియాకు చెందిన శాండియాగో బీచిలో ఏటా ఇసుకతో పిచిక గూళ్ళు కట్టడం పోటీలు



నిర్వహిస్తారట ఈ ఏడు యీ పోటీలో పాల్గొనడానికి సుమారు 500 మంది తయారయితే ఆ పోటీలు చూడ్డానికి 20 వేల మంది తమ తమ మెడలు సారించారట □



"కాంచనసీత"లో శరత్‌బాబు, జయసుధ

"తాయారమ్మ – తాండవ కృష్ణ"తో పెండ్లి పరీక్షలు

కాబోయే అల్లుడి (అర్జున్) తెలివి తేటలకు ఒక పరీక్ష పెట్టాడు సుబేదార్ సుబ్బయ్యలింగం (పద్మనాభం) ఆయన రెండవ కూతురు గుండమ్మ (బేబీ సీత) కూడా తండ్రికి తోడయింది తను వలచిన ప్రియుడు ఈ పరీక్షలో నెగ్గగలడో – లేదో అని వాసంతి (రజని) కంగారు పడుతోంది పరీక్ష ప్రారంభమైంది

మొదటి ప్రశ్న సృష్టిలో ఉద్భవించిన అన్ని ప్రాణులూ తింటాయి కానీ మనుషులు మాత్రమే చేయగలిగిన పని మిగతా ప్రాణులు చేయలేని పని ఏమి? ప్రశ్నించాడు సుబేదార్

వంట అని జవాబిచ్చాడు తాండవకృష్ణ

కరెక్ట్ భర్తను భార్య వదలకుండా ప్రేమించాలి అంటే ఆ భర్తకు ఏం తెలిసి ఉండాలి?

ఆమె మనసు గ్రహించి మసలు కోవడం

నో తప్పు బాగా ఆలోచించి చెప్పు

తాండవ కృష్ణ ఆలోచిస్తూ వాసంతి వంక క్రీగంట చూశాడు ఆమె సైగద్వారా ఏదో చెప్పింది వెంటనే వంట అన్నాడు

కరెక్ట్! ఎంత చక్కగా చెప్పాడు! అంచేత నువ్వు

సినిమా

విశేషాలు

పెళ్ళి కాక మునుపే వంట నేర్చుకోవాలి."

ఇంతలో గుండమ్మ అందుకుని, "భార్యాభర్తలు ఎలా కాపురం చెయ్యాలో ఒక్క మాటలో చెప్పండి చూద్దాం," అంది.

"చిలకా గోరింకల్లా", అన్నాడు తాండవకృష్ణ.

సుబేదార్ ఉలిక్కి పడి, "పొరపాటు, బాబూ! మీరు మనుషులుగా పుట్టి పక్షుల్లా బ్రతకడం చాలా తప్పు", అన్నాడు.

తాండవకృష్ణ తడేమని "ఐయాం సారీ. మీ వంట భాషలో చెప్పాలంటే, భార్యా భర్తలు ఇడ్లీ సాంబార్లా, ఉప్మా పెసరట్లా," అన్నాడు.

"కరెక్ట్! వెరీ వెరీ కరెక్ట్!" అని మురిసి పోయాడు సుబేదార్.

దైవ భక్తి పరాయణురాలైన తాయారమ్మ (షావుకారు జానకి)కి, దేముడే లేడనే ఆమె మనుమడు తాండవ కృష్ణకు గల భేదాభిప్రాయమే నాందిగా కొమ్మినేని శ్రీనివాస్ దర్శకత్వంలో పోలా రామయ్య శెట్టి సమర్పించే లోకేశ్వరి ఆర్ట్ క్రియేషన్స్ వారి నవరస భరితమైన చిత్రానికి పోలా శ్రీనివాసులు నిర్మాత మే 22న విడుదల

ఎ మోహనగాంధి దర్శకత్వంలో మహాలక్ష్మి పిక్చర్స్ కంబైన్స్ తొలి చిత్రం

"అర్థబలం అంగబలం బుద్ధి బలాలలో ఏది ఒక జటిలమైన సమస్యా పరిష్కారానికి తోడ్పడుతుందన్న ఇతివృత్తం బుద్ధి బలానికి ప్రతీకగా రాధిక భుజ బలానికి ప్రతిరూపంగా అర్జున్ అర్థబలానికి ప్రతిబింబంగా రఘువరన్ నటిస్తున్నారు శరణ్య అనే కొత్త నటిని నాయికగా పరిచయం చేస్తున్నాం అన్నారు నంగునూరు శ్రీనివాసరావు ఈయన నిర్మాణ సారథ్యంలో ఆర్ మహాలక్ష్మిరావు నిర్మిస్తున్న చిత్రంలో రాళ్ళపల్లి చలపతిరావు మదన్ అశోకకుమార్ ఇతర నటవర్గం ఆకెళ్ళ కథ పరుచూరి సోదరుల మాటలు చక్రవర్తి సంగీతం ప్రసాద్‌బాబు ఛాయ సురేష్ – సాయికృష్ణ సంయుక్త దర్శకత్వం రాధాకృష్ణ నిర్వహణతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించే ఎ మోహనగాంధి మే మూడవ వారంలో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు

విశ్వనాథ నాయకుడు"లో



జయప్రద, కృష్ణ



చిత్ర పరిశ్రమ సంక్షోభంలో వున్నందు వల్ల నా పారితోషికం పది రూపాయలు తగ్గించుకుంటున్నాను!

చిత్రీకరణ ముగిసిన "త్రిమూర్తులు"

ఒక సమగ్ర జీవితం కాక కొంత మంది జీవితాలలోని కొన్ని భాగాలు తీసుకోబడ్డాయి ఆ పరిధిలోనే మానవ జీవితాన్ని ఒక్కో కోణం నుంచి పరిశీలించి, విభిన్న దృక్పథాలకు చెందిన మనః ప్రవృత్తులకు, బ్రతుకులోని ఒడుదుడుకులకు అద్దం పట్టి చూపబడిందీ చిత్రంలో ఒక్క ముక్కలో చెప్పాలంటే, అరుదుగా వచ్చే సూపర్ హిట్ చిత్రాలలో ఇదొకటి జూన్ రెండవ వారంలో నవయుగ ద్వారా విడుదలవుతుంది, అన్నారు టి సుబ్బరామిరెడ్డి ఈయన సమర్పణలో పి శశిభూషణ్ నిర్మించిన త్రిమూర్తులు చిత్రంలో వెంకటేశ్, అర్జున్ రాజేంద్రప్రసాద్, శోభన, కుష్బూ, అశ్విని, సుమిత్ర, కె విజయ, మమత, అనిత, రావు గోపాలరావు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, సుధాకర్, బాలాజీ, నూతన్‌ప్రసాద్, రాంజీ, వీరభద్రరావు, రాళ్లపల్లి, కె కె శర్మ, శుభ్ అనుపమ్‌ఖేర్ ప్రభృత నటవర్గం పరుచూరి సోదరుల రచన, బప్పీలవారి సంగీతం గోపాలరెడ్డి చాయ, భాస్కరరాజు శిల్పం, శేషు నృత్యాలు విజయన్ సాహసాలు, 'గీతా ప్రచారం, ఆర్ పద్మనాభన్ ప్రొడక్షన్‌తో కె మురళీమోహనరావు దర్శకుడు

బాలకృష్ణ కొత్త చిత్రాలు–నాయికలు


కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో చలసాని గోపి నిర్మించే చిత్రంలో రాధ నాయిక

ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మాత డి వి ఎస్ రాజు జూన్‌లో ప్రారంభించే చిత్రంలో విజయశాంతి నాయిక


కె మురళీ మోహనరావు దర్శకత్వంలో చిట్టూరి సత్యనారాయణ నిర్మించే చిత్రంలో రజని నాయిక

బి గోపాల్ దర్శకత్వం వహించే రామకృష్ణా సినీ స్టూడియోస్ చిత్రంలో భానుప్రియ నాయిక

ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో రాజీవ ప్రొడక్షన్స్ అధినేత కె సి రెడ్డి డిసెంబరులో మొదలెట్టే చిత్రంలో భానుప్రియ నాయిక



యువ చిత్ర ఆరవ చిత్రంలో వెంకటేశ్, భానుప్రియ



''మన్మథ లీల - కామరాజు గోల''లో రాజేంద్ర ప్రసాద్, మంజు

వెంకటేశ్‌తో కోడి రామకృష్ణ దర్శకత్వంలో కె. మురారి చిత్రం

చక్కని కథ, చక్కని కథనంతో సంగీత సాహిత్యాలు పెనవేసుకుని ఉంటాయి గనుకే యువచిత్ర వారి చిత్రాల పట్ల ప్రేక్షకులకు మక్కువ ఎక్కువ అందుకు సాక్ష్యం గోరింటాకు, సీతామాలక్ష్మి, త్రిశూలం, సీతారామ కల్యాణం" చిత్రాలు కె మురారి నిర్మిస్తున్న కొత్త చిత్రంలో వెంకటేశ్, భానుప్రియ నాయకానాయికలు. మోహన్‌బాబు ఒక విశిష్టమైన విలన్ పాత్రను నిర్వహిస్తున్నారు గొల్లపూడి, రమాప్రభతో పాటు రెండవ కథానాయికగా ఒక నవ నటిని పరిచయం చేస్తున్నట్లు నిర్మాత తెలియజేశారు సత్యమూర్తి కథ, మాటలు రాశారు కె వి మహదేవన్ స్వరకల్పనలో ఆత్రేయ, వేటూరి, సీతారామశాస్త్రి గీతాలు రాశారు నందమూరి మోహన్‌కృష్ణ ఛాయ, తాతా సురేష్ కూర్పుతో ఈ ప్రతిష్ఠాత్మకమైన చిత్రాన్ని సమర్పించే కె నరసింహనాయుడు "మే, జూన్, జులై నెలల్లో జరిగే మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు. కోడి రామకృష్ణ దర్శకుడు.



"దేవీ వ్రతం"లో బేబి కల్పన, కె. ఆర్. విజయ

తులసీరాంతో బాలయ్య దర్శకత్వంలో "అల్లరి పాండవులు"

సూపర్ హిట్ అయిన 'నంబ ఊరు నల్ల ఊరు' అనే చిత్రం మాతృక కోనసీమలోని సెన్‌నేటిపల్లి గ్రామంలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 18 వరకు పాటలతో సహా మొత్తం షూటింగ పూర్తి చేశాం. అన్నారు ఎం బాలయ్య ఈయన దర్శకత్వంలో శ్రీ రవిశంకర్ ప్రొడక్షన్స్ అధినేతలు వల్లూరిపల్లి శ్రీరామమూర్తి, పి శంకర్ నిర్మించే పై చిత్రంలో తులసీరాం సరసన అశ్విని నాయిక, నారాయణరావు, ప్రసాద్‌బాబు, మిక్కిలినేని, మల్లికార్జునరావు వంకాయల, బ్రహ్మజీ, నాగేశ్వరరావు, శ్యాంబాబు, సుమిత్రతో పాటు ఎం బాలయ్య హీరో తండ్రి అయిన రిటైర్డ్ మిలిటరీ ఆఫీసర్‌గా నటించారు అప్పలాచార్య మాటలు, రాజ్ కోటి స్వరకల్పనలో జాలాది, సీతారామశాస్త్రి గీతాలు రాశారు ఎం వి ఆర్ మణి ఛాయ, కె ఎల్ ధర్ శిల్పం, ఎస్ పి ఎస్ వీరప్ప కూర్పు , ఎ నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, అప్పారావు సాహసాలు, శివశంకర్ నృత్యాలతో రవికుమార్ నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. (74వపేజీ చూడండి)

"ముద్దాయి"లో శరత్‌బాబు, విజయశాంతి



"యుగకర్తలు"లో మేనక, సాయికుమార్









అభినేత్రి భానుప్రియ సమాధానాలు

ఆర్. వీరయ్య, ఆదవాని

ప్ర పాఠకుల ప్రశ్నలకు మీరు వెంటనే జవాబులు రాస్తారా, యోచించి రాస్తుంటారా?

జ : మీ ప్రశ్నకు మాత్రం వెంటనే జవాబు రాస్తున్నాను.

ఆర్. మల్లారెడ్డి, హైదరాబాద్

ప్ర మీ నటన అన్నా, భరతనాట్యం అన్నా మాకు చాలా ఇష్టం ఎందువలన అంటారు?

జ : మీది కళాహృదయం గనుకేమో?

ఒన్. ఖైరున్నీసా, కర్నూలు

ప్ర ప్రేమించి పెండ్లి చేసుకున్న తరువాత భర్త మతాన్నే భార్య అనుసరించాలి అంటారు భార్య మతాన్ని భర్త ఎందుకు అనుసరించడు అక్కా?

జ : అలా అనుసరించిన వారు కూడా ఉన్నారని విన్నానే.

ఎస్. లక్ష్మి, విజయవాడ

ప్ర సినిమాల వలన యువతీ యువకులు చెడిపోతున్నారంటారు మరి, సినిమాలు చూడకుండానే చెడిపోయే యువతీ యువకుల మాటేమిటి?

జ : వాళ్ళు చక్కని సినిమాలు చూస్తే బాగుపడతారేమో!

జి. లక్ష్మీదేవి, ధర్మవరం

ప్ర : రాజకీయాలలో స్త్రీల ప్రవేశం ఎంత వరకు సమంజసం?

జ : ఎందరో మహిళలు ప్రముఖ పాత్రలు వహించారు కదా?

సుధారాణి, సికింద్రాబాద్

ప్ర నాకు త్వరలో పెళ్ళి జరుగబోతోంది అసలు పెళ్ళంటే ఏమిటండీ?

జ : పెళ్ళయ్యాక కూడా మీకీ సందేహం వస్తుందేమో! మీ వివాహానికి ముందుగా నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను. స్వీకరించండి.

అబ్దుల్ శుకూర్, కడప

ప్ర . మానవుని వల్ల కాని కార్యమేమిటి?

జ : మానవుడుగా బతకడం.

హెచ్. ఎస్. సోమనాథ్, నూజివీడు

ప్ర స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు ఇప్పుడు స్వర్గంలో ఏం చేస్తుంటారు?

జ ప్రస్తుత దేశ పరిస్థితులకు పశ్చాత్తాపపడుతూంటారేమో.

ఎస్కె. శేషగిరి, అవనిగడ్డ

ప్ర భగవంతుడు మనిషిని సృష్టించాడు మరి, మనిషి ఏం సృష్టించాడు?

జ : సమస్యలను.

ఎస్ ఎం. లోకేశ్వరి, బొబ్బిలి

ప్ర పెళ్ళికి ముందు కుమారి పెళ్ళయ్యాక శ్రీమతి బిడ్డలు కన్నాక ?

జ మాతృశ్రీ

టి. సుజిత్‌కుమార్, కర్నూలు

ప్ర మానవుని అతి క్రూరమైన వాంఛ ఏమిటి?

జ . మరొకరి కన్నీరు, స్వేదం, రక్తం చూసి ఆనందించడం.

కె. వి. జయరాం, ఇచ్ఛాపురం

ప్ర దాస్యం నుంచి విముక్తి పొందినా మన భారతదేశం దారిద్ర్యం నుంచి విముక్తి పొందలేదేమండీ?

జ . దాస్యం నుంచి విముక్తి పొందినట్లు మీకు కనిపిస్తూందా? మీరెంత సహృదయులండీ?

ఎల్. ఎస్. సుదర్శన్, జడ్చెర్ల

ప్ర నేను మీ అభిమానిని ఈ విషయాన్ని ఇతరులకు తెలియజేయడ మెలా?

జ · ధన్యవాదాలు. అభిమానం ఉంటే చాలు. దానిని ప్రదర్శించ వలసిన అవసరం లేదు.

కొత్తా రాజారాం, బందరు

ప్ర వరకట్నం బదులు బహుమానం అని పుచ్చుకోవచ్చుగా?

జ : అప్పుడది మానం లేని బహుమానం అవుతుంది.

ఆర్. గోవింద శెట్టి, ప్రొద్దుటూరు

ప్ర రెండు కళ్ళు నడుమ ముక్కు లేక పోతే ఏం?

జ . అప్పుడు కళ్ళజోడు ధరించడ మెలా?

కుమారి శోభ, రాయచూరు

ప్ర మిమ్మల్ని త్రిలోక సుందరి అంటాను మీకేమైనా అభ్యంతరమా! మీరు అంగీకరిస్తారా?

జ : మిగతా రెండు లోకాలను చూడకుండా చెప్తే, ఎలా అంగీకరించ గలను? □


(ఈ వారం ఉత్తమ ప్రశ్నగా ఏదీ ఎంపిక కాలేదు –సం)

"చైతన్య రథం"లో షావుకారు జానకి, శరత్‌బాబు, భానుచందర్



అభిమాన తారలపై అభిప్రాయం

తెలుగు చిత్ర వినీలాకాశంలో పవిత్రమైన సితార లా వెలిగిపోతున్న భానుప్రియ నా అభిమాన తార అని చెప్పుకొనుటకు గర్వపడుచున్నాను. 'అమెరికా అల్లుడు' కోసం "అన్వేషణ" చేసి 'అనాదిగా ఆడదాని గొప్పతనాన్ని చాటి, ప్రతిభావంతుడైన భర్తను పొందిన భానుప్రియకు




నా వందనములు.

తన నయన ద్వయంతో ప్రేక్షకులను సమ్మోహితులని చేయగల ప్రతిభ గల నటీమణి భానుప్రియ.


హిందీ చిత్రరంగములోనికి వెళ్ళినను తెలుగు అభిమానుల్ని మరువకుండా ప్రేక్షకుల గుండెల్లో చెరిగిపోని, మరపురాని మధురమైన స్థానాన్ని ఆక్రమించాలని నా కోరిక.

-టి. శ్రీనివాసరావు, పొన్నూరు

* *

ఎద లోతులను మెల్లగా స్పృశించి, ఏవో సుందర లోకాలకు పయనింపజేసి, మరేవో కమనీయ దృశ్యాలను వీక్షింపజేసి, ఇంకేవో మృదు మధుర రసమయ రాగ తరంగాలను పలికించి మరువ లేని, మరచిపోని, మరపురాని తీయని అనుభూతిగా మిగిలే సుహాసిని నవ్వు బాలభానుని నులి వెచ్చని కిరణాల వేడికి పరవశిస్తూ, చిరుగాలుల తాకిడికి నర్తిస్తున్న గులాబీ పువ్వు.

ఆమె హాసం తీయ తేనియల వాన. అభిమానించే హృదయంలో మధురమైన భావన. తీయదనం, కమ్మదనం ఆమె అధరాలకు హారతి. అమాయకత్వం, నిష్కల్మషం ఆమె హాసం నుండి ప్రసరించే కిరణ




కుసుమాలు.

సహజత్వం ఏ మాత్రం లోపించకుండా ఎంతటి క్లిష్ట భావాన్నయినా తన ముఖ కవళికలలో చక్కగా ప్రస్ఫుటీకరించి, పాత్రకు నిండుదనం న్యాయం చేకూర్చే సహజ నటి ఆమె నటనకు ప్రతిరూపం ఆమె!

ఆమె నటన తెలుగు తెరకు ఓ చక్కని అలంకారం, ఆమె రూపం ప్రేక్షక హృదయాలలో సదా చిరంజీవం, నేను ఆరాధకుడిని, ఆమె నవ్వుకు, ఆమె నటనకు ఆమె రూపానికి. నేను అభిలాషిని ఆమె విజయానికి, ఆమె కీర్తి శిఖరానికి.



-యం. డి. సర్దార్‌పాష, పుల్లూరు (ఖమ్మం)

* * *

తొలి చిత్రమైన 'విక్రమ్'తోనే అగ్రనటుల స్థాయిలోకి చేరి ప్రఖ్యాతి గడించిన యువనటుడు, కళా జగత్తుకి రాజు. అందాల నెలరాజు. అతడే నాగార్జున.

అనతి కాలంలోనే అభిమానులు పెరిగారు. సంఘాలు స్థాపించబడ్డాయి. ఆయనని అభిమానించిన వేలాది అభిమానులలో నేనూ ఒకడిని అని చెప్పుటకు గర్వంగా ఉంది. నాకు నాగార్జున అంటే చాలా ఇష్టం. అతను నటించిన చిత్రాలన్ని ఇంతవరకు చూశాను. తొలి చిత్రం నుండి నేటి 'కలెక్టర్‌గారి అబ్బాయి' వరకు వెరైటీ గల పాత్రలని పోషించారు.

"మజ్ను" చిత్రంలో ప్రేమికుడిగా ఆయన నటన చూసిన వారు ఎవరైనా సరే నాగార్జున ఎలాంటి





పాత్రలనైనా అవలీలగా మెప్పించగలడు అని చెప్పగలరు. 'సంకీర్తన'లో ఆయన పాత్ర మరిచిపోలేనిది. వైవిధ్యం గల పాత్ర పోషించిన తీరు 'అరణ్యకాండ'లో ఆయనకి దక్కింది. 'కలెక్టర్‌గారి అబ్బాయి'లో ఆయనని చూస్తుంటే ఒక మెట్టు పైకెక్కారనిపిస్తుంది. తండ్రిలా ఎవర్‌గ్రీన్ హీరో అయి అటు పాత తరాన్ని ఈ కొత్త తరాన్ని రేపటి తరంలో మరిపింపగలిగే పాత్రలు పోషించి నూరేళ్ళు వర్ధిల్లాలని అభిలషిస్తూ....!

-ఎం. రమేష్, విజయనగరం

* * *

నేటి చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న డేరింగ్, డాషింగ్, డయనమిక్ హీరో చిరంజీవిగారు నా అభిమాన నటుడు అని చెప్పుకోవడానికి నేనెంతో గర్వపడుతున్నాను. ఇటు క్లాస్ హీరోగాను, అటు మాస్ హీరోగాను వెలుగొందుతూ కోట్లాది సినీ ప్రేక్షకాభిమానుల హృదయాలను దోచుకున్న చిరంజీవిగార్కి అందం, ఆకర్షణే కాకుండా ఏ పాత్రనైనా అవలీలగా మెప్పించగల ప్రతిభ కూడా వుంది. ముఖ్యంగా ఫైట్సులో ఆయన చూపించే స్పీడు, డాన్సులలో వెరయిటీ స్టెప్స్ నన్ను బాగా ఆకర్షించాయి. ఆనాటి 'పున్నమినాగు' నుండి ఈనాటి 'ఆరాధన' వరకు ఆయన నటించిన ప్రతి చిత్రం వదలకుండా చూశానంటే యిందులో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు. అన్ని రకాల పాత్రలు ధరించి, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించగల చిరంజీవిగారు నటించిన చిత్రాలలో ఏదో ఒక ప్రత్యేకత, ఆకర్షణా వుంటాయి




"ఛాలెంజ్, అభిలాష, విజేత, ఖైదీ, రాక్షసుడు, దొంగ మొగుడు" వంటి హిట్ చిత్రాలు ఆయన నటనకు చక్కని తార్కాణాలు. నా అభిమాన హీరోకి నేనిచ్చే సలహా ఏమిటంటే, ఒకే రకమయిన చిత్రాలలో కాకుండా విభిన్నమయిన చిత్రాలలో విభిన్న పాత్రలు ధరించాలని, మంచి వైవిధ్యమున్న పాత్రలను ఎన్నుకుని వాటికి జీవం పోయాలని.

-వంకల సూర్యకుమార్, కరాస, విశాఖపట్నం

* * *


"సోగ్గాడు"గా వనితల హృదయాలలో ముద్ర వేసి "బంధం"లా ముడివేసి ఆ "ఇల్లాలు" జీవితంలో "జీవనజ్యోతి" వెలిగించి "శ్రీవారు"గా "సంసారం-సంతానం" సాగించి, "రఘురాముడు"గా ఏకపత్నీ వ్రతుడై, "మహారాజు"గా భోగభాగ్యాలను అనుభవించి "డాక్టర్ బాబు"గా ప్రజలకు కూడా సేవ చేసి "దేవాలయం"లో "పున్నమి చంద్రుడు"గా వెలుగొందుతూ, "ఉమ్మడి మొగుడు"గా ప్రణయం సాగించి, "కోడె త్రాచు"లా అన్యాయాలను అరికట్టి అభిమానుల మనస్సుల్లో "అభిమన్యుడు"గా నిలిచిననా అభిమాన అందాల ఉత్తమ నటుడు




శోభన్‌బాబు.

ఈ "సక్కనోడు"కి నేను చెప్పేదేమిటంటే "ఇల్లాలు-ప్రియురాలు" అనే ఇద్దరు హీరోయిన్స్‌తో నటించకుండా ఒక్కరితోనే నటించాలని నా అభ్యర్థన


-బి. విజయరాధిక, అల్లూరు (నెల్లూరు)



విజయవాడలో జరిగిన "శ్రుతిలయలు" అభినందన సభలో దర్శకులు కె. విశ్వనాథ్, షణ్ముఖ శ్రీనివాస్, పూర్ణా అధినేత కామరాజు ఎస్ కె మూవీస్ గీతా సుబ్బారావుగార్లని చిత్రంలో చూడవచ్చు

(ఫొటో ఎం ఎ మోహనరావు)

నా అభిమాన నటి క్వీన్‌స్టార్ విజయశాంతి 1983 జనవరి 1న విడుదలైన పెళ్ళిచూపులు చిత్రం చూసి నేను ఆమె అభిమానిగా మారాను కిలాడి కృష్ణ తో





తెలుగు వెండి తెరకు పరిచయమై నేటి 'సాహస సామ్రాట్' వరకు ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి పేరు ప్రఖ్యాతులు గడించింది. ముఖ్యంగా ప్రతిఘటన, వందేమాతరం, నేటి భారతం, అరుణకిరణం, దేశంలో దొంగలు పడ్డారు, రేపటి పౌరులు, దేవాలయం'లాంటి సందేశాత్మక చిత్రాలు ఆమెకెంతో ఖ్యాతిని తెచ్చి పెట్టాయి. ఎన్నో ఉత్తమ నటి అవార్డులు అందుకున్న విజయశాంతి యింకా ఎన్నో గొప్ప పాత్రలలో నటించి ప్రతి సంవత్సరం ఉత్తమ నటి అవార్డు ఆమే గెలుచుకోవాలని నా ఆకాంక్ష. ఆమె త్వరలో ఒక చిత్రానికి దర్శకత్వం కూడా వహించబోతున్నారు. ఈ చిత్రంతో ఆమె గొప్ప దర్శకురాలిగా కూడా పేరు తెచ్చుకోవాలని నా ఆశ.


-ఏ బి వి ఎస్ రమేశ్


కొత్తపల్లి (చిత్తూరు)

★ ★ ★

డైనమిక్ హీరో చిరంజీవి నటించిన శుభలేఖ చిత్రము చూసి వారి అభిమానిని అయ్యాను చిరంజీవిగారు నటనలో చూపే శ్రద్ధ డాన్స్‌లో చూపే చురుకుతనము ఫైట్స్‌లో చూపే ఆ స్పీడు మరియు వారి చిరునవ్వు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది అందువలన చిరంజీవిగారు అంటే నాకు చాలా ఇష్టం మరియు చిరంజీవిగారు అంటే నాకు చెప్పలేని అంత అభిమానం కూడా.

చిరంజీవి గారికి ముఖ్య సూచన:– చిరంజీవి గారు ఈ మధ్య కథాబలంలేని చిత్రాలలో నటించడము మా లాంటి అభిమానులకు నిరాశ కలిగిస్తున్నది. నటుడు చిరకాలం ప్రేక్షకుల హృదయంలో నిలవాలంటే కథ బలం, కరుణారసం, ఫామిలీ సెంటిమెంట్ ప్రేమకథ, యాక్షన్ థ్రిల్, సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలలో నే నటించాలి. అలాంటి







చిత్రాలలోనే నటించాలని మా కోరిక మరియు మా మనవి. డైలాగ్ డెలివరి యందు ఇంకా బాగుగా ఈజ్ కనుపించాలి. 100వ చిత్రం కె విశ్వనాథ్ దర్శకత్వంలో ఒక సంగీత నృత్య ప్రధాన చిత్రం కావాలన్నదే మా కోరిక మరియు మా ఆకాంక్ష

వసంత సి కాంప్ కర్నూలు

★ ★ ★

నా అభిమాన నటి శ్రీదేవి పూవు పుట్టగానే పరిమళిస్తుందన్న సూక్తి శ్రీదేవి విషయంలో చాలా వరకు నిజమయినదని చెప్పవచ్చును ఎందుకంటే ఆమె తన బాల్యం నుండి బాల భారతం పంతులమ్మ తాతా- మనవడు మొదలగు





చిత్రాలలో నటించడమే కాక, ప్రశంసలు కూడా పొందింది. "పదహారేళ్ళ వయస్సు"లో అమాయకమైన కన్యగా, "దేవత"లో అక్క శ్రేయస్సుకోరే చెల్లిగా, "ప్రేమాభిషేకం"లో భగ్న ప్రేమికురాలుగా, "కంచుకాగడా"లో విప్లవ వనితగా ఇలా ఒకదాని కొకటి వైవిధ్యం ఉన్న పాత్రలను నటించడమే కాక ప్రేక్షకలోకంచేత "శభాష్" అనిపించుకుందంటే దానిలో ఆశ్చర్యపడవలసిన విషయం లేదు. ఆమె ప్రతీ చిత్రంలో ఆలోచించి మరీ నటిస్తారని తెలుస్తుంది. కాని, ఈ మధ్య శ్రీదేవి హిందీ చిత్రాలలో ఎక్కువ నటించడం వలన తెలుగులో అతి తక్కువగా నటిస్తున్నారని నాకు బాధగా ఉంది అంతేకాక ఆమె నటనకే ప్రాధాన్యం ఇచ్చి దుస్తుల విషయంలోను అలంకరణ విషయంలోను ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని నా అభిప్రాయం

–మలిరెడ్డి రామవకుమారి

నర్సీపట్నం ☐

ముకుందరావు అంటే నాకే కాదు నాలాంటి మెంటాలిటీ వున్న చాలా మందికి భయం అతను కనిపించగానే 'ఏదో పనుంది' అనో, 'ఒక గంట ముందు రావల్సిందయ్యా హాయిగా కబుర్లు చెప్పుకునే వాళ్ళం' అనో చెప్పి తప్పించుకుంటూంటాను నా మటుకు నేను

ఇంతకీ అతనంటే ఎందుకు అంత భయం అతనేమన్నా ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటా, ఎల్ ఐ సి ఏజెంటా అనుకోవచ్చు కానీ అదేం కాదు అతను కలెక్టరాఫీసులో సెక్షన్ ఆఫీసర్ కాస్త హోదా వున్నవాడే

అతనికి 'అప్పు' అడిగే టెక్నిక్ తెలుసు

ఎంత యివ్వకూడదని బిగుసుకుని కూర్చున్నా మన దగ్గర్నుంచి ఎంతో అంత పట్టుకుపోయి తీరతాడు అది అతని గ్రేట్‌నెస్. మన వీక్‌నెస్ అనుకోవాలి అంతే

అబ్బాయికి వేలు నలిగిందనో– అమ్మాయిని స్కూల్లో చేర్పాలనో– భార్యని హాస్పిటల్‌కు తీసుకెళ్ళాలనో – ఏదో ఒకటి

నేత్రోపదేశం

ఆ అడగడంలో కూడా ఒక మాడ్యులేషన్ ఆకాశవాణిలో కాజ్యువల్ డ్రామా ఆర్టిస్టేమో మరీ గొప్పగా అడిగేస్తాడు బేస్ వాయిస్‌లో ఆ సమయంలో చుట్టుప్రక్కల ఎవరైనా ఉన్నారేమో చూసుకోవాలి ఒకవేళ చూసినట్లయితే మనం అప్పివ్వక పోతే రాతిగుండె గల వాళ్ళక్రింద జమకట్టేస్తారు మనల్ని వీడెంత కఠినాత్ముడో అవసరానికి సహాయపడని వీడిదేం మానవత్వం? అనుకున్నా అనుకుంటారు అటువంటి పరిస్థితుల్ని తప్పించుకోవడానికైనా మనం అతగాడికి అప్పివ్వాలి యాభై, వందా పుచ్చుకున్నాడు ఇదివరలో చాలాసార్లు అడగ్గా, అడగ్గా ఏ ఆరుమాసాలకో, సంవత్సరానికో ఇవ్వడం – ఇచ్చేశాడు క్రితం సారి మాత్రం ఓ మూడొందలు పట్టుకెళ్ళి సంవత్సరన్నర చేశాడు దాంతో నాకు విసిగెత్తిపోయింది ఈ సారి అడిగితే ఇచ్చేది లేదు అని ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నాను


ఆ రోజు ఆదివారం –

కాస్త పనుండి ఆఫీసుకు వెళ్ళక తప్పింది కాదు పని చూసుకుని బయటపడబోతుండగా ఎదురయ్యాడు ముకుందరావు

'మీ గురించే – అన్నాడు


గుండెను గుండ్రాయితో కొట్టినట్టయింది

'చచ్చానురా దేవుడా' అని మనసులో అనుకుని నేను ఆదివారం ఆఫీసులో వుంటానని మీకెలా తెలుసు' అని మాత్రం బయటకు అన్నాను



మంత్రవాది మహేశ్వర్

గడుసులోకం —బాబు



'నిన్న సాయంకాలం నేనొచ్చేటప్పటికి వెళ్ళిపోయారు మీరు శంకరం కనిపించి చెప్పాడు రేపు ఆఫీసుకు వస్తున్నారని

'ఏమిటి విశేషాలు అడిగాను

ఏముంది ఇంటికి చుట్టాలొచ్చారు కాస్త ఇబ్బందిగా వుంది అఫ్‌కోర్స్ నెలాఖరు మీ దగ్గర వుండదని తెలుసనుకోండి కానీ నిన్ననే ఎరియర్స్ ఏవో వచ్చాయట కదా అందుకని " అక్కడితో ఆగాడు

'ఓరి దొంగపీనుగా ఆ విషయం నీకెలా తెల్సింది ఆ(శంకరంగాడే చెప్పి వుండాలి వాడినడిగితే వాడేదో కూస్తే ఆ ఇన్‌ఫర్మేషన్ తో నా ప్రాణాల్ని తోడేయటానికి వెదవ ముఖం వేసుకుని వచ్చావా --' అనకుండా - అనుకుని నసిగాను

కానీ అతగాడదేం పట్టించుకున్నట్టు లేదు గొంతు సవరించుకోకుండానే- నా పరువు మీ చేతుల్లో వుందన్నాడు మీరు తప్ప మరో దారి లేదన్నాడు జీతం రాగానే చెల్లించేస్తాను అని ఆశ కూడా పెట్టాడు అక్కడితో ఆగకుండా 'వడ్డీకైనా సంపాదించి పెట్టమన్నాడు కన్నీటిబొట్లు రాల్చకపోయినా రెండు చేతులూ పట్టుకున్నాడు

ఇంక తప్పేట్టు లేదని జేబులోంచి తీసి అయిదొందలూ ఇచ్చాను

★ ★ ★ ★ ★

గంటలు రోజులయినట్టు, రోజులు మాసాలయ్యాయి అలా ఆరు మాసాలు దొర్లిపోయాయి

ముకుందరావు మూడు నాలుగు సార్లు కనిపించాడు గానీ డబ్బు సంగతి ఎత్తలేదు

నేనే ఆ విషయం ఎత్తుదామంటే రెండుసార్లు ఎవరెవరో క్రొత్తవాళ్ళున్నారు వాళ్ళముందు ఎత్తితే బావుండదని ఊరుకున్నాను

సీతోపదేశం

ఇంక సహనం చచ్చిపోయింది

ఆ రోజు ఉదయమే అతనింటికి బయలుదేరాను

ఇంటికి ఓ పెద్ద తాళం కప్ప ఊరికెళ్ళినట్టు ప్రక్కవాటాలో వాళ్ళు చెప్పారు

చేసేది లేక ఇంటికొచ్చేశాను

'ఎవరికి బడితే వాళ్ళకి డబ్బు అప్పులివ్వడం, వాళ్ళ చుట్టూ తిరగడం' బార్యామణి చివాట్ల వర్షం కురిపించింది

నోరు విప్పలేక పోయాను

ఈ విషయమే మర్నాడు సీతాపతి దగ్గర ఎత్తాను దానికి అతను గట్టిగా నవ్వాడు 'అతగాడింక ఇచ్చినట్టే' అన్నాడు మరేం చేయాలి అని అడిగాను

అతను ఒక సూచన నా చెవిన పడేశాడు

దానిని యథాతథంగా ఫాలో అయి పోయాను

అంతే -

మరుసటి నెల జీతం తీసుకోగానే ముకుందరావు ఇంటికి పరిగెత్తుకొచ్చాడు

మళ్ళీ పాత అప్పు తీర్చకుండానే కొత్త అప్పు చేయడానికి వచ్చాడా అని ముందు కాస్త బయపడ్డాను

కానీ, అదేం కాదు

'ఇదిగో మీరిచ్చిన డబ్బు అయిదొందలు సారీ ఈసారి చాలా ఆలస్యమై పోయింది' అంటూ దానికి ఒక కారణాన్ని తగిలించాడు

మొత్తానికి ఏదైతేనేం తీసుకున్న డబ్బు ఇచ్చేశాడు

సీతాపతి నాకు శ్రీకృష్ణ బగవానుడిలా కనిపించాడు అతని ఉపదేశం ఏమిటని కదా అసలా రోజు ఏం జరిగిందంటే-

చూడు మిష్టర్ నీ దగ్గర అయిదొందలు తీసుకున్నాడు ముకుందం ప్రతిసారి కంటే పెద్ద మొత్తం ఆలస్యమైనా, మధ్యలో నీకు కనిపించినా అతను ఆ ప్రసక్తి ఎత్తకపోవడం చూస్తే నీకు ఎగనామం పెడ్తే సూచనలు కనిపిస్తున్నాయి అయితే నేను నార్త్‌లో వుండగా ఇటువంటి వాళ్ళకోసం ప్రయోగించిన ట్రిక్ నీకు చెప్తాను ముకుందం ఆఫీసులో పరువుగల వ్యక్తి అందుకే తన ఆఫీసులో ఎవరిదగ్గరా అప్పుచేయడు నీ పరిచయం, అడగలేని మనస్తత్వం తెలిసి నిన్ను పట్టుకున్నాడు వారానికొక కార్డు చొప్పున ఇలా వ్రాసి పోస్ట్ చెయ్యి మూడో కార్డు చేరక ముందే మీ ఇంటిముందు డబ్బుతో నిలబడతాడు ముకుందం అంటూ మోడల్ కార్డును ముందుంచాడు

డియర్

మీరు నా దగ్గర అప్పుగా తీసుకుని మాసాలు దాటి పోయింది దారుణమైన ఆర్థిక పరమైన ఇబ్బందిలో వున్నారని సహాయపడ్డాను అన్నమాట ప్రకారం మీరే ఇచ్చేస్తారని ఎదురు చూశాను

ఇబ్బంది కలిగించరని ఆశిస్తాను


ఇట్లు

అది కార్డు కావటం చేత, వ్రాత స్పష్టంగా వుండటం చేత, రంగుల్లో వ్రాయించటం చేత, తెలుగులోనే కావటం చేత ముకుందరావు అదోలా ఫీలయి వుంటాడని తీసుకున్న అప్పు తిరిగి ఇచ్చేయడం వల్ల తెలిసింది

కాదు

ఆరునెలలుగా అప్పుడప్పుడూ కనిపిస్తున్నా 'అప్పు' ప్రసక్తే ఎత్తకపోవడంతో మరీ అర్థమైంది

అనుబవంతో సీతాపతి చెప్పిన మాటలు నాకు కర్తవ్యాన్ని బోదించాయి మనసులోనే ఆ మహానుబావుడికి కృతజ్ఞతలు చెప్పుకున్నాను □



తను ఇచ్చే సలహా డాక్టరూ పాటిస్తారు!

డాక్టరు వృత్తి చాలా కష్టమైనది తరచు అర్జంటు కేసులు వస్తాయి. రోగులని చూస్తూ
అనేక గంటలసేపు పని చేయవలసి వస్తుంది రాత్రనక, పగలనక రోగులు వస్తూనే
ఉంటారు కాదనకుండా వాళ్ళని చూడాలి చెప్పలేనంత అలసట వస్తుంది.

అందుకే నేను హార్లిక్స్ మీదే ఆధారపడతాను.


హార్లిక్స్, పోషక శక్తినిచ్చే పదార్థాలు గల రుచికరమైన, ఉత్సాహాన్నిచ్చే పానీయం.
రోజంతా పనిచేసి అలసిపోయిన తరువాత హార్లిక్స్ త్రాగితే ఆ అలసటంతా పోతుంది.
అందుకే నేను రోజుకి రెండు సార్లు హార్లిక్స్ త్రాగమని ఎప్పుడు సలహా యిస్తాను.

నాకు బాగా తెలుసు. నేనుకూడా త్రాగుతాను.



ప్రపంచ మంతటా డాక్టర్లు నమ్మినది.

మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం, పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముతున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?



మంచి పుష్టికరమైనది

సీరియల్

ప్రత్యూష పవనాలు

డా. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ప్రకాశరావు గారు బాత్‌రూములో స్నానం చేస్తున్నారు మాలతి కాఫీ తీసుకొచ్చి మారుతీరావుగారికిచ్చి, 'మావయ్యా! ఆ విషయం మీరు నాన్నతో మాట్లాడండి కాకపోతే, మీ అబ్బాయి మామూలు మనిషి కావడానికి బదులు మరింత అధ్వాన్న స్థితికి దిగజారి పోతే దానికి నేనే కారణం అనే ఆలోచన మీ కెప్పుడూ రాకూడదు అంది నేల చూపులు చూస్తూ

కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టి లేచి ఆమె దగ్గరకు వచ్చి కుడి చెయ్యి ఎత్తి ఆమె తల నిమురుతూ, అటువంటి పరిస్థితి రాదనే అనుకుందాము ఒక వేళ అటువంటి ఘోరమే జరిగితే అది విధిలీల తప్ప మరొకటి కాదు ఒక వేళ అటువంటి పరిస్థితే వస్తే నీకు, నీకు పుట్టబోయే పిల్లలకి కూడా ఏలోటూ రాకుండా నేను కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తాను అన్నారు

థాంక్యూ మావయ్యా! అదిగో! నాన్న వస్తున్నారు మీరు మాట్లాడండి అంటూ తడితువ్వాలు చుట్టుకుని బాత్‌రూములో నుంచి బయటికి వస్తున్న తండ్రిని చూసి గబగబా లోపలికి వెళ్ళి పోయింది మాలతి

ప్రకాశరావు గారు డ్రెస్ చేసుకొచ్చాక ఒరేయ్, ప్రకాశం! ఈ కాగితాలు జాగ్రత్తగా పెట్టరా అంటూ బ్రీఫ్ కేసులో నుంచి తీసిన కాగితాలు ప్రకాశరావుగారి చేతిలో పెట్టారు మారుతీరావుగారు

ఏమిట్రా? అంటూ తెరిచి చూసిన ప్రకాశరావుగారు తెల్లబోయారు

మారుతీ! ఇదేం పనిరా నీకు మతి పోయిందా? గాభరాగా అన్నారు

నాకేం మతి పోలేదురా అనవసరంగా గాభరా పడి నువ్విప్పుడు మతి పోగొట్టుకోకు ఒరేయ్ ప్రకాశం! ఊరికే నేను నీకేం దానం చెయ్యడం లేదు అయామ్ ఎ బిజినెస్ మేన్ ఇందుకు ప్రతిగా నీ కూతుర్ని నా యింటి కోడలుగా చెయ్యమని వేడుకుంటున్నాను'

ఒరేయ్ ఒరేయ్ నేను విన్నది నిజమేనా? లేక, కలా? సంతోషం ఆపుకోలేక పోతున్నారు ప్రకాశరావుగారు

ప్రకాశరావుగారి భుజమ్మీద గట్టిగా గిచ్చారు మారుతీ రావుగారు

అబ్బా! ఏమిట్రా ఇది ? బాధగా భుజం రాసుకున్నారు ప్రకాశరావుగారు

ఆ! నువ్వు నిద్రలో లేవుగా అంటే కలకాదు నిజం అన్నమాట తాపీగా అన్నారు

'ఒరేయ్! తల్లి లేని పిల్ల! నా బిడ్డ పెళ్ళి ఎలా చేస్తానో, ఎటువంటి ఇంటికి వెళ్ళి ఏం బాధలు పడుతుందో నని అనుక్షణం కుమిలి పోతున్నా నీ మాటలు పన్నీటి జల్లులో తడిసి నప్పటి ఆనందాన్ని కలిగిస్తున్నాయిరా నీ ఋణం నే నెప్పటికీ తీర్చుకో లేనురా నా బిడ్డని కడుపులో దాచుకుంటానని నీ అంతట నువ్వే అంటూంటే కాదనేంత మూర్ఖుడినేవిట్రా? నా కిప్పుడు ఎంత సంతోషంగా ఉందో తెలుసునట్రా? ఒరేయ్ మారుతీ! నేను చచ్చి నా కూతురి కడుపున పుట్టి, మనవడినై నీ ఋణం తీర్చు కుంటానురా

"ఒరేయ్ ప్రకాశం! అంత పెద్ద పెద్ద మాటలు వద్దురా ముందు అమ్మాయికీవిషయం చెప్పి ఆమె ఇష్ట మేమిటో కనుక్కో ' ప్రకాశరావుగారిని మధ్యలో నే ఆపేశారు మారుతీరావు గారు

ఒరేయ్! అది నాకూతురురా నా బిడ్డ నా మాటకి ఎప్పుడూ ఎదురు చెప్పదు

అవుననుకో జ్ఞానం తెలిసిన పిల్ల తనకీ ఇష్టాయిష్టాలుంటాయి కదా! ఒకసారి అడిగి అవుననిపించేసుకుంటే మంచిది కదా! ఉండు నేనే అడుగు తాను అంటూ అమ్మాయ్ మాలతీ! ఇలారామ్మా ఒకసారి పిలిచారు మారుతీరావుగారు

పైట భుజాల చుట్టూ కప్పుకుని మెల్లగా అడుగులో అడుగేసుకుంటూ తల దించుకుని గుమ్మందగ్గర నిలబడింది మాలతి

అమ్మా మాలతీ! నువ్వు ఇందాకట్నుంచీ మేము అనుకొన్న మాటలన్నీ వినే ఉంటావు నీ ఉద్దేశ్యం ఏమిటో చెప్పే " మారుతీ రావు గారి మాటలు పూర్తి కాక ముందే నాన్న చెప్పారుగా మావయ్యా నాన్న ఇష్టమే నా ఇష్టం' అంది మెల్లగా

ఒరేయ్! నేనిందాకే చెప్పాను కదరా అది నాకూతురు నా మాట ఎప్పుడూ ఏదీ కాదనదు ప్రకాశరావు గారు గర్వంగా అంటూంటే మారుతీరావుగారు తండ్రీ కూతుళ్ళిద్దరినీ మార్చి మార్చి చూస్తూ నవ్వారు

తన తండ్రి ముఖంలో ఆ సంతోషం, గర్వం చూడడం కోసమే ముందుగా ఆవిషయం తనతో చెప్పి తన అంగీకారం తీసుకోవడం జరిగిందని మాట మాత్రంగా కూడా తండ్రికి తెలియ నివ్వలేదని గ్రహించింది, మాలతి, మారుతీరావు గారి ముఖంలో దోబూచు లాడుతున్న తృప్తితో కూడిన చిరునవ్వుని చూసి

ఆ భావన కలగ్గానే ఆయన మీద ఉన్న గౌరవం మరింత ఇనుమడించింది

మిత్రుడిగా తన తండ్రి పట్ల ఆయనకి ఉన్న అభిమానానికి ఆమె కళ్ళు చమర్చాయి

తన మాట జవదాటదని కూతురి మీద ఎంత నమ్మకం నాన్నకి కానీ, తను? కనీసం మాట మాత్రంగా నైనా నాన్నతో సంప్రదించి చెప్తానని అయినా అనలేక పోయింది! ఛ! ఎంత తెలివి తక్కువగా ప్రవర్తించింది తను?" తనని తానే మందలించుకుంది మాలతి

జరిగిన కథ – 9: మనోజ్ ఆత్మహత్యా ప్రయత్నంలో ఉన్నాడని, పెళ్ళి గురించి నచ్చ చెప్పమని అడగడానికి సావిత్రి, రామకృష్ణలు మాలతీదేవి దగ్గరికి వస్తారు వాళ్ళ రాక వల్ల ప్రఫుల్లకు తాను మాలతీదేవి కూతురిని కానని తెలుస్తుంది ప్రఫుల్ల దుఃఖానికి కారణం తెలియక వత్సల ప్రత్యూష ఆందోళన పడతారు ప్రహ్లాద్ ఆ విషయం తెలియ జేసే కొసెట్ వాళ్ళకు ఇస్తాడు మాలతి తండ్రి ప్రకాశరావును చాలా కాలం తర్వాత కలిసిన మారుతీరావు మాలతి అణకువకు ముచ్చట పడతాడు ఆమెను తన కోడలుగా చేసుకునే ఉద్దేశ్యం ప్రకటిస్తాడు

"నా తల్లి! నువ్వు చాలా అదృష్టవంతురాలివమ్మా గొప్పింటి కోడలివి కాబోతున్నావు నువ్వు వది కాలాల పాటు పిల్లా పాపలతో సుఖంగా ఉండాలనే తండ్రిగా నా ఏకైక కోరిక ఆ భగవంతుడు ఎదురైనా నేను కోరుకునే వరం అదొక్కటే" అంటూ ఉంటే ఆయన గొంతు గాద్గదికమైంది


అప్రయత్నంగానే ముందుకి వంగి తండ్రి పాదాలకి నమస్కరించింది మాలతి

కూతుర్ని లేవ నెత్తి అక్కున చేర్చుకుని ఫాలభాగాన చుంబించారు ప్రకాశరావుగారు

ఆ తండ్రీ కూతుళ్ళ మధ్య నున్న పరస్పర అనురాగాన్ని చూసిన మారుతీరావు గారి కళ్ళు చమర్చాయి

"నలుగురు పిల్లలుండీ తను అటువంటి అనురాగానికి దూరం అయ్యాడంటే ఏ జన్మలో ఎంత పాపం చేసుకున్నాడో అనుకుని దీర్ఘంగా నిట్టూర్పు విడిచారు

వచ్చిన పని పూర్తవడంతో గుంటూరు ప్రయాణ మయ్యారు మారుతీరావుగారు.



ప్రత్యూష పవనాలు

★ ★ ★ ★ ★ ★ ★

ఇంటి ముందు ఉన్న సన్నజాజి పందిరికింద పచ్చగడ్డిలో వెల్లకిలా పడుకుంది మాలతి

ఆమె చేతిలో ఉన్న ఉత్తరం గాలికి రెపరెప లాడుతోంది

మా కోడలు చిరంజీవి మాలతిని సౌభాగ్యవతిగా దీవించి వ్రాయునది అమ్మా మాలతీ! 'అయ్యో! మావయ్య అడగ్గానే ఒప్పేసుకున్నానే తీరా చేసి ఆయన గారి సుపుత్రుడు ఎలా ఉంటాడో' అని నువ్వు మనసులో నైనా అనుకోకపోవు నాకు తెలుసమ్మా అందుకే ఈ ఉత్తరంతో పాటు మావాడి ఫోటోని కూడా పంపుతున్నాను కలల్లో కనిపించేంతటి రాకుమారుడూ, నేటి తెలుగు నవలల్లో వర్ణింప బడేంతటి అందగాడూ కాక పోయినా అనాకారి మాత్రం కాదు బుద్ధులు వాళ్ళమ్మ వయినా పోలికలు చాలా వరకూ ఈ నాన్నవే ఫోటో చూడు నీకే తెలుస్తుంది ఒరేయ్అబ్బాయ్! నీకు పెళ్ళి కుదుర్చు కొచ్చాన్రా అంటే తాడెత్తున ఎగిరి పడ్డాడు నానాగందర గోళం చేసేశాడు నీ ఫోటో చూపించాక ఏదో మంత్రం వేసినట్లు సైలెంట్ అయి పోయాడు నీ ఫోటో లోకి చూస్తూ కూర్చుండి పోయాడు వాడి ముఖకవళికల్ని బట్టి వాడి మనసుని ఇట్టే చదవగలిగాను ఏం చదివానో నేనిప్పుడు రాయను ఎందుకంటే కొద్ది రోజుల్లో నువ్వే స్వయంగా తెలుసుకుంటావు కాబట్టి

అయినా ఏమీ ఎరుగనట్లు "ఏరా! సరిగా చూసి చెప్పు అమ్మాయి నచ్చలేదంటే బలవంతం ఏమీ లేదు బంగారపు బొమ్మలా ఉండే పిల్లకి సంబంధాలు రాకపోవు ఈ అమ్మాయి కోసం అబ్బాయిలు క్యూలో నిలబడి ఉన్నారు ఇంకా ఇంటర్నైనా పూర్తి కాని పిల్లకి అప్పుడే పెళ్ళేమిటని మా ప్రకాశమే తాత్సారం చేస్తున్నాడు ఆ పిల్ల పరాయి యింటికి పోవడం ఇష్టం లేక నేనే పట్టు బట్టి వాడిని ఒప్పించాను నీ ఇష్టం! నీకు నచ్చలేదంటే మరో సంబంధం చూసుకో మని రేపే వాడికి ఉత్తరం రాసేస్తాను' అన్నాను వాడి ముఖంలోకి చూస్తూ

సమాధానం చెప్పలేక తలెత్తి దీనంగా నామొహం లోకి చూశాడు వాడి అవస్థ చూసి, నాకు చాలా జాలేసిందనుకో వాడిని ఇంకా ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక బాగా ఆలోచించుకుని ఏవిషయం నాకు రేపు ప్రొద్దుట చెప్పు' అనేసి నా గదిలోకి వచ్చేశాను, నాలో నేనే నవ్వుకుంటూ

రాత్రంతా వాడు నిద్ర పోయి ఉండడని నాకు తెలుసు ఈ రోజు ఉదయం నేను నిద్రలేచే సరికి నా టేబులు మీద గాలికి రెపరెపలాడుతూ ఒక కాగితం కనిపించింది చెయ్యి చాపి అందుకుని చూశాను

'తొందరగా ముహూర్తం పెట్టే ఏర్పాటు చెయ్యండి అని రాసి ఉందా కాగితంలో

సంతకం లేకపోయినా అది వాడి చేతి రాత అని నాకు తెలుసు ముందు అంతలా ఎగిరిపడి తరువాత ఇష్టపడడం సిగ్గుగా అనిపించి ఎదురు పడి నాతో ఆ మాట చెప్పలేక అలా అక్షరాలని ఆశ్రయించాడన్న మాట నాలో నేనే నవ్వుకుని, ఇదిగో! నీకీ ఉత్తరం రాయడం మొదలు పెట్టాను కట్నాలు, లాంఛనాలు అంటూ తల్లీకూతుళ్ళు ఏదో గొణుగుతున్నారనుకో నేనవన్నీ సెటిల్ చేసేస్తాన్లే వాటి గురించి నువ్వు అట్టే ఆలోచించకు మీ వీలు చూసుకుని ముహూర్తం పెట్టించి పంపమని నాన్నకి చెప్పు ఈలోగా మా అమ్మాయికి కూడా ఏదో ఒక సంబంధం సెటిల్ చేసేస్తాను రెండు పెళ్ళిళ్ళూ ఒకేసారి జరిగిపోతాయి మీ నాన్న కంపెనీకి వెళ్ళి జాగ్రత్తగా పనులు చూసుకుంటున్నాడని తలుస్తాను తనకి రాయకుండా నీకు రాస్తున్నానని ఉడుక్కుంటూంటాడు వాడు నాకు తెలుసు ఉడుక్కోనీ ఇక ఉంటాను మీ క్షేమ సమాచారాలతో వెంటనే ఉత్తరం రాయి

ఆశీర్వచనములతో

ఇట్లు – నీ మావయ్య

ఎన్నిసార్లు చదివినా తనివితీరడం లేదు మాలతికి ఉత్తరం పక్కన పెట్టి ఛాతీ మీద బోర్లా పెట్టి ఉన్న ఫోటో అందుకుంది

కొద్దిగా కోలగా అనిపించే ముఖం, చిరునవ్వులు చిందిస్తున్నట్లు ఉన్న పెదవులు, చిలిపిగా నవ్వే కళ్ళు, అందమైన హెయిర్ స్టయిల్, ముఖమ్మీద పడుతున్న ముంగురులు, సన్నగా గీత గీసినట్లు ఉన్న మీసకట్టు, గడ్డం మధ్యలో చిన్న నొక్కు

అలా చూస్తున్న కొద్దీ మాలతి మనసు చిత్రంగా స్పందించసాగింది

అంతవరకూ పెళ్ళి ఊహే లేని ఆ కన్నె మనసులోకి తొలిసారిగా చొరబడి, ఆమె ఎద లోతుల్లో ప్రేమగా స్పృశిస్తున్నవాడు వేణుగోపాల్

ఆమె లేత బుగ్గలు రాగరంజితాలయ్యాయి

ఫోటోని ముందుకి జరిపి అతని పెదవులకి తన పెదవులు కలిపింది

జీవంలేని ఆ పెదవుల రూపంతో తృప్తి కలగనట్లు తీయగా మూల్గాయి ఆమె ఎర్రని పెదవులు

పెదవులు బిగించి కోపంగా చూస్తూ ఫోటో లో దాక్కుని ఫోజులు కొట్టడం కాదు కళ్ళ ఎదుటికి వస్తే అప్పుడు చెప్తాను నీ సంగతి అంటూ తర్జనితో బెదిరించింది

అతను బిక్క మొహం పెట్టి, దీనంగా చూస్తున్నట్లు అనిపించి ఫక్కున నవ్వేస్తూ నాటీబోయ్! సరదాకన్నాను ఆ ఫోజు మార్చేయమ్మా నిన్ను నా గుండెల్లో పెట్టి దాచుకుంటానే తప్ప అంతకు మించి మరేమైనా చెయ్యగల శక్తి నాకుందా? ఉహు! నేను నీ దాన్ని డియర్ ఏయ్! ఆ చూపేమిటి? అలా గిలిగింతలు పెడుతూంటే అబ్బ చచ్చేంత సిగ్గుగా ఉంది

'అమ్మా! ఏమిటలా చీకట్లో కూర్చున్నావ్? తండ్రి గొంతు విని ఊహాలోకాల నుంచి వాస్తవాని కొచ్చింది మాలతి

సంధ్య చీకట్లు ముసురుకున్నాయి

విచ్చిన సన్నజాజి పూలు రాలి మీద పడి తమ పరిమళాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ, కొంటెగా నవ్వుతున్నాయి కింద ఉన్న పచ్చగడ్డి గాలికి అలవోకగా కదులుతూ వీపు మీద, మెడ మీద గిలిగింతలు పెడుతోంది

గాలికి ఎగిరిన ఉత్తరం సన్నజాజి తీగల మధ్యలో చిక్కుతుంది తన పరధ్యానానికి సిగ్గు పడి, లేచి వోణీ సరి చేసుకుని ఉత్తరం, ఫోటో తీసుకుని లోపలికి నడిచింది మాలతి

★ ★ ★ ★

పెళ్ళిపీటల మీద వేణుగోపాల్ని చూసిన మాలతి గుండె జల్లుమంది ఫోటో లో చూసినప్పటి కంటే అందంగా ఉన్నాడు అనుకుంది


'భగవాన్! ఇతని బుద్ధిని ఉన్నతంగా తీర్చిదిద్దగల శక్తిని, ఓర్పునీ నాకు ప్రసాదించు" మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి ప్రార్థించింది మాలతి


పెళ్ళి పందిట్లో ఉన్న విషయం మరచిపోయి పెళ్ళికూతుర్ని గుడ్లప్పగిస్తి చూస్తున్న కొడుకుని మోచేత్తో పొడిచింది తల్లి

తన ఇష్టాలేవీ చెల్లకుండా భర్త కట్టుదిట్టం చెయ్యడంతో ఆమెకి మహాకోపంగా ఉంది

ఇరవై ఏళ్ళు దాటిదాటక ముందే – నూనూగు మీసాల పసివాడు అనిపించే తన కొడుకుని హస్తగతం చేసుకోబోతున్న మాలతి మీద ఆమెకి కోపం పెరిగి పోతోంది

ఏ మాయో, మంత్రమో ప్రయోగించి తన కొడుకుని ఆకట్టేసుకుంటోందేమోనని ఆమె భయం ఎందుకంటే అంతకు ముందు మాలతిని కళ్ళారా చూడకపోయినా, చూసిన తొలి క్షణంలోనే ఆమె పట్ల




ఉచితం
మీరు కొనుగోలు చేసే ప్రతి
ఆక్సో డ్రాయరుకు ఆక్సో బనియన్ ఉచితం!
రెండు ఆక్సో బనియన్లకు
ఒక ఆక్సో బనియన్ ఉచితం!!
OXO
BRIEFS & VESTS

ప్రత్యూష పవనాలు

ఎందుకలా ఆకర్షితుడవుతున్నాడో అనే అనుమానం ఆవిడని పట్టి పీడిస్తూండడం వల్ల

కూతురి పెళ్ళి చెయ్యడానికే గతిలేదు ఆ తండ్రికి ఇంక కట్నాలు కానుకలు ఏమిస్తాడు? ఏదో చిన్ననాటి స్నేహితుడు కదాని మా వారు ధయదల్చి కాస్త ఎర్రగా బుర్రగా ఉంది కదాని మా యింటికి తీసుకొచ్చి మరీ మా అబ్బాయితో పెళ్ళి జరిపించేస్తున్నారు, మా అమ్మాయి పెళ్ళితో పాటుగా బిడ్డల్ని కనగానే సరిపోయిందేమిటి? వాళ్ళ అచ్చటాముచ్చటా తీర్చాలి అదీ మనిషన్న వాడి లక్షణం' అంటూ దుర్గమ్మ అడిగిన వారికీ, అడగని వారికీ చెప్తూండడం చెవిన పడి మాలతి మనసు భగ్గుమంది

"ఒరే ప్రకాశం! ఎలానూ మా అమ్మాయి పెళ్ళికి నేను అన్ని ఏర్పాట్లు చేస్తున్నాను అలాగే మాలతి, వేణుల పెళ్ళి కూడా అదే పందిట్లో జరిపించేద్దాము నువ్వు వేరే ఏర్పాట్లు చెయ్యకు, అనవసరంగా తంటాలు పడి అమ్మాయి యింటనే పెళ్ళి జరగాలనేమీ నియమం లేదు అబ్బాయి ఇంట చేసినా తప్పేమి లేదు అంచేత రెండు పెళ్ళిళ్ళూ ఒకే పందిట్లో చేసేద్దాము నువ్వు ఇక్కడికి రావడానికి సంకోచిస్తే నేనే అక్కడికొచ్చి నీ యింటి ముంగిట్లో నా కూతురి పెళ్ళి జరిపించడానికి ఏమాత్రం సంకోచించను కాకపోతే మా బంధువులు, హితులు, స్నేహితులు ఈ ప్రాంతంలోనే ఎక్కువ మంది ఉన్నారు అందరూ అక్కడికి రావడం అయితే చాలా ఇబ్బంది నువ్వయితే కొద్ది మంది బలగంతో ఇక్కడికి రావడం కోసం పెద్దగా అవస్థ పడాల్సింది ఏమి ఉండదు' అన్న మిత్రుని అభ్యర్థన కాదనలేక తన తండ్రి ఇక్కడ పెళ్ళి జరిపించడానికి అంగీకరించిన సంగతి మాలతికి తెలియనిదేమీ కాదు

"మావయ్యగారు ఈ విషయం ఈవిడకి చెప్పకుండా ఉండి ఉండరు ఏమిటీ వాచాలత్వం నిజంగా అటువంటి పరిస్థితి అయినా ఇలా డప్పు పోయించి చెప్పుకోవలసిన అవసరం ఏముంది అని చిరాకు పడింది మాలతి

ఆమె మనసులోని అసహనం గమనించినట్లుగా మారుతీరావు గారు భార్యని లోపలికి పిలిచి 'దుర్గా! నోరు మూసుకుని కూర్చుని కొడుకు పెళ్ళి, కూతురి పెళ్ళి చూడదల్చుకుంటే పందిట్లోకి రా లేదా, నోరు మూసుకుని ఈ నాలుగ్గోడల మధ్య కూర్చుని ఉండు అంతే తప్ప బయటికి వచ్చి నీ ఇష్టం వచ్చినట్లు వాగావంటే పళ్ళు రాలగొడతాను ఇంత వరకూ నువ్వేం చేసినా సహించాను ఇక ముందు ఎంత మాత్రం సహించను అల్లుడు, కోడళ్ళ ముందు నీ మర్యాద నువ్వు దక్కించుకుంటే మంచిది ఇప్పుడు నీ ఇష్టం వచ్చినట్లు నువ్వు గంతులేసి ఆ తరువాత నన్నుకుని ప్రయోజనం లేదు గుర్తుంచుకో తీవ్రంగా హెచ్చరించి, బయటి నుంచి ఎవరో పిలవడంతో హడావిడిగా బయటికి వెళ్ళిపోయారు

దానితో దుర్గమ్మ నోరు తాత్కాలికంగా మూతపడింది

ఇటువంటి లంఖిణీ లాంటి అత్తగారితో ఎలా వేగడమా అని మాలతి మనసు మూగగా రోదించింది

పెళ్ళి తంతు ముగిసింది

కూతుర్ని భర్తతో అత్తవారింటికి సాగనంపారు మారుతీరావుగారు

కూతుర్నీ అల్లుణ్ణీ తన ఇంటికి తీసుకు వెళ్ళాలని ప్రకాశరావుగారు చేసిన ప్రయత్నాలని సాగనివ్వలేదు మారుతీరావుగారు

'ఒరేయ్ ప్రకాశం! మాలతి మా యింటి మహాలక్ష్మి రా పెళ్ళయి రెండు రోజులైనా గడవక ముందే ఎలా పంపించేస్తాననుకున్నావురా నాలుగు రోజులాగు కూతుర్నీ అల్లుణ్ణీ తీసి కెళ్ళి కొన్నాళ్ళుంచుకుని నీ ముచ్చట తీర్చుకుందువు గాని నీకు ఉండడానికి వీల్లేదంటావూ నువ్వు వెళ్ళిపో వాళ్ళను నేను తరువాత పంపిస్తాను అని స్పష్టంగా చెప్పేశారు

కూతురు ఒంటరిగా ఉన్న సమయం చూసి ఆ విషయం చెప్పి, జాగ్రత్తగా మసులుకోమని హెచ్చరికలు చేసి, అక్కున చేర్చుకుని కంట నీరు పెట్టుకుని, వెళ్ళలేక వెళ్ళలేక ఒంటరిగా హైదరాబాదు ప్రయాణమయ్యారు ప్రకాశరావుగారు

* * * *

మాలతి గుండె ఉద్వేగంతో అమిత స్పీడుగా కొట్టుకుంటోంది ఆమెకి ధైర్యం చెప్పడానికి ఆమెను అభిమానించే వ్యక్తులెవరూ లేరు

అత్తగారు తనని బద్ధ శత్రువులా భావిస్తోంది అని స్పష్టంగా తెలుస్తూనే ఉంది పెద్దాడపడుచు దగ్గర ఉంటే ఎలా ప్రవర్తించేదో గానీ, ఆమె అత్తవారింటికి వెళ్ళిపోయింది పెళ్ళికూతురు కనుక ఆట్టే ఏ విషయంలోనూ జోక్యం కలిగించుకోక పోవడం వల్ల ఆమె స్వభావం ఎటువంటిదో అర్థం చేసుకోడానికి అవకాశం కలుగలేదు

రెండవ ఆడపడుచు సుగుణ ఇంచుమించుగా తన ఈడుదే ఆమె కూడా ఇంటర్ చదువుతోందని మామయ్యగారు పరిచయం చేసినప్పుడు ఇద్దరూ సరదాగా కబుర్లు చెప్పుకోవచ్చుని, కలసిమెలసి కాలక్షేపం చెయ్యవచ్చుని తను ఎంతో ఆశ పడింది కానీ, సుగుణ సణుగుడులో, సాధించడంలో అచ్చం తల్లి పోలికలనే పుణికి పుచ్చుకుందని అనతికాలంలోనే అర్థమైంది మూడో అమ్మాయి సుశీల ఇంకా చిన్నది నైన్తు క్లాసు చదువుతోంది ఆ పిల్ల మనస్తత్వం ఏమిటో బొత్తిగా అర్థం కావడం లేదు ఒక్కొక్కసారి ఎంతో అభిమానంగా దగ్గర చేరి కబుర్లు చెప్తుంది అంతలోనే ఏదో పనున్నట్లు బయటికి పరుగెత్తి మళ్ళీ ఆ పూట అంతా తప్పించుకుని తిరుగుతుంది తల్లి, అక్క ఆమెని తన దగ్గరకి రాకుండా, తనతో మాట్లాడకుండా నిర్బంధిస్తున్నారని తెలుస్తూనే ఉంది

మామయ్య ఒక్కరే తనని అమితంగా అభిమానించే వ్యక్తి కానీ, ఆయన మగవారు, మామగారు ఈ సమయంలో ఆయన ఎదుట పడడానికే తనకి చెప్పలేనంత సిగ్గుగా ఉంది

ఇకపోతే, ఆయన చూపులకి అందగాడే కానీ, ఆయన మనస్సు ఎటువంటిదో, తన గురించి ఏమనుకుంటున్నారో బొత్తిగా అనూహ్యం

భుజమ్మీద చెయ్యి పడడంతో ఉలిక్కిపడింది మాలతి

పక్కగా తనని తాకుతూ నిలబడి ఉన్నారు భర్త భుజమ్మీద అతని చెయ్యి

ఆమె ఒళ్ళు నిలువెల్లా కంపించింది. ఏదో తెలియని తడబాటుతో గుండె అమిత వేగంతో కొట్టుకుంటూన్నట్లుంది ఆమెకే తెలుస్తోంది ఒళ్ళంతా చిరు చమటలు కమ్ముకున్నాయి

'మాలా! ఎంత సేపు ఇలా నిలబడతావు? కాళ్ళు నెప్పు లెట్టడం లేదూ? అంటున్న వేణు గొంతు మెత్తగా, మృదువుగా ఉంది

ఆ మృదుత్వం మాలతి మనసులోని ఉద్వేగాన్ని కాస్త ఉపశమింపజేసింది

ఇటువంటి శోభనం సీన్లు ఎన్నో సినిమాల్లో చూసింది నవలల్లో చదివి ఎంతో రమ్యంగా ఊహించుకుంది

హీరోహీరోయిన్లు డ్యూయిట్లు పాడుకోవడం, ఒకరి నొకరు పెనవేసుకుని ఒకరి చెవిలో ఒకరు గుసగుసలాడుకోవడం తనకి తెలుసు కానీ, అంతేకాదు ఇంకా ఆ తరువాత జరుగబోయేదేదో ఉంది ఇంకా ఏదో కావాలని ఏవేవో కొత్త అనుభవాల కోసం మనశ్శరీరాలు ఉవ్విళ్ళూరుతున్నాయి ఏమిటిది? నన్ను నేనే మరచిపోయేంత తన్మయత్వం కలుగుతోందేమిటి? నాకేదో అయిపోతోంది ఒక్కడుగు వెనక్కి వేసి గోడకి జార్లబడి కళ్ళు మూసుకుంది మాలతి

గుండె గొంతులో నుంచి పైకి ఎగదన్నుకొస్తున్న భావన

ఆమెను రెండు చేతుల మీద అవలీలగా, మల్లె చెండులా పైకెత్తి మంచమ్మీదకి చేర్చాడు వేణు

పైకి గాల్లోకి తేలిపోతూన్నట్లు అనిపించి కెవ్వున అరవబోయి బలవంతంగా ఆపుకుంది మాలతి

'ఏయ్, నిద్రపోతున్నావా?' భుజాలు పట్టి కుదపాడు వేణు

మూసుకుపోతున్న కనురెప్పల్ని బలవంతంగా పైకెత్తి అతని వైపు చూస్తూ లేదన్నట్లు తల అడ్డంగా తిప్పింది

'మరి, అలా కళ్ళు మూసుకున్నావేమిటి? నేనంత భయంకరంగా కనిపిస్తున్నానా?

లేదన్నట్లు చప్పున తల అడ్డంగా తిప్పింది

'మరి, సిగ్గా?

అవునన్నట్లు తల నిలువుగా ఊపి కళ్ళు దించుకుంది అతను గట్టిగా నవ్వి, 'భలే దానివే ఇక్కడ ఇంకెవరూ లేరు మనిద్దరమే సిగ్గెందుకు?' అంటూ ఆమె మీదికి ఒరిగాడు

గభాల్న ముఖం పక్కకి తిప్పుకుని, చేత్తో ముక్కు మూసుకుని సిగరెట్లు కంపు" ముఖం అదోలా పెట్టింది

"సిగరెట్లు వాసన పడదా నీకు?" ఇబ్బందిగా చూశాడు వేణు

"ఊహు! సిగరెట్లు, విస్కీ, బ్రాందీ మొదలైన వాసనలు నాకు పడవు కడుపులో తిప్పి వాంతి వస్తుంది "

'ఆ విషయం నాకేం తెలుసు? నువ్వు ఎంతకీ రాకపోతే విసుగొచ్చి సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నాను

బెడ్ పక్కగా టేబులు మీద ఉన్న యాష్ ట్రే సిగరెట్ పీకలతో, బూడిదతో నిండిపోయి ఉంది


"మైగాడ్! అన్ని సిగరెట్లు ఈ ఒక్క అరగంటలోనే కాల్చారా?" కనురెప్పలు టపటపలాడిస్తూ అతని మొహంలోకి చూసింది

నీకు అరగంటలా ఉందేమో కానీ, నాకు అరవై యుగాల్లా అనిపించింది అంటూంటే అతని మొహం చూసి ఫక్కున నవ్వింది మాలతి

మాలా! నీ నవ్వెంత బాగుంది! అంటూ ముందుకి రాబోయిన అతన్ని భుజాలు పట్టి ఆపి, 'ప్లీజ్, వాసన! వెళ్ళి నోరు కడుక్కొని రండి అంది బ్రతిమాలుతున్న ధోరణిలో

"ఒ కే! తప్పుతుందా !" అంటూ అటాచ్డ్ బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు

"ఈయన గురించి మావయ్య అలా చెప్పారు! 'మాలా!' అంటూ ఎంత తీయగా పిలుస్తున్నారు! ఈపాటి మృదుత్వం, తన మీద ప్రేమ, అభిమానం ఉంటే ఏమైనా చెడు అలవాట్లు ఉన్నా ఈయన్ని తనకి అనుకూలంగా మార్చుకోవడం పెద్ద కష్టమైన పనేం కాదు మిగిలిన వాళ్ళు ఎవరెలా ఏడిస్తే



తనకేం? ఈయన గారి ప్రేమానురాగాలు, మావయ్య గారి అభిమానం తనకి ఉంటే చాలు ' బయటి నుంచి ఏవో గుసగుసలు వినిపిస్తున్నట్లు అనిపించి తల తిప్పి తలుపు వైపు చూసింది

లోపల బోల్టు వేసి ఉంది

వేణు బాత్‌రూములో నుంచి బయటికి వచ్చాడు

టేబులు మీద గ్లాసులో ఉన్న పాలు మాలతి చేత కొద్దిగా తాగించి మిగిలినవి తను తాగేశాడు పళ్ళెంలో ఒక పక్కగా ఉన్న కిళ్ళీ తీసుకుని తను కొరికి మిగిలినది మాలతి కిచ్చాడు ఆ కిళ్ళీలో చేర్చబడిన లవంగం, కుంకుమపువ్వు మొదలైన వాటి వాసన వల్ల సిగరెట్లు వాసన హరించిపోయింది

కాసేపు ఆగిన గుసగుసలు మళ్ళీ అధికమయ్యాయి

గభాల్న లేచి లైటు తీసేసింది మాలతి

'మాలా, ఏమిటిది? లైటు వెయ్యబోతున్న అతన్ని వారించి కిటికీ వైపు అతని తలని తిప్పి, ఆ కిటికీ తలుపు సందుల్లో నుంచి ఎవరో లోపలికి చూస్తున్నారు అతని చెవిలో చెప్పింది

కిటికీ తలుపు సందుల్లో నుంచి బయట లైటు వెలుతురు చారలా కనిపిస్తూంటే మధ్యలో తలల నీడలు తారట్లాడడం స్పష్టంగా తెలుస్తోంది

అమ్మ! ఉండు చెప్తా అంటూ తనని విడిపించుకుని వెళ్ళబోతున్న భర్త చెయ్యి పట్టి ఆపి, 'వద్దు, అనవసరంగా ఇంత రాత్రి పూట సీను క్రియేట్ చెయ్యడం ఎందుకు? మీ అమ్మకి, చెల్లెళ్ళకీ నా మీద సదభిప్రాయం లేదు కూడాను నేనే మీకు ఏదో చెప్పి పంపించానని అనవసరంగా నన్ను అడి

ప్రత్యూష పవనాలు

పోసుకుంటారు కాసేపు మనం ఇలాగే చీకట్లో కాలక్షేపం చేస్తే కళ్ళు పొడుచుకుని చూసినా ఏమీ కనిపించక విసుగు వచ్చి వాళ్ళే వెళ్ళిపోతారు" అంది చెవిలో గుసగుసగా

'ఛ! లైటు లేకపోతే చీకట్లో మజా ఏముంటుంది?"

అతని గొంతులో కోపం ధ్వనించడం గమనించి ప్లీజ్! కోపమొచ్చిందా? అయితే మీ ఇష్టం కానీ, ఒక్కమాట! లైటు ఉన్నంత సేపూ లోపల ఏం జరుగుతుందో చూద్దాం అని వాళ్ళు ఆ కిటికీని వదిలిపెట్టరు ఒకవేళ మీరు వెళ్ళి వాళ్ళని ఏమైనా అన్నా అప్పుడు వెళ్ళిపోయి, క్యూరియాసిటీ చంపుకోలేక మీరు లోపలికి రాగానే మళ్ళీ కిటికీ దగ్గర చేరడం ఖాయం బయటి నుంచి వాళ్ళు అలా చూస్తుంటే ఛ! ఎంత అసహ్యంగా ఉంటుంది! అంది

"నిజమే సర్లే రా! అయినా ఆ రాక్షసికి అదేం పాడుబుద్ధి?

అతని నోరు సున్నితంగా తన చేత్తో మూస్తూ "ష్! ఆవిడ మీకు తల్లి అలా మాటాడకూడదు' అంది మృదువుగా

"నిజంగా తల్లి అయితే, ఈ రాత్రి నీతో మాట్లాడవద్దని, నువ్వు పలకరించినా పలకవద్దని చెప్తుందేమిటి?"

గుండె అగినంత పనైంది మాలతికి

"నిజంగా అంతటి కర్కోటకురాలా తన అత్తగారు అది నుంచే తన జీవితంలో నిప్పులు పొయ్యడం ప్రారంభించిందా? తన మీద ఏర్పడిన నమ్మకం చేతనో, ప్రేమ చేతనో, లేక అమాయకత్వం వల్లనో ఈయన ఆ విషయం బయట పెట్టలేరు అలా కాక ఈయన ఆవిడ మాటకి తాళం వేసే మనిషి అయితే తన బ్రతుకు ఏమయ్యేది!" అనుకోగానే ఆమె ఒళ్ళు జలదరించింది

సిగ్గు, బిడియం, మొహమాటం అన్నీ వదిలేసి ఆర్తిగా భర్తని హత్తుకుపోయింది మాలతి

ఆమె కన్నీళ్ళు అతని వక్షాన్ని తడిపాయి

"అరె! మాలా! ఏడుస్తున్నావా? ఇప్పుడేమైందని' లాలనగా ఆమెను దగ్గరకు తీసుకుని, కళ్ళు తుడిచాడు

"ఏమండీ! ఎవరేం చెప్పినా నమ్మకని, నాకు దూరం అవరు కదూ!" వెక్కుతూ అంది

"పిచ్చిదానా! నేను నువ్వూహించుకున్నంత చెడ్డవాడిని కాదు నాన్న నా గురించి నీకేవేవో చెప్పినట్టున్నారు నా అలవాట్లతో నిన్నే విధంగానూ ఇబ్బంది పెట్టను నన్ను నమ్ము ప్లీజ్!'

"నమ్ముతానండీ తప్పకుండా నమ్ముతాను నాకు పంచభక్ష్య పరమాన్నాలు అక్కర లేదు, సిరిసంపద లవసరం లేదు, ఏడు వారాల నగలు అవసరం లేదు పరిపూర్ణమైన మీ ప్రేమానురాగాలే నాకు సర్వస్వం అని మీరు గ్రహించగలిగితే నాకంతే చాలు నా కోసం మీరు, మీ కోసం నేను అనుకోగలిగిన జీవితమే జీవితం కానీ, మిగిలిన వేవీ శాశ్వతం కావు

"అలాగే మాలా, తప్పకుండా నాలో ఉన్న కొన్ని బలహీనతల్ని నువ్వు క్షమించగలిగితే మరే విధంగానూ నీకే కష్టం కలుగనివ్వను నిన్ను నా ప్రాణంతో సమానంగా చూసుకుంటాను నా గుండెల్లో గుడి కట్టి ఆరాధిస్తాను'

"ఏమిటవి?" భయం భయంగా అడిగింది

తీపి అనుకుని నోట పెట్టుకుంటే తీరా ఆ పదార్థం చేదు విషం అయితే ఎలా ఉంటుందో అలాంటి భావన

'ఊహు! ఇప్పుడు నేనేం చెప్పను ముందు ముందు నువ్వే గ్రహించగలుగుతావు ఇప్పుడా విషయాలు ఆలోచించి అనవసరంగా మనసు పాడు చేసుకోకు నీకే విధంగానూ అన్యాయం జరుగదు నిన్నే విధంగానూ కష్టపెట్టను'

థాంక్యూ థాంక్యూ వెరీమచ్"

"ఊ! ఉత్తుత్తి థాంక్సేనా లేక " అతని మాట పూర్తి కాక ముందే "నేను మీదాన్ని ఈ రాత్రి మనది ఇంకా మీకేం కావాలి? అంటూ అతన్ని హత్తుకుపోయింది మాలతి

"ఇంత కంటే ఇంకేం కావాలి? కాకపోతే ఈ చీకట్లో నీ అందాలు మధ్యలో నే అతని పెదవుల్ని తన పెదవులతో మూసేసింది (ఇంకా ఉంది)

బైద్యనాధ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాధ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

శ్రీరామ్ భవయ్య, నరసరావుపేట

ప్ర నాకు హార్టు ఎటాక్ తిన్నది వంట బట్టదు

జ మీరు విజయవాడలోని గవర్నమెంటు ఆయుర్వేద హాస్పిటల్‌లో సంప్రదించితే మంచిది ఆకలికి, తిన్నది వంట బట్టుటకు బైద్యనాధ్ ద్రాక్షారిష్ట బైద్యనాద్ అర్జునారిష్ట కలిపి వాడండి

టి శ్రీదేవి, రాజమండ్రి

ప్ర దగ్గు, ఆయాసం, మీరు వ్రాసిన మందు ఎప్పుడూ వాడాలా? పూర్తిగా తగ్గటానికి ఏం చేయాలి?

జ మీకు వ్రాసిన మందులు విడవకుండా వాడాలి పత్యం నూనె పదార్ధములు, నిలవ పదార్ధములు నిషేధము మలబద్ధకము లేకుండా చూసుకోవాలి

జి రవి, ఆదోని

ప్ర వరిబీజముకు ఔషధం?

జ బైద్యనాద్ వృద్ధిబాధికబటి 1 మాత్ర, బైద్యనాధ్ యోగరాజ గుగ్గులు 1 మాత్ర, బైద్యనాధ్ వాతరీనా 1 మాత్ర ఉదయం, సాయంత్రం బైద్యనాధ్ మహారాస్నాదిఖాద 2 చెంచాల మందు రెండు చెంచాలు నీరు కలిపి వాడి చూడండి తేలిక ఆహారము మంచిది అతిగా తినకూడదు మలబద్ధకము లేకుండా చూసుకొండి

రఘు, కర్నూలు

ప్ర నీరసంగా ఉంటాను బలానికి మందు

జ బైద్యనాధ్ చ్యవనప్రాశ స్పెషల్ ఉదయం సాయంత్రం పాలతో, మధ్యాహ్నం రాత్రి భోజనం తరువాత బైద్యనాధ్ ద్రాక్షారిష్ట వాడాలి కర్నూలులో మార్కెట్ ఏరియాలో ఆనంద ఆయుర్వేద సెంటర్‌లో దొరుకుతాయి

ఎ శ్రీనివాస్, రాజమండ్రి; వాసు, బొంబాయి, యమ్. శ్రీకాంత్, గజపతినగరం; జి. ఎ. పి సారథి, కర్నూలు

ప్ర మతిమరపు, జ్ఞాపకశక్తి లేదు

జ బైద్యనాద్ బ్రెయిన్ టాబ్‌లెట్స్ ఉదయం 2 సాయంత్రం రెండు పాలతో సేవించండి భోజనం తరువాత రోజు రెండు సార్లు బైద్యనాధ్ సరస్వతారిష్ట రెండు చెమ్చాలు మందు రెండు చెమ్చాలు నీరు కలిపి లోనికి వాడండి రాత్రి పడుకో పోయేటప్పుడు బైద్యనాధ్ దిమాగ్‌దోషారి 2 మాత్రలు వేసుకొని విశ్రమించండి తల నూనెగా బైద్యనాధ్ బ్రాహ్మీతేల్ వాడండి

చీమకుర్తి నాగేశ్వరరావు, సత్తెనపల్లి; యస్ ఆర్. రావు, ఖత్రి; సి. హెచ్. దుర్గయ్య, బెల్లంపల్లి

ప్ర కాళ్ళు పగుళ్ళు, పాదముల అడుగున మచ్చలు, చర్మము పగుళ్ళు

జ బైద్యనాధ్ సురక్తా ప్రాంగ్ విడవకుండా ఉదయం సాయంత్రం లోనికి తీసుకొంటూ వేడి చేసే పదార్థములు తక్కువగా వాడాలి

బైరవరపు నరసింహారావు, ఖేత్రి (రాజస్తాన్)

ప్ర తల్లిగారికి పక్షవాతము, ఇంగ్లీషు మందులు వాడుతున్నాము

జ బైద్యనాధ్ రసరాజ రసము, బైద్యనాధ్ వాతచింతామణి లోనికి వాడాలి బైద్యనాధ్ మహామాష తైలము గానీ మహానారాయణ తైలం గానీ మర్దనకు వాడాలి ఒంగోలులో గవర్నమెంటు ఆయుర్వేద వైద్యశాలలో గానీ లేక ఆయుర్వేద మునిసిపల్ డిస్పెన్సరిలో గానీ సంప్రదించండి

మందాకిని, హనుమకొండ

ప్ర : మొటిమలకు సురక్తా ప్రాంగు వాడుతున్నాను మచ్చలకు వాడవచ్చునా .

జ మొటిమలకు, మచ్చలకు సురక్తా ప్రాంగు వాడవచ్చు మచ్చలకు బైద్యనాధ్ సోమరాజి తేల్‌గానీ తువరకతేల్‌గానీ పై పూతకు ఉపయోగించండి

జె. భాను, శ్రీకాకుళం

ప్ర సన్నగా ఉంటాను లావు అపటానికి ఔషధము

జ బైద్యనాద్ చ్యవన ప్రాశ స్పెషల్ ఉదయం సాయంత్రం 1 చెంచా పాలతో సేవించండి భోజనం తరువాత బైద్యనాధ్ సుందరీకల్ప ఫోర్టు 2 చెంచాలు మందు 2 చెంచాలు నీరు కలిపి వాడండి

ఎ సుబ్బారావు, గొల్లపూడి

ప్ర ప్రతిరోజు ఉదయం తెమడవస్తుంది వయస్సు 40 సం

జ బైద్యనాధ్ చ్యవన్ ప్రాశ స్పెషల్ ఉదయం, సాయంత్రం పాలతో సేవించండి ప్రతిరోజు భోజనం తరువాత బైద్యనాథ్ దశమూలారిష్ట 2 చెంచాల మందు 2 చెంచాల నీరు కలిపి సేవించండి పెరుగు, దుంపకూరలు, అతిభోజనం నిషేధము

ఎ వీరాస్వామి, గొల్లపూడి

ప్ర టైపు చేస్తున్నప్పుడు వేళ్ళు వణుకుతాయి, ఆయాసం

జ : బైద్యనాధ్ చ్యవన్ ప్రాశ స్పెషల్ 1 చెంచా, బైద్యనాధ్ విటాఎక్స్ 2 మాత్రలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పాలతో సేవించండి వేళ్ళు ముంచేతి వరకు బైద్యనాధ్ మహా మాష తైలముగానీ, మహానారాయణ తైలముగానీ రోజు రెండు సార్లు మర్దన చేయించండి

బి. విజయ భాస్కర్, నరసరావుపేట

ప్ర . పళ్ళ చిగుళ్ళలో చిన్న చిన్న పొక్కులు పళ్ళు కదలటం

జ బైద్యనాధ్ ఇరిమేదాది తైలం పండ్ల చిగుళ్ళపై రోజు రెండు సార్లు మర్దించండి పండ్లపొడిగా బైద్యనాధ్ లాల్ దంతమంజన్ వాడండి అతిగా తినవద్దు అజీర్ణము చేసే వస్తువులు తినవద్దు భోజనము అవగానే లేక ఏదైనా తిన్న తరువాత పండ్ల చిగుళ్ళను బాగుగా శుభ్రము చేసుకోండి.

ఆర్. దామోదర రెడ్డి, వాపి (గుజరాత్)

ప్ర: పుల్లటి త్రేన్పులు, అన్నము తిన్న తరువాత వాంతులు

జ బైద్యనాథ్ లఘుసూత శేఖర రస 2 మాత్రలు, బైద్యనాథ్ సూత శేఖర రస 1 మాత్ర, బైద్యనాథ్ దాడిమావ లేహ 1 చెంచా చొప్పున ఉదయం, సాయంత్రం భోజనానికి 1 గంట ముందు వాడండి కొంత కాలము వరకు మెత్తగా గానీ, లేక ద్రవముగా గానీ చేసిన ఆహారము తక్కువగా ఎక్కువసార్లు తీసుకొంటే మంచిది

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న :...

....

....

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా :

వ్యక్తిగతం



హిందీ సినిమా గీతాల సాహిత్యాన్ని అర్థం చేసుకో లేక పోయినా, వాటి సంగీతాన్ని ఆస్వాదించి, అభిమానించే వాళ్ళు ఎక్కువ మందే ఉంటారు బర్సాత్, చోరీచోరీ, సంగమ్, ఆవారా, సూరజ్, శ్రీ 420 వంటి సినిమాలలోని పాటలకు దేశవ్యాప్తంగా ఇటువంటి గౌరవం దక్కుతుంది ఈ సినిమాలకు సంగీతం కూర్చిన ప్రముఖ సంగీత విద్వాంసుల జంటలోని శ్రీ శంకర్ ఏప్రిల్ 26న బొంబాయిలో మరణించారు. హైదరాబాదుకు చెందిన శంకర్ పృథ్వీ థియేటర్స్‌లో పని చేస్తున్న సమయంలో ఆయన కూర్చిన సంగీత బాణీలు శ్రీరాజ్ కపూర్‌ను ఆకర్షించాయి. తద్వారా శ్రీ శంకర్‌కు, ఆయన సహచరుడు శ్రీ జైకిషన్‌కు శ్రీ రాజ్‌కపూర్ తాను నిర్మించిన బర్సాత్‌లో సంగీత దర్శకులుగా అవకాశం ఇచ్చారు. 1960 దశకంలో హీరో పాత్రలు వేసే ప్రముఖ నటులకన్న వీరిద్దరికే ఎక్కువ పారితోషికం ఉండేదంటే వారి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు వీరిద్దరూ కలిసి 50 చిత్రాలకు పైగా సంగీతాన్ని సమకూర్చారు. 1970 దశకంలో శ్రీ జైకిషన్ మరణించిన తర్వాత కూడా శ్రీ శంకర్ 25 చిత్రాలకు పైగా సంగీతాన్ని సమకూర్చి ఇద్దరి పేర్ను పెట్టారు ఆయన వయసు 65. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు .. □



1962 లో జేబులో రెండు పౌండ్లతో లండన్ చేరిన వ్యక్తి ఇవాళ యూరప్ అంతటా సుప్రసిద్ధుడంటే ఆశ్చర్యంగా ఉంటుంది. ఈ ఆశ్చర్య కరమైన విషయం విదేశాలలో భారతీయుల ప్రతిభా పాటవాల ప్రదర్శనకు మరొక నిదర్శనం ఆయన పేరు శ్రీ నరేష్ సోహల్. పాశ్చాత్య సంగీతానికి ఆయన చేసిన సేవలకు గాను ఆయనకు పద్మశ్రీ పుంస్కారం లభించిన సందర్భంగా ఆయన భారత దేశం వచ్చారు. 1939లో హార్సిపిండ్ అనే పంజాబీ గ్రామంలో జన్మించిన శ్రీ నరేష్ దేశ విభజన అనంతరం తండ్రితో పాటు జలంధర్‌కు తరలివచ్చారు

15 సంవత్సరాల వయసులో స్వయంగా హార్మోనికా కొనుక్కుని, తానే స్వయంగా సాధన మొదలెట్టాక ఆయన సంగీతానికి దగ్గరయ్యారు. సినిమా సంగీత ప్రపంచంలో ప్రవేశించాలని ప్రయత్నించి బొంబాయి చేరి అక్కడ విఫలమైన శ్రీ నరేష్ రెండు పౌండ్లతో లండన్ చేరారు. 'సొసైటీ ఫర్ న్యూమ్యూజిక్' అనే సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'అష్ట ప్రహార్' అనే సంగీత రూపకాన్ని ప్రదర్శించడం ద్వారా ఆయన సంగీత కారుడిగా గుర్తింపు పొందారు... □

వారఫలం

29–5–1987 శుక్రవారం మొదలు 4–6–1987 గురువారం వరకు

★ **మేషం:** వ్యాపార వృద్ధికై చేసే యత్నాలు ఫలదాయకాలు అనుకూల వాతావరణం, ధనాదాయం, కళారంగంలో చక్కని అవకాశాలు లభ్యమవుతాయి. కొందరకు లాభదాయక ప్రయాణాలు స్త్రీలకు కృషి లోపం లేకుండెనా అనుకొన్న వ్యవహారాలందు విజయ సాధన

★ **వృషభం:** వార బలం అంటే గ్రహబలం అనుకూల వారఫలం ధనం అందుతుంది చేయాలనుకొన్న పనులన్నీ సానుకూలం చేస్తారు వ్యవహారం మీకు అనుకూలం ఉద్దేశ పూర్వకంగా పొరపాటు చేసి సర్దుకొంటారు స్త్రీలకు: నూత్న విధాన ధనలబ్ధి, వృత్తి యందు పెంపు

★ **మిధునం:** అప్రయత్న ధనలాభం, నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకం, వ్యాపారం చేస్తారా? అనుకూలమే క్రొత్తగా ఆరంభిస్తారా? సమయం గాదు అనుకూల వ్యక్తుల సాంగత్యం అబ్బుతుంది స్త్రీలకు: ధనలబ్ధి, కుటుంబానందం, ఉత్సాహం, శుభ కార్యాలోచన

★ **కర్కాటకం:** ఇటీవల వ్యాపార విషయంలో నష్టం సంభవిస్తుందనిభయపడ్డారు జరుగ లేదుగా? కాలం అనుకూలమే స్థితి యందు పెంపు, రాజకీయంగా మేలు జరుగునని ఆశింప రాదు విద్యార్థి వర్గానికి అనుకూలం ఆట పాటలందు ప్రావీణ్యం గల వారికి వారాంతం శుభం స్త్రీలకు: వ్యాపార సంబంధంగా అనుకూలం వ్యవహార విజయం

★ **సింహం:** నూతన వ్యాపారం ప్రారంభించ గలరు. కొందరు అనుకోకుండా ప్రయాణించ గలరు. కళారంగాను భవం గల వారికి సదవకాశా లున్నాయి. సినీ వ్యాసంగాన పని చేసే వారికి లాభదాయకం కొందరను నమ్మి మోసానికి గురి కావటం గ్రహింపదగిన అంశం. స్త్రీలకు: సర్వవిధాలా అనుకూలం, ఆదాయ మున్నది

★ **కన్య:** ఉద్యోగరీత్యా మేలైన దినం మీ మాటకు విలువ పెరుగుతుంది ఇంటా బయటా గౌరవింప బడుతారు ఈ రాశి జాతకులకు, శనిగ్రహ శిస్సులున్నాయి నల్లని వస్తు విక్రేతలకు అనుకూలమే సజ్జన సాంగత్య మేర్పడటం, చిరకాల వాంఛఐన వాహన సంపాదనకు అనుకూలం స్త్రీలకు: వృత్తియందు పెంపు, కృషి రాణింపు, ఆరోగ్య మందు పెంపు

★ **తుల:** ఎలాగైనా మీకు మేలు జరుగుతుంది. ఒకవేళ రాజకీయంగా మీకు మేలు చేకూరుతుంది. అవివేకులతో సాంగత్యం ఏర్పడే గ్రహస్థితి. గ్రహించి మెలగాలి. విద్యా విషయంగా పెంపు, స్వల్పాదాయం స్త్రీలకు దూర ప్రయాణాలు, రాజకీయాన పెంపు

★ **వృశ్చికం:** "శని గ్రహం" యింకా అనుకూలం గాదు ఆయన ప్రతాపాన్ని ఎదుర్కొనుటకు ఎంతో దైవ బలం కావాలి ఆయన్ను స్తుతించాలి పరిహారం చేసికోవాలి వ్యాపారంలో, రాజకీయంగా, ఆస్తి పాస్తులందు యిబ్బంది లున్నాయి స్త్రీలకు: కృషి యందు రాణింపు, ఉద్యోగరీత్యా గుర్తింపుకు అవకాశం

★ **ధనుస్సు:** ఇంకా అనుకూలమైన రోజులు రాలేదని ఒకానొక విషయంలో గ్రహింప గలుగుతారు స్థితి యందు పెంపు గల దినం రాజకీయంగా మీ మనోరథం ఈడేరుతుంది. పెద్దల పరిచయం ఉన్నది ఏమైనా ఆదాయరీత్యా లోపం స్త్రీలకు: వాహన సంపాదనకు, యత్న కార్య సిద్ధికి అనుకూల వారం


★ **మకరం:** వారమంతా హడావుడిగా ఉంటుంది. ఎక్కడికి పోయినా మీకు తిరుగు లేదని పిస్తుంది వ్యవహారం ఏదయినా ఉంటే సానుకూల మవుతుంది రాజకీయంగా సిఫారసుతో అభీష్టం నెరవేర్చు కొంటారు లావాదేవీలందు అనుకూలం స్త్రీలకు: కృషి రాణింపు, బంధువుల రాక, స్వల్పాదాయం

★ **కుంభం:** ఆదాయం గలవారం అనుకూల వార్తా శ్రవణం అప్పులు యిల్లు చేరుతారు. మీ కృషి అభినందించే వారున్నారు. కళారంగాన ప్రతిభ రాణిస్తుంది. అవకాశవాదులను, స్తోత్ర పాఠకులను మాత్రం యింటికి రానీయకండి. స్త్రీలకు: వాహన సంపాదనకు, ప్రయోజనకరములైన పనులు చేయుటకు అనుకూలం

★ **మీనం:** ఇదివరలో చేసిన వ్యవహారాలు ఈ వారం ఒక రేవునకు రాగలవని నమ్మండి వ్యాపారరీత్యా అత్యాశకు పోవటం మానండి. మీ వద్ద పైకం తీసికొన్న వారు యిప్పట్లో యివ్వరని ఈ వారం గ్రహిస్తారు స్త్రీలకు: నూతనంగా ఉద్యోగ యత్నాలు చేసేవారు గట్టిగా కృషి చేయండి. "మెరిట్" మాత్రమే పని చేస్తుందనుకోరాదు. గ్రహిస్తారుగా!

– విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి


నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు, సుమారు 4 నెలలవారయేసరికి, కావాలి పాలతోపాటు మనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయేట్టు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన నెస్టమ్ బేబి సిరియల్ ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి పెట్టిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, బలంగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్ తో మీ వంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-వీటిని నెస్టమ్ తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో నీవారు తినే ఆహారాన్ని తినుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని—మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016,
న్యూ ఢిల్లీ-110008.
Nestlé
Nestum®
baby cereal
Rice
mix with milk
Nestlé
Nestum®
baby cereal
Rice
mix with milk
R K SWAMY/FSU/4764 TEL



వడ్డీ

టి.యస్.ఎ.కృష్ణమూర్తి

ఎంత అనుభవాలతో, ఎంత అవమానాలతో రోజులు గడువసాగాయి సుగాత్రి పేరంటాలకూ, ఫంక్షన్లకూ, పెళ్ళిళ్ళకూ .. చివరకి తమ పుట్టింటికి కూడా వెళ్ళడం మానుకుంది.

నా వదినా, మరదళ్ళు సైతం తనని చిన్న చూపు చూస్తున్నారని నేను గ్రహించగలిగాను ఇలాంటి విషయాలు గ్రహించడానికి పెద్ద తెలివి అనవసరం నిజానికి. ఎదుటి వ్యక్తి విషయంలో కాస్త మెత్తబడ్డా వానపాములు సైతం తలఎత్తి బుసలు కొట్టడం సహజం కాబోలు ఈ ప్రపంచంలో!

మనుషులు డబ్బుతో, బంగారంతో తప్ప విలువపొందలేరా? ఈ ప్రశ్న నన్ను ఆశ్చర్యసాగరంలో ముంచివేసేది. ఇదంతా నాకు క్రొత్తగా మ్రింగుడు పడుతున్న వ్యవహారం ఎందుకంటే "పావర్టీ ఈజ్ నాట్ ఎ క్రైం .. జస్ట్ ఇట్ ఈజ్ ఎన్ ఇన్ కన్వీనియన్స్!" అని నమ్మిన మనిషిని నేను

అయితే వరండాలో కూర్చుని పాతకాలపు కళ్ళద్దాలలోంచి, చూస్తూ రామాయణాన్ని పారాయణం చేసే బామ్మను చూస్తుంటే మాత్రం నాకు చాల గర్వం కలిగేది సుగాత్రి మీద ప్రేమ పొంగిపొర్లేది. సుగాత్రిలాంటి శ్రీమతిని పొందినందుకు ఉప్పొంగి పోయేవాణ్ని సుగాత్రి నాకు తగ్గ భార్య అంతకుమించిన అదృష్టం ఏమిటి ఈ ప్రపంచంలో?

సంతృప్తిని మించిన సుఖం మరొకటిలేదు నిజానికి!

* * * * * *

ఆ రోజు నాకు బాగా జ్ఞాపకం ఉంది.

'ఏమిట్రా వూరు వెళ్ళడం లేదా?" అని అడిగింది బామ్మ కళ్ళద్దాలు తీసి చీర చెంగుతో తుడుచుకుంటూ

బామ్మ ప్రశ్న వినగానే గతుక్కుమన్నాను

ఆ మరునాడే నాకూ, సుగాత్రికీ పెళ్ళయిన రోజు. ప్రతి సంవత్సరం ఆనాటికి తప్పనిసరిగా సుగాత్రి వాళ్ళ ఊరు వెళ్ళడం పరిపాటి మాకు

"లేదు బామ్మా!" అన్నాను నీళ్ళు నములుతూ. అక్కడ ప్రస్తుతం మాకు లభిస్తోన్న గౌరవ మర్యాదలను గూర్చి ఏలా వివరించి చెప్పగలను బామ్మకి?


అయితే నేను చెప్పకపోయినా గ్రహించలేనంత అజ్ఞానికాదు బామ్మ. అందుకే నిముషంపాటు దీర్ఘంగా ఆలోచించింది.

(గత సంచిక తరువాయి)

"ఒరే అబ్బీ!! మనిషి సుఖంగా బ్రతకాలన్నా డబ్బు కావాలి, గౌరవంగా బ్రతకాలన్నా డబ్బు కావాలి, తనా, మనా అని లేకుండా ఎవరిచేత గౌరవింపబడాలన్నా డబ్బు కావాలి. నేటి ఈ వింత కాలంలో ప్రతిదానికి డబ్బే ప్రధానం అయిపోయింది అవునా?"

బామ్మ వేసిన పై ప్రశ్ననే కాస్త అటూ యిటూగా విడదీసి సలహాగా చెప్పాడు మల్లయ్య ఒకనాడు

"అవునే!" అన్నాను ఏమనాలో తోచక ఆ ప్రశ్న బామ్మ కాక మరెవరు అడిగివున్నా చచ్చినా ఆ సమాధానం మాత్రం చెప్పేవాణ్ని కాను.



"నీవు తలచుకుంటే ఆ వెధవ డబ్బు సంపాదించలేక పోతావురా అబ్బీ?!"

ఎందుకో బామ్మ ప్రశ్న చెంప దెబ్బలా తగిలినా బామ్మకు నా తెలివితేటల మీదా, నా శక్తి మీదా ఉన్న నమ్మకానికి చాల గర్వపడ్డాను ఆ నిముషంలో.

తెలివున్న వాడికి డబ్బు సంపాదించడం అనేది పెద్ద కష్టమయిన పనికాదు నిజానికి.

డబ్బు ఎలా సంపాదిస్తే బావుంటుందా? అని ఆలోచించడం మొదలుపెట్టాను.

* * * * * *

మనది సర్వ స్వతంత్ర దేశం

ఈ దేశంలో చాలమంది మనుషులు అప్పులు చేస్తుంటారు. కొద్దిమంది మనుషులు అప్పులు ఇస్తుంటారు పెద్ద పెద్ద కంపెనీలూ, బ్యాంకులూ, సంస్థలూ, వ్యాపార సంస్థలూ.. చివరికి ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని సంస్థలు కూడా అప్పులు చేస్తుంటాయి! మరికొన్ని ఋణాలు మంజూరు చేస్తుంటాయి!!

సూక్ష్మంగా ముక్కుకు సూటిగా చెప్పాలంటే అసంఖ్యాకులైన ఋణార్థులతో ఈ దేశం కిటకిట లాడుతోంది. ఋణదాతల సంఖ్య మాత్రం పరిమితమే నేటి కాలమాన పరిస్థితులను బట్టి చూస్తే ఈ దేశానికి ఋణదాతల అవసరం ఇంకా చాలా, చాల ఉంద నిజానికి


పెద్ద పెద్ద కంపెనీలనీ, బ్యాంకులనీ, సంస్థలనీ ప్రక్కన పెట్టేస్తే నా పరిధిలో నేను చూసింది, నేను ఆలోచించి తెలుసుకొన్నదీ ఏమిటంటే

కొందరు కాగితాలు వ్రాయించుకొని, ఎక్కువ వడ్డీతో అప్పులు ఇస్తారు ఇలా కాగితాల మీద అప్పులివ్వడం రిస్కుతో కూడుకున్న పని ఇబ్బందులు కూడా ఎదురవవచ్చు కాబట్టి వడ్డీ రేటు కూడా అధికంగానే ఉంటుంది

మరికొందరు ఇండ్లస్థలాలు, ఇండ్లు, పొలాలు మొదలైనవి తాకట్టు పెట్టుకొని కాస్త తక్కువ వడ్డీతో అప్పులు ఇస్తారు ఇలాంటి తాకట్టు వ్యవహారాలలో కూడా కొన్ని ఇబ్బందులు లేకపోలేదు అయినా రిస్కు కాస్త తక్కువ కాబట్టి వడ్డీ రేటు కూడా మధ్యమంగా ఉంటుంది

ఇంకా కొందరు (నిజానికి చాలమంది) బంగారం లాంటి విలువైన వస్తువులమీద తక్కువ వడ్డీతో అప్పులు ఇస్తారు. ఇందులో పెద్దగా ఇబ్బందులంటూ ఉండవు రిస్కు చాల తక్కువ కాబట్టి వడ్డీ రేటు కూడా చాల తక్కువగా ఉంటుంది.

అయితే బంగారం మీదా, విలువైన వస్తువుల మీదా కూడా ప్రతి ఒక్కరికి ఋణాలు లభించవు నిజానికి ఋణం తీసుకొనే వ్యక్తి నమ్మకస్తుడయి



ఉండాలి తప్పకుండా లేని పక్షంలో ఆ వస్తువులు ఏ దొంగతనానికో, దోపిడీకో సంబంధించినవైతే అప్పు ఇచ్చినవారు ఖచ్చితంగా ఇబ్బందులపాలు అవాల్సి వస్తుంది అనవసరంగా

అందుకే నమ్మకస్తులకు మాత్రమే ఋణ సౌకర్యం సునాయాసంగా లభ్యమవుతుంది ఎక్కడైనా!

* * * * * *

ఈ సువిశాల దేశంలో ఓ మూల నున్న ఓ చిన్న ఊర్లోని ఓ చిన్న ఋణదాత . అటెండరు మల్లయ్య రిటైరు అయిపోవడం, ఆ వెంటనే తన వ్యాపారాన్ని పూర్తిగా మానివెయ్యడం జరగడంతో మా ఆఫీసులో కొద్దిమంది, బయటవారు చాలమంది కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది

* * * * * *

"సుగాత్రీ ఈవాళ శుక్రవారం నీవు ఇవ్వవని తెలుసుకానీ రేపు ఉదయాన్నే పసుపుతాడుకు తాళీ, కన్యాదానం బొట్టూ మొదలైనవన్నీ తగిలించి కట్టుకుని నీ మెడలోని బొట్టు చైను తీసి నాకివ్వు!' అన్నాను

సుగాత్రి నాకేసి ఆశ్చర్యంగా, పరిశీలనగా చూసింది ఓ నిముషం

"ఎంత కావాలో చెప్పండి యశోదమ్మ పిన్నిగారి వద్ద తాకట్టు పెట్టి డబ్బు పట్టుకొస్తాను బొట్టు చైను అమ్ముకోవడం అరిష్టదాయకం అంటారు పెద్దవాళ్ళు!" అంది నెమ్మదిగా

"అలాగా! అయితే అమ్మివేయనుగానీ, నిరుపారాయులాగా కన్పించే ఆ పిన్నిగారి వద్ద తాకట్టు పెట్టడం వద్దు! వడ్డీ చాల ఎక్కువ ఆమె వద్ద!! వకీలు రామనాధయ్యర్ గారి గుమాస్తా లేదూ ప్రక్క వీధిలో అతనే నార పీచులా ఉండే నాంచారయ్య తను మా దూరపు బంధువు కూడాలే . బంగారం మీదనయితే నూటికి నెలకు రూపాయిన్నర వడ్డీతోటి అప్పులు ఇస్తాడని తెలిసింది ఈ ఊర్లో ధర్మ వడ్డీ పుచ్చుకొనే ధర్మాత్ముడు అతనే కాబోలు అతని వద్దే తాకట్టు పెట్టి తెచ్చుకుంటాను నాలుగువేల రూపాయలు! అన్నాను


'నాలుగువేల రూపాయలా? ఇప్పుడేమంత అవసరం?'

"చెప్పను!! సై సుగాత్రీ, చెప్పను గాక చెప్పను అనేశాను ఖచ్చితంగా

సుగాత్రికి చదువూ, సంస్కారమూ ఉన్నాయి అందుకే అర్థదిర్థమయిన ప్రశ్నలూ వేయలేదు ఆ తరువాత మరునాటి ఉదయాన్నే పసుపుతాడుకు తాలి వగైరాలు తగిలించి కట్టుకుని బొట్టు చైను నా చేతులలో పెట్టింది

* * * * * *

పల్లెలోని నా వాటా భూమిమీద టూ పర్సెంటు ఇంట్రస్టుతో అరువేల రూపాయలు అప్పు తీసుకున్నాను నేను పల్లెలోనే బాగా డబ్బున్న ఓ పెద్దమనిషి వద్ద.



ఇబ్బందులంటూ లేనప్పుడు భూమిమీద ఎందుకు అప్పు తీసుకుంటున్నానో తెలియక రకరకాల ఆలోచనలతో తల్లడిల్లిపోయారు నాకు అనుకూల శత్రువులలాంటి బంధు జనులు కొందరు.

* * * * * *

మా ఆఫీసులో పనిచేస్తున్న వారిలో డబ్బు అవసరాలలో ఉన్న నమ్మకస్తుల వద్ద మా నాన్నగారి పేరిట కాగితాలు వ్రాయించుకొని వారికి నూటికి పదిన్నర రూపాయల వడ్డీతో అప్పులు ఇవ్వడం మొదలుపెట్టాను. అలా నేను మల్లయ్య ఖాళీచేసిన స్థానంలో కాలుమోపాను. తరువాత తరువాత నాకు నమ్మకస్తులనిపించినవారు, సిఫార్సు చేసిన వాళ్లకు కూడా ఋణ సౌకర్యం అందించసాగాను

నాకు రావలసిన వడ్డీ డబ్బులు వసూలు చెయ్యడానికి మల్లయ్య రిటైరు అయిన తరువాత అతని బదులుగా ఆ ఖాళీలో చేరిన కుర్ర అటెండరు ఆంజనేయులును కమీషన్ పద్ధతి మీద కుదుర్చుకున్నాను నాకు వచ్చే పదిన్నర పర్సెంటు నేను తీసుకొని అర పర్సెంటు తాలూకు డబ్బు అతనికి ఇవ్వసాగాను

నాకు లభించే వడ్డీలో ఓ పది పైసలు కూడా నా స్వంతానికి వాడకుండా వచ్చిన డబ్బును వచ్చినట్లే అవసరంలో ఉన్నవాళ్లకు అప్పుగా ఇచ్చెయ్యడం అలవరచుకున్నాను సక్రమంగా వడ్డీ చెల్లించని వాళ్లకూ, మాట పోగొట్టుకున్న వాళ్లకూ తదుపరి ఎట్టి పరిస్థితులలోనూ అప్పు ఇవ్వకుండా జాగ్రత్త పడసాగాను

వెండి బంగారాల మీదనయితే నమ్మకస్తులకు నూటికి నాలుగు రూపాయల వడ్డీతోటే అప్పులివ్వడం మొదలుపెట్టాను ఇందులో మాత్రం చాల మంచి లాభం ఉంది నా వద్ద డబ్బు వున్నా, లేకపోయినా కూడా వాటి మీద వారికి వెంటనే సులభంగా డబ్బు ఇవ్వవచ్చు

ఉదాహరణకి నమ్మకస్తులెవరైనా ఓ బంగారు నగో లేక వెండి పాత్రో తీసుకువచ్చి ఇచ్చి దానిమీద ఏ రెండువేల రూపాయలో కావాలంటే నా వద్ద డబ్బు లేకపోయినా కూడా ఇంటికి వెళ్లి డబ్బు తెచ్చి ఇస్తాను" అని చెప్పి నేరుగా నాంచారయ్య వద్దకు వెళ్లి అదే వస్తువును అతని వద్ద ఉంచి రపాయిన్నర వడ్డీ రేటుతో మూడువేల రూపాయలు తీసుకొని ఆ వస్తువు తెచ్చిన వ్యక్తికి నాలుగు రూపాయల వడ్డీతో రెండువేలు ఇచ్చి తక్కిన వెయ్యీ పదిన్నర రూపాయల రేటుతో అవసరార్థులకు ఇవ్వవచ్చు భగవంతుడి దయవలన ఋణార్థులకు ఎప్పుడూ లోటుండదు ఈ దేశంలో! ఎటొచ్చీ ఋణదాతలకు శక్తి ఉండాలంతే!

ఆ వస్తువును తెచ్చి తాకట్టు పెట్టిన వ్యక్తి తిరిగి ఆ వస్తువుకు లిబరేషన్ కలిగించేవరకూ కూడా ఈ వెయ్యీ టర్నోవర్ అవుతుంది. ఆ రెండు వేలకూ కమీషను లభిస్తుంది ఒక్క దెబ్బకు రెండు పిట్టలు రాలిపడడమన్న మాట!

ప్రతి రోజూ ఆఫీసు అయిపోయాక ఓ అరగంట కూర్చుని ఆనాటి వివరాలన్నీ నేను చెపుతూంటే ఆంజనేయులు ఓ చిన్న పుస్తకంలో వివరంగా వ్రాసుకుంటాడు అపై వసూళ్ల భారం అంతా అతనిదే! ఏమాటకామాటే చెప్పుకోవాలి ఆంజనేయులు సిన్సియర్ అండ్ హానెస్టు పర్సన్! అసిస్టెంటు మంచివాడు లభించడం కూడా అదృష్టమే మరి!

నా మానాన నేను ఉద్యోగం చేసుకొని సంసారాన్ని లాగుతూ పార్టు టైం బిజినెస్‌గా పదివేల రూపాయలతో ప్రారంభించిన వడ్డీ వ్యాపారాన్ని గూర్చి సుగాత్రికి ఏమాత్రం తెలియనివ్వలేదు ఎందువల్ల అంటే సుగాత్రి అత్యధికంగా అసహ్యించుకొనేది వడ్డీ వ్యాపారాన్నే!

* * * * * *

ఈ రోజు నాటిన మొక్కలు ఈ రోజే ఫలాల నందివ్వవు కాలం కదలాలి మొక్కలు మానులయిన తరువాతే తియ్యని ఫలాల నందిస్తాయి

మొక్కలు మానులయ్యేలోపు, అయిన తరువాతా ఒకటీ, అరా పళ్ళు రాలిపోయినా, కొద్దో గొప్పో పళ్లను పక్షులు కొట్టి పాడు చేసినా కూడా కాపు చేతికి అందకుండా ఎక్కడికీ వెళ్లదు

అలాగే లాభం కొరకు చేసే వ్యాపారంలో అక్కడక్కడా అప్పుడప్పుడూ కాస్త నష్టం కలిగినా

జాగ్రత్తగా ముందుకు అడుగులేసే వ్యాపారికి గొప్ప లాభాలు అందకుండా పోవు

* * * * * *

ప్రస్తుతం నావద్ద బాగా డబ్బుంది

ఇతరుల వస్తువుల మీద డబ్బుకోసం నాంచారయ్య వద్దకు పరిగెత్తే స్థితిని దాటి చాల పైకి వచ్చేశాను ఎవరైనా డబ్బుకోసం వచ్చినా, బంగారం, వెండి ఏదయినా తెచ్చినా కాగితం వ్రాయించుకొని వాళ్లకు నాన్నగారి సంతకం ఉన్న చెక్ ఫిలప్ చేసి ఇచ్చేస్తాను వాళ్ళు దాన్ని బ్యాంకులో క్యాష్ చేసుకుంటారు సాయంకాలము ఆ విషయం అంజనేయులు తన అక్కవుంట్ బుక్స్‌లో కోడ్‌లో వ్రాసుకొంటాడు

ప్రస్తుతం అంజనేయులుకు నేను ప్రత్యేకంగా మంచి జీతం ఇస్తున్నాను

నేను సంపాదిస్తున్నదంతా నేనే దాచుకోవడం కూడా లేదు ఆకలితో ఎవడు తారసపడినా వాడికి అన్నం పెట్టిస్తున్నాను అభాగ్యులైన వారికెందరికో వీలయినంత వరకూ ఆర్థిక సహాయాలు చేస్తున్నాను పేదపిల్లల స్కూలు ఫీజులు చెల్లిస్తున్నాను పేదరికంలో మగ్గిపోతున్న జబ్బు మనుషులు చేయి జాచి అడిగితే వంద రూపాయలకు తక్కువకాకుండా ఇవ్వగలుగుతున్నాను

వడ్డీ

సుగాత్రికి ప్రస్తుతం మంచి నగలు చాలా ఉన్నాయి ఆమెను బలవంతంగా అయినాసరే పెళ్ళిళ్లకూ, పేరంటాలకూ, లొక్కువెళ్లే వాళ్లకూ తక్కువలేదు (ఫంక్షన్‌లలో కన్పించే - ఖరీదయిన దుస్తులూ, నగలూ ధరించిన స్త్రీలు ఫంక్షన్ ధారుల స్టేటస్ సింబల్స్ కాబోలు?!)

బంధువులూ, మిత్రులూ, అయినవాళ్ళూ, కాని వాళ్ళూ ఎందరో మమ్మల్ని గౌరవిస్తున్నారు

ఆనాడు నావద్ద లేనిదీ, ఈనాడు నావద్ద ఉన్నదీ ఒక్కటే! డబ్బు!! , ఈ దేశంలో దీనికున్నంత విలువ మరి దేనికీ లేదనిపిస్తుంది నిజంగా

ఇతర దేశాల సంగతి నాకు తెలియదాయె!

* * * * * *

దేశంలోని పెద్ద పెద్ద దేవుళ్ళందరినీ చూసి రమ్మని బామ్మను తీర్థయాత్రలకు పంపించి వారం రోజులు కూడా కాలేదు అంతమంది దేవుళ్లలో ఏ ఒక్క దేముడికి నామీద దయవుండి ఉన్నా, కనీసం కృతజ్ఞత ఉండి ఉన్నా ఇలా జరిగేదికాదు

గుట్టుగా మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతున్న నా వడ్డీ వ్యాపారాన్ని గూర్చి సుగాత్రికి విపులంగా తెలియజేసిన దుర్మార్గులనూ (లేక దుర్మార్గు రాళ్లను) దేముళ్లనూ కూడా తిట్టుకుంటూ రైలు దిగాను

ఆతృతగా బయల్దేరడంలో టార్చి మర్చిపోయి రావడంవల్ల రైల్వేస్టేషను నుండి మైలు దూరంలో వున్న మా అత్తగారి పల్లెటూరిని చేరుకోడానికి గంటకు పైగానే పట్టింది కటిక చీకటిలో దారి సరిగ్గా కన్పించకపోవడం వల్ల

అంత రాత్రి వేళలో పడుతూ, లేస్తూ వచ్చేసిన నన్ను చూడగానే నామీద వచ్చిన కోపం చాలావరకూ తగ్గిపోయిందేమో? కొద్దిగా నవ్వి మంచిగానే నన్ను రిసీవ్ చేసుకుంది సుగాత్రి

* * * * * *

సుగాత్రి అలా చెరువు కట్టమిదుగా మార్నింగ్ వాక్ వెళ్లి వద్దామా? అని ప్రేమగా అడిగాను

నాకే గాదు సుగాత్రికి కూడా ఆ చెరువు కట్టమీద నుండి ఉదయాస్తమయాలలో కనిపించే ప్రకృతి దృశ్యాలంటే ప్రాణం అందుకే మారు మాట్లాడకుండా చెప్పులు తొడుక్కొని బయల్దేరింది తను

పది నిముషాలలో చెరువు కట్టమీదికి చేరుకున్నాము

చెరువులో ఒంటి కాలిమీద నిలబడి కొన్ని, రెండు కాళ్ల మీద నిలబడి కొన్ని కొంగలు నీరెండకు చలి కాపుకొంటూ ఆహారం సంపాదించుకునే ప్రయత్నాలలో ఉన్నాయి చెరువు మధ్యలో దిగడానికి చెరువు మీదుగా ఆకాశంలో తిరుగుతున్నాయి ఎక్కడ్నుంచో వచ్చిన చెరువు కోళ్ళు కొన్ని

చెరువు వెనుకగా దూరంగా గుట్టలు, వాటి వెనుకగా నీలికొండలు కొండలమీద మబ్బు

తునకల మధ్యన వింత సోయగాలు వెదజల్లుతున్న బాలభానుడు . చాల సుందరమయిన దృశ్యం, ఆహ్లాదకరమయిన వాతావరణం

చెరువు క్రిందనున్న పచ్చటి పొలాల మీద నుండి వస్తున్న చల్లని గాలిలో నెమ్మదిగా నడుస్తూ నిదానంగా మాట్లాడటం మొదలుపెట్టాను

"మై డియర్ సుగాత్రీ, ఈ దేశంలో అప్పులు తీసుకొనే మనుషుల మీద తక్కిన అంటే ఒద్దున వున్న మనుషులు సానుభూతి చూపుతారు, జాలిపడ్తారు కూడా! అదే మనుషులు అప్పులు ఇచ్చేవాళ్లని గూర్చి మాత్రం క్రూరంగా ఆలోచిస్తారు "ఈ వడ్డీ తినే వెధవలకి కుష్ఠు రోగాలు వస్తాయి!' అని తిట్టడం కూడా కద్దు నిజమే కానీ ఇక్కడ ఒక ముఖ్య విషయం గ్రహించరే చాలమంది?


అవసరంలో ఉన్నవాడికి కావలసింది పిడికెడు సానుభూతి, దోసెడు జాలీ, కడివెడు కన్నీరూ కాదు వాడికి కావల్సింది అవసరం తీరడం! సానుభూతి చూపే వారివల్ల అవసరం తీరుతుందా? ఎక్కువగా తీరదు సామాన్యంగా అతని అవసరం తీరుతున్నది వడ్డీ వ్యాపారి వలననే!

వడ్డీ పుచ్చుకున్నా అతను ఇతన్ని ఆదుకొంటున్నాడు ఈ విషయాన్ని గ్రహించగలిగేవాళ్ళు అరుదు గ్రహించిన వాళ్ళు వడ్డీ వ్యాపారిని అసహ్యించుకోరు సుగాత్రీ! నీవు ఎక్సయిట్ అయిపోకుండా కాస్త సావధానంగా ఆలోచించి చూడు నీకే అర్థం అవుతుంది నా మాటలలోని నిజం'

"మీరెన్నయినా చెప్పండి కానీ నాకు ఆ వడ్డీ వ్యాపారం అంటేనే కంపరం మీరు ఆ వ్యాపారం చేసి డబ్బు సంపాదిస్తున్నారని తెల్సినప్పట్నుంచీ నాకు పిచ్చిపట్టినట్టుంది అసలు ఈ పాడు వడ్డీ వ్యాపారం అనేది ఈ దేశంలోనే లేకుండా పోతే బావుండుననిపిస్తోంది!" అంది సుగాత్రి

"చాల మంచి ఆలోచన! కానీ సుగాత్రీ, అసలు వడ్డీ వ్యాపారం అనేదే ఈ దేశంలోంచి కనుమరుగై పోవాలంటే దేశంలో చాల, చాల మార్పులు రావాలి ఉదాహరణకి కొన్ని మార్పులు చెపుతాను

రైళ్లలో ఎ సి, ఫస్టుక్లాస్, సెకెండ్ క్లాసు అన్నీ పోయి అన్ని పెట్టెలలో ఒకే రకం సౌకర్యాలు, ఒకే రకమయిన రేట్లు రావాలి ప్రతి మనిషి సునాయాసంగా, హాయిగా ప్రయాణం చెయ్యగలిగిన పరిస్థితులు కల్పించబడాలి ఆర్థికపరంగానూ సాంకేతికపరంగానూ కూడా!! సినిమాహాళ్లలో కూడా క్లాసులు పోయి బాల్కనీలలో, క్రిందా మొత్తం అన్నీ ఒకే రకమయిన సీట్లు ఏర్పరచబడి ఒకే రేటుతో అందరికీ ప్రవేశం కల్పించబడాలి ముందుగా వచ్చినవాడు బాల్కనీలో కూర్చుంటాడు కాస్త ఆలస్యంగా వచ్చినవాడు క్రింద చివరగా కూర్చుంటాడు బాగా ఆలస్యంగా వచ్చినవాడు తెర దగ్గరగా కూర్చుంటాడు అంతేకాదు ఇంకో అతి ముఖ్యమయిన మార్పుకూడా రావాలి అదేమిటో తెలుసా?



రంభ నవ్వింది, మేనక ఏడ్చింది, తిలోత్తమ డాన్సాడింది, ఊర్వశి నీళ్లాడింది లాంటి సినిమాలు ఒక్కో హాలులో ఆరు లేక ఏడు ఆటలు ప్రదర్శింపబడకూడదు రోజుకు ఒక్కో థియేటరులో ఒక్క షో మాత్రమే ప్రదర్శింప బడాలి అదయినా తప్పని సరిగా ఉత్తమ చిత్రమే అయివుండాలి ప్రొడక్టివ్ వర్కు అనే గొప్ప ఆనకట్టకు పడివున్న గండిని పూడ్చే ప్రయత్నాలలో ఓ చిన్న ప్రయత్నం అన్నమాట ఇది

ముఖ్యమంత్రి ఇడ్లీ, స్పెషల్ ఇడ్లీల స్థాయి నుండి హోటళ్ళు ఎదగాలి అసలు తీరుబాటుగా హోటళ్లమీదపడి తింటూ త్రాగుతూ, కబుర్లు చెప్పుకుంటూ కూర్చునే వ్యవధి మనుషులకు ఉండరాదు సమయం విలువ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

లక్షలు, కోట్లు ఖర్చు చేస్తూ టి వీ లలో, రేడియోలలో, సినిమాలలో, వార్తాపత్రికలలో, కన్పించిన పెద్ద పెద్ద గోడలమీదా వ్యాపార ప్రకటనలను ఇస్తూ ఉండిపోవడం కాకుండా పారిశ్రామిక వేత్తలు తమ ఉత్పాదక వస్తువుల స్థాయినీ, ఉత్పాదక వస్తువుల నాణ్యతలనూ పెంపొందించుతూ ధరలను కూడా బాగా తగ్గించి ఇవ్వగల ఎబిలిటీని సంపాదించుకోవాలి

సమర్థులు చప్రాసీలు గానూ, అసమర్థులు నాయకులు గానూ ఎట్టి పరిస్థితులలోనూ కొనసాగరాదు

కొందరు ఎ. సి. గదులలో ఆనందాలు అనుభవిస్తుండగా కొందరు పందులతో సమానంగా బ్రిడ్జీల క్రిందా, గొట్టాల మధ్యనా, చెట్లక్రిందా కాలం గడపరాదు.

స్కూలుకు వెళ్ళాల్సిన వయసులోని లేత పసి పిల్లలు ఎందరో డాల్డా డబ్బాలను లేదా మట్టి పాత్రలను చేత పట్టుకుని, "అమ్మా! అంత అన్నం పెట్టు తల్లీ!.. మాతా కవలం!" అంటూ దీనంగా రోడ్లు పట్టుకుని ఎండనకా, వాననకా భిక్షాటనలు చెయ్యడం పోయి మెరుస్తున్న కళ్ళతో ప్రతి చిరంజీవి ఎదగ గలగాలి

తల్లి దండ్రులకు టాటా చెప్పాల్సిన ఎన్నో లేత చేతులు చెత్త డబ్బాలలో, మురికి కాలువలలో కంపుకొట్టే ప్రదేశాలలో గాజు ముక్కలూ, ఇనుప రేకులూ, కాగితాలూ ఏరి ప్రోగు చేసుకునే దుస్థితి శాశ్వతంగా తుడిచిపెట్టుకు పోవాలి

గొప్పవాళ్ళూ, మధ్య తరగతి వాళ్ళూ, పేదవాళ్ళూ అనే తేడాలన్నీ పోయి మనుషులంతా ఒక్కటి అయిన నాడు, ముఖ్యంగా క్యాన్సరు లాంటి భయంకరమైన జబ్బైనా సరే ఎవరికి వచ్చినా వైద్య సదుపాయం సునాయాసంగా పొందగలిగిన నాడు వడ్డీ వ్యాపారులు ఉండరు ఈ దేశంలో

అంత గొప్పదనం మన దేశంలో లేదు, ఇప్పట్లో రాదు. కాబట్టి ఈ దేశంలో వడ్డీ వ్యాపారులుండాల్సిందే! వడ్డీ వ్యాపారులందరికీ కుష్ఠు వ్యాధులు వచ్చి అప్పులివ్వడానికి వాళ్ళకు చేతి వ్రేళ్ళు లేకుండా పోతే నిజంగా నష్టపోయేది అరకదువుల వాళ్ళే! అప్పై వాళ్ళ అవసరాలకు ఆదుకునే వారెవరు?

నేటి పరిస్థితులను బట్టి ఆలోచించి చూస్తే వడ్డీ వ్యాపారి గొప్ప సమాజ సేవకుడు నిజానికి కాస్త ఆవేశం తగ్గించుకుని నెమ్మదిగా ఆలోచించి చూడు . నిజం నీకే బోధపడుతుంది!'

అంటూ ఊపిరి తీసుకోవడానికి ఆగిపోయాను అయితే చాల ఎక్సైటుమెంటుతో నేను ఇచ్చిన సుదీర్ఘమైన ఉపన్యాసం సత్ఫలితాన్ని ఇవ్వలేదు నిజానికి. ఎక్సైటెడ్‌గానే ఎదురు దాడి ప్రారంభించింది సుగాత్రి కూడా

ఆగండి ఆగండి! ఈ దేశంలోని వడ్డీ వ్యాపారులందరూ మీరన్నట్లు సమాజ సేవకులు కారు. నూటికి ఏ ఒక్కరో, ఇద్దరో న్యాయంగా వడ్డీ వ్యాపారం చేస్తున్నారేమో? కానీ తక్కిన వాళ్ళందరూ జలగలలాగా పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న వాళ్ళే

ఎదుటి మనిషి అవసరాన్ని బట్టి వడ్డీ రేటు పెంచేవాళ్ళూ, ఒక్కసారి తమ చేతులలో చిక్కుకున్న వాళ్ళని శాశ్వతంగా తమ కబంధ హస్తాల మధ్య ఇరికించుకునే వాళ్ళూ, వడ్డీకి వడ్డీ కలుపుతూ ఋణగ్రస్తుడు సర్వం కోల్పోయేంత వరకూ వదిలిపెట్టని వాళ్ళూ ఇలా ఎన్నోరకాల వడ్డీ వ్యాపారస్తులను గూర్చి నాకు బాగా తెలుసు.

అలాంటి వారిలో మీరూ ఒకరుగా ఉండ్డడం నాకు సుతరామూ ఇష్టం లేదు మీరు నిజాయితీగా వడ్డీ వ్యాపారం చెయ్యడం అంటే ఏమిటో తెలుసా? తాటి చెట్టు నీడన కూర్చుని పాలు త్రాగడమే!

మీకు ఓపిక ఉంటే వెళ్ళి ఈ ఊర్లోనే శివాలయం ప్రక్కన పూరిగుడిసెలో వున్న సుబ్బయ్య తాతను అడగండి వడ్డీ వ్యాపారులలోని రకరకాల మనస్తత్వాలనీ, వారి విదానాలనీ గూర్చి వివరంగా తెలుపుతాడు మీకు

నా చిన్నతనంలో ఆయన నలభై ఎకరాల పాడిపొలానికీ, పదిహేను ఎకరాల తడిపొలానికీ అదిపతి అంటే మీరు నమ్మలేక పోవచ్చు నేడు పేడ ప్రోగు చేసి పిడకలు తడ్తున్న ఆయన బార్య జానకమ్మ చేతులు ఒకప్పుడు రోజుకు పాతిక మందికి తక్కువ కాకుండా బోజనం వడ్డించిన చల్లని చేతులంటే కూడా మీకు ఆశ్చర్యం కలుగవచ్చు కానీ నిజం

ఇంకో బయంకరమైన నిజం ఏమిటో తెలుసా? మేడలోని వాళ్ళు వీధిలో శివాలయం ప్రక్కని గుడిసెలో పడడానికి కారణం ఎవరో తెలుసా? వడ్డీ వ్యాపారులు!

మీరు చెప్పినది ఏది ఒప్పుకున్నా మీరు వడ్డీ వ్యాపారం చెయ్యడాన్ని మాత్రం నేను ఒప్పుకోనుగాక ఒప్పుకోను మీకు వచ్చే జీతంతో, మనకు పండే తిండిగింజలతో మనం హాయిగా, మహారాజులలా బ్రతకగలం కాబట్టి ఇక ఆ వ్యాపారానికి పెట్టండో నమస్కారం!

అనేసింది సుగాత్రి ఖచ్చితంగా, కాస్త ఆవేశంగా!

కూల్‌డౌన్ సుగాత్రీ కూల్‌డౌన్ ఇక్కడ నీకు ఇంకో ముఖ్యమైన విషయం చెప్పాలి నేను ఈ వ్యాపారంలో సంపాదించేదంతా మనకోసం మాత్రమే దాచడం లేదు నిజానికి నా చేతనైనంత వరకూ సంఘసేవ కూడా చేస్తున్నాను చెట్ల క్రింద

సచ్చిదానందమ్

మనిషి
మొదట సత్తూ
ఆ తర్వాత చిత్తూ
అయితే
లభించే ఆనందమ్

—ఆర్ నరసింహారావు

వడ్డీ

జీవించే వాళ్ళకూ, మురికి కాల్వల తాలూకు గొట్టాలలో నివసించే వాళ్ళకూ, బ్రిడ్జీల క్రింద జీవించే వాళ్ళకూ ఇలాంటి పేదవాళ్ళ కెందరికో ఎన్నో రకాలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నాను ఈ వ్యాపారమే మానివేసిన నాడు నేను ఏ పేదవాడికీ ఎలాంటి సహాయమూ చేయలేను ఖచ్చితంగా

పోనీ మనిద్దరికీ సయోధ్య కుదిరేలా ఓ విషయం చెపుతాను విను ఈ దేశంలో పేదవాడూ-ధనికుడూ తేడా లేకుండా పోయిననాడు, అంటే నేషనల్ ఈక్వాలిటీ వచ్చేసిననాడు నేను ఈ వ్యాపారం మానేస్తాను అంతేకాదు ఆనాటికి నా వద్ద వున్న మొత్తం అంతా అణా పైసలతో సహా మొత్తం ప్రభుత్వానికి ఒప్పజెప్పేస్తాను! సరా? అంతదాకా మాత్రం నామానాన నన్ను ఈ వ్యాపారం చెయ్యనియ్యి!

స్వచ్ఛంగా నవ్విన సుగాత్రి వరిపొలాల్లో అక్కడక్కడ పనులు చేసుకుంటున్న మనుషులు చూస్తారని కూడా సంకోచించకుండా నా చెంపమీద మురిపెంగా ముద్దు పెట్టింది

అలాంటి రోజు మనం జీవించివుండగా రాదు ఈ దేశంలో మీరు నన్ను మూర్ఖురాలనుకోండి, మరేమయినా అనుకోండి లేదా నన్ను అసహ్యించుకోండి కానీ మీరు ఆ వ్యాపారం మాత్రం యికపై చెయ్యడానికి వీలులేదు అంతే! మీరు ఆ వ్యాపారం మానుకోకపోతే నాకు మనశ్శాంతి వుండదు మన పెళ్ళయిన తరువాత గడచిన యిన్ని సంవత్సరాలలోనూ నేను మిమ్మల్ని ఏ కోరికా కోరలేదు మన జీవితంలో నేను మిమ్మల్ని కోరుతున్న మొట్టమొదటి కోరిక ఇదే!

మీరు ఆ వ్యాపారాన్ని మానెయ్యండి!!

పిల్లలు యింకా టిఫిన్ తినలేదు నేను ఇంటికి వెళ్తున్నాను మీరు బాగా ఆలోచించుకొని ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఇంటికి రండి మీ నిర్ణయం నాకు ఆనందాయకం అవుతుందనే ఆశతో నే వెళ్తున్నానని మరచిపోకండి!

అంటూ నా ఆలోచనలకు నన్ను చెరువు కట్టమీద వదిలేసి తను మాత్రం వెనక్కి తిరిగి పల్లెకేసి వడివడిగా నడచుకుంటూ వెళ్ళిపోయింది సుగాత్రి

దేనికీ లోటులేకుండా హాయిగా బ్రతుకుతున్నాను ఆకలితో ఎవరు ఎదురైనా పిడికెడు మెతుకులు పెట్టగలుగుతున్నాను కూడా! ఈ వ్యాపారం ఎలా మానివెయ్యడం?

నా ఊపిరిలో ఊపిరి నా ప్రాణంలో ప్రాణం సుగాత్రి ఏనాడూ యేదీ కోరని తను మొట్ట మొదటి పర్యాయం కోరిన కోరిక తీర్చకుండా ఎలా? ఎలా ఈ వ్యాపారం మానకుండా వుండడం?


చెరువు కట్టమీద వంటరిగా నిలబడిపోయి దూరంగా కన్పిస్తున్న రైలుకట్టవైపు బేలగా చూశాను


సిగ్నల్‌వద్ద గూడ్సు బండి ఒకటి ఆగిపోయివుంది సిగ్నల్ కోసం ఎదురుచూస్తూ చాలా చిన్న స్టేషను అది అవతల ఉన్నవి రెండే మార్గాలు ఒకటి డైరెక్టు లైను రెండవది టెంపరరీ డైవర్షన్ లైను

రెండు రెక్కలలో ఏ వైపు రెక్క వంగుతుందో? ఆ బండి స్టేషనులోకి ఏ మార్గంలో అడుగు పెడుతుందో ?

మొత్తానికి ఏదో ఒక మార్గంలోనే వెళుతుంది రెండు మార్గాలలోనూ వెళ్ళలేదు గనుక!!

(అయిపోయింది)





సీరియల్

రాగలత

ఘండికోట బ్రహ్మాజీరావు



(గత సంచిక తరువాయి)

ఇద్దరం కలిసి నాగభూషణాన్ని సోఫామీద పడుకోబెట్టడానికి ప్రయత్నించాము- అతను తలవేపు పట్టుకున్నాడు, నేను కాళ్ళు పట్టుకున్నాను ఇద్దరం ఎత్తి అతనిని సోఫా మీద పడుకోబెట్టాం

నాగభూషణం మళ్ళా డార్లింగ్ అంటూ అరవడం మొదలెట్టాడు

నాగభూషణం! నేనిప్పుడే వచ్చాను. ఇక నువ్వు అదుపులో ఉండడానికి ప్రయత్నించు ఇప్పుడు పది గంటలవుతున్నది మరొక్క గంటలో స్టేజి మీదికి నడవాలి అన్నాడు రాజశేఖరం

'ఓరబ్బీ! అది ముడియాదు ఈ నాగభూషణం ఈ రోజు స్టేజెక్కడు వాళ్ళతో చెప్పి పోటీ తేదీ మార్పించు

నీ వేషం విప్పు- షవర్ కింద తలుంచు లే!

నాగభూషణం ఈగిలబడ్డాడు- లేవనన్నాడు- నిమిష నిమిషానికి మత్తు తలకెక్కుతోంది

దాహం! దాహం! అరుస్తున్నాడు నాగభూషణం

రెండు గ్లాసులు నీళ్ళు తాగి మళ్ళా సోపామీద పడుక్కున్నాడు

ఈ పరిస్థితులలో మనం బలవంతం చేసి స్టేజి ఎక్కించినా ప్రయోజనం లేదు మీరు వెళ్ళి సంస్థ యజమానులతో చెప్పిరండి నాగభూషణం పోటీ నుంచి ఉపసంహరించు కుంటున్నాడని అదొక్కటే మర్యాదగా మనం చేయవలసిన పని.' అన్నాను నేను

'రాగలతా! ఒక్క సంగతి మీరు మరచిపోకండి- తండోపతండాలుగా ప్రజలు వచ్చి పడ్డారు వారందరూ నిరుత్సాహం పొందుతారు మిగిలిన ఇద్దరూ 'మహానట బిరుదానికి అర్హులైన వాళ్ళు కారు ఈ సంవత్సరం కూడా రంగస్థల నటులలో ఎవరూ యోగ్యులు లేరని నలుగురూ అనుకుంటారు రసాభాస, అసంతృప్తి ఈ రెండూ వెంటనే సిద్ధించనున్న పరిణామాలు '

మార్గాంతర మేదేనా ఉందా?

అదే నేనూ ఆలోచిస్తున్నాను పోటీల కార్యక్రమానికి ఏవిధమైన ఆటంకం రాకుండా చూడడం మన ప్రథమ కర్తవ్యం దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలోచించండి

అంటే పోటీలో గెలుపు మాట అటుంచి, నాటకం ఆడాలి ఆ వేషానికి సరిపడే వ్యక్తి కావాలి హరిశ్చంద్రుడి వేషంలో అతనికి నాగభూషణానికి తేడా ఉండకూడదు

అవును

అందుకు మీరే తగినవారు- మీరు పద్యాలు చదవగలరు- రంగస్థలంమీద మీకు నటనానుభవం చాల తక్కువని విన్నాను

నిజమే! నేనెన్నో నాటకాలలో నటించలేదు

ఇంతకుపూర్వం హరిశ్చంద్ర వేషం వేశారా?

లేదు

పోర్షను, పద్యాలు బాగా వచ్చా?'

బాగ్గావచ్చు! నాగభూషణాన్ని తీర్చి దిద్దడం కోసం అవన్నీ బట్టీపట్టాను '

అయితే మరేం! బిరుదం మాట దేవుడెరుగు మీరు బండి నడిపించ గలరు టైము పదిన్నరయింది ఒక్క గంట మాత్రమే ఉంది

అవును

మీరు భోజనం చేశారా?

లేదు

ఎందుకింత ఆలస్యమయింది?

కృష్ణలో స్నానం చేస్తూ ఉండిపోయాను నాటకం పదకొండుకు గదా! ప్రేక్షకుడిగా నాకేం పనుంటుంది?'

నాగభూషణం గురించేనా మీరు ముందుగా వస్తే ఈ ఆందోళన తప్పేది కదా?

రాగలతా! మీరు సమర్థవంతంగా అన్ని పనులు చేయగలరు ఆ ధైర్యంమీదే నేను వెనక్కు తప్పుకున్నాను

అయ్యో భగవంతుడా! ఎంత తప్పభిప్రాయ పడ్డారు నేను మీకన్న అనుభవమున్న దానినా? ఈ నాగభూషణం ఇంతవరకు పెద్దమనిషి వేషంలో నా

జరిగిన కథ – 10: మహానట బహుమతి అందుకునే సమయానికి పెరాలిసిస్ స్ట్రోక్‌తో పడిపోయిన నాగభూషణాన్ని కొవ్వూరు తీసుకువచ్చి శుశ్రూష చేస్తుంటుంది రాగలత శుశ్రూష క్రమంలో నాగభూషణాన్ని తీర్చిదిద్దినది రాజశేఖరమని రాగలతకు అర్థమవుతుంది రాజశేఖరానికి ఉత్తరాలు వ్రాయడం మొదలు పెడుతుంది మహానట పోటీ ముందు రాజశేఖరాన్ని ప్రచారం కోసం పిలిపించడం, ప్రచారాన్ని అసాధారణ పద్ధతిలో కొనసాగించిన రాజశేఖరం ఆమెను ఆకర్షించడం పోటీకి ముందు నాగభూషణం తప్పతాగి పడిపోవడం ఆమెకు గుర్తొస్తాయి

వెంట బడ్డారు. నన్ను నమ్మించాడు ఈవిధంగా ప్రవర్తిస్తాడని ఒక్కనాడు కూడా అనుకోలేదు."

"రాగలతా! ఇప్పుడు విచారించడానికి వ్యవధి లేదు మా వాడి దగ్గిర ఎప్పుడూ మరో సెట్టు విగ్గు, కిరీటం, రంగులు సూట్‌కేసులో ఉంటాయి అవి ఇక్కడికి తెచ్చాడా, హోటలులో విడిచి పెట్టాడా?"

"ఇక్కడికే తెచ్చారు టేబిలు కింద రెండో పెట్టె ఉంది "

"కాని, నాకు కోటా వేసుకోడం సరిగా రాదు "

"దానికేం ఇబ్బంది లేదు మా ఆడపిల్లలందరికీ నేనే రంగులు పులిమేదాన్ని ముందు చొక్కా, బనియను విప్పేరండి."

ఇంకా ఒక్క అరగంట మాత్రమే ఉంది


రంగులు తీసి కోటా కొట్టాను అతను మిగిలిన వేషం పూర్తి చేశాడు సరిగ్గా సమయానికి రాజశేఖరం గ్రీన్ రూము వదిలి స్టేజి వేపు నడిచాడు మిగిలిన పాత్రలందరూ అప్పటికే అక్కడ సిద్ధంగా ఉంటారు నడిచి వెళుతున్న రాజశేఖరానికి, నాగభూషణానికి భేదం కనిపించ లేదు.

మొదటి నటుడి పని అయిపోయి ఉంటుంది.

పది నిమిషాలపాటు జడ్జీలు విడివిడిగా కూర్చొని మరొక్కసారి పునర్విమర్శ చేసుకుంటారు అభిప్రాయం కొంతవరకు ఏర్పడుతుంది

మళ్ళా ఆ గ్రీన్ రూములో నేను, నాగభూషణం మిగిలాము అతను సోఫామీదే ఉన్నాడు- మధ్య మధ్యను అరుస్తున్నాడు ఒకటి రెండుసార్లు మంచినీళ్ళడిగాడు

ఎంతో ఉత్సాహంతో విజయవాడ వచ్చాను పోటీ నటుల కార్యక్రమాలన్నీ



రాగలత

చూద్దామను కున్నాను చివరకు తాగి పడిఉన్న మనిషితో గ్రీన్ రూములో కూర్చున్నాను

అప్పుడే పదకొండున్నరయింది రెండవ నటుడితో నాటకం ప్రారంభ మయింది ఆ స్థితిలోనున్న మనిషిని విడిచి వెళ్ళలేను నాటకం ఎంత చూడాలనుకుంటే మాత్రం ఏం ప్రయో జనం?

రంగస్థలంమీద ఏం జరుగుతుంది?రాజశేఖరం ఏమీ బెదరిపోడు కదా! ఏ కొంచెం ప్రమాదం జరిగినా, నాగభూషణానికి బదులు మరొకరు నటిస్తున్నారని, ఇదంతా వట్టి మోసమని ప్రజలు హాహాకారాలు పెడతారు

ఇప్పుడు చేయవలసిం దేమీలేదు ప్రతి నిమిషం గడుస్తూంటే, భయం, ఆందోళన అన్ని నిండిన గుండెని గుప్పిట్లో పట్టుకొని కూర్చోవాలి

ఆలోచనలలో ఉన్నానేమో, నాగభూషణం వేపు చూడడం లేదు ఉన్నట్టుండి అతను మళ్లా సోఫామీంచి కిందికి పడిపోయాడు మనిషి కొంచెం కూడా స్పృహలో లేడు అతన్ని తిరిగి సోఫాలో పడుకోబెట్టడం నాకు సాధ్యంకాని పని

ఏం చేయడం?

చినిగిన నా చీర మడతపెట్టి అతని తలకింద ఉంచాను కళ్ళు, చేతులు తిన్నగా చాచాను అతనికి తెలివి లేదు

ఆ గదిలో నేనూ, అతనూ స్టేజి మీద రాజశేఖరం ఏవిధంగా నాటక మాడుతున్నాడో? అతను చాలా తక్కువ నాటకాల్లో వేషం వేశాడు అందులోకి హరిశ్చంద్రుడి వేషం చాల కష్టతర మయినది చూచేవాళ్ల అదృష్టం వాళ్లందరూ ముందు వీరభద్రరావు వేషం చూశారేమో, ఏసుగెత్తి చెప్పులు విసురుతారు. ఫైనల్సు వరకు ఆ మనిషిని ఎందుకు రానిచ్చారని గోలపెడతారు

నేనిక్కడ అన్నీ లేనిపోనివి ఆలోచించుకుంటూ బందీగా కూర్చున్నాను

ఇంత స్వతంత్రంగా వ్యవహరించేదాన్ని, ఇలా గోళ్ళు గిల్లుతూ కూర్చుండడంలో అర్థం లేదు

నాగభూషణం వేపు పది నిమిషాలు చూశాను అతనిలో చలనం లేదు అతనలా అరగంటయి పడుక్కునే ఉన్నాడు మరో గంట పడుక్కుంటాడు అతను నిద్రపోతున్న కాలం సద్వినియోగం చేయాలి

రాజశేఖరం హరిశ్చంద్ర పాత్రను ఏ విధంగా ఖూనీ చేస్తున్నాడో చూడడానికి నిశ్చయించాను

గ్రీను రూములోంచి సైడ్ కర్టెన్సువరకు వెళ్లి చూడొచ్చు తలుపు దగ్గిరపెట్టేముందు నాగభూషణాన్ని మరోసారి చూసి బయలు దేరాను

జనం కిక్కిరిసి ఉన్నారు, సైడు కర్టెన్సు దగ్గిర కూడా వాళ్లను తోసుకు వెళ్లడానికి ఎంత ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది వి ఐ పీలకు ముందు కుర్చీలు కేటాయించారు నా దగ్గిర స్పెషల్ పాసుంది దాని నుపయోగించి చాలా శ్రమపడి లోపలికి ప్రవేశించాను కుర్చీలు ఖాళీ లేవు ఒక పక్కకు నిలబడ్డాను

మహాసాగరం అలల నన్నిటినీ ఉపసంహరించుకొని, గంభీరమైన సరస్సుగా మారినట్టు ఒళ్ళు మరచిన ప్రేక్షకులు కనిపించారు .మహానిశ్శబ్దం అంతటా తాండవిస్తున్నది స్టేజిమీద రాజశేఖరాన్ని చూస్తే ఒళ్ళు గగుర్పొడిచింది ఎంత ఠీవిగా నున్నాడతను మహారాజుకుండే అధికారం అతనిలోనే కనిపించింది అతను స్టేజిమీద ఇటునుంచి అటు తిరిగినా, చేయి తిప్పినా, ముఖ మెత్తి చూచినా అంతా అద్భుతంగానే ఉంది నాగభూషణం ఏ పద్యం చదివినా ముందో, వెనుకో పది నిమిషాలవరకు రాగం సాగతీయకుండా ఉండదు ఇతను పద్యం చదివే విధానమే వేరు ఎంత జటిల సమాసాలతో నున్న దానినైనా చాల తేలికగా, అర్థవంతంగా, అందరికీ అవగాహనయేటట్టు చదువు తున్నాడు పదాలు ఎక్కడో చాల మృదువుగా ఉండి కర్ణపేశలంగా ఉంటున్నవి గమనంలో

కృతకమైన వేగం లేదు చాల సహజంగా ఉంది నడక

సీను తరువాత సీను చివరి సీనులలో ఎవరూ ఊహించని విధంగా రాజశేఖరం నటిస్తున్నాడు వేలకొలది జనుల కళ్ల నుండి ధారలుగా నీళ్ళు అతడు నటుడని, అది రంగస్థలమని అందరూ మరిచిపోయి నట్లున్నారు హరిశ్చంద్రుడే దిగివచ్చినట్లుంది

ఎంత చెప్పినా, ఏమి చెప్పినా, అన్నీ కొంచెమైనా రాజశేఖరం నటన గురించి సరిపోవు రాజశేఖరం గురించి నేను పడిన అపోహలు ఎంత సత్యదూరాలు

మా మేనత్త ఓసారి చెప్పింది

కొంతమందికి నటన పుట్టుకతో నే వస్తుంది

తన దృష్టిలో అటువంటి వాడొక్కడే కనిపించాడంది

ఆ రోజు అతను కణ్వుడుగా వేషం వేసినప్పుడు ఎవరము ఊహించలేదు ఒక ఎమెచూర్ అంత గొప్పగా నటిస్తాడని అది నటన కాదు ఆశ్రమంలో ఉన్న కణ్వుడు అతని కూతురు శకుంతల ఆ పరిసరాలు అన్నీ అతనికి చిరపరిచితాలు ఆ వేషానికా వేషమే- ఈ వేషాని కీవేషమే ఇక్కడ అతను రాజాధిరాజు సత్యం కోసం సర్వం ధారపోసిన వాడు

మా మేనత్త చెప్పింది- ఆ అబ్బాయి రోహితాస్యుడి వేషం వేసి జనుల హృదయాలను దోచుకున్నాడని పాత్ర కాదు ప్రధానం

నాగభూషణానికి పాత్రే ప్రధానం అతను నాయకుడికి తక్క మరిదేనికీ పనికిరాడు

జనులలో ఎంతగానో సంచలనం- అందరూ తన్మయులై చివరివరకు హరిశ్చంద్ర చక్రవర్తి సుఖాలను, కష్టాలను పంచుకున్నారు జడ్జిలు కూడా పాయింట్సు నోట్ చేయడం మరచిపోయారు

ప్రజలకో పావు గంట విశ్రాంతి

అందరూ పైకి నడుస్తున్నారు ఆ మహాసముద్రంలో ముందుకు కాలు వేయడమే కష్టమయింది

రాజశేఖరాన్ని ఎలా అభినందించాలో తెలియ లేదు

రెండు చేతులలోను అతనిని బిగించి, పెదవుల మీద చెరగని ముద్దొకటి పెట్టాలనిపించింది

నేను గ్రీన్ రూము చేరేసరికి పావుగంట పట్టింది

తలుపు తోసుకొని లోపలికి ప్రవేశించాను

నాగభూషణం అలానే పడివున్నాడు అతని నోటంట తడి కారుతున్నది అతనిలో చలనం కూడా లేదు

రాజశేఖరం తన కర్తవ్యం నెరవేర్చుకొని వెళ్ళిపోయాడు కిరీటం, విగ్గు, మిగిలిన డ్రెస్సు ఒక్కడే పడేసి ఉన్నాయి నన్ను, నాగభూషణాన్ని అపఖ్యాతి నుండి తప్పించాడు రెండు రాత్రులు, ఒక పగలు నిర్విరామంగా పని చేశాడు తనకు రావలసిన యశస్సునంతా తన స్నేహితుడికి ధారపోసి వెళ్ళిపోయాడు ఆపదలో నన్ను రక్షించాడు

ఆలోచించడానికి మరేం లేదు'

నాగభూషణాన్ని ఈ బిరుదం కోసం ప్రోత్సహించాను నేను దానివలన అతడు తన స్వభావాన్నే మార్చుకున్నాడు

అతని ముఖంలోకి చూచినప్పుడు అతడొక్కటే మాటన్నాడు తాగడానికి తనకి అధికార ముందన్నాడు దానికి కారణం నేను

మధ్యాహ్నం రాజశేఖరం ప్రచారం ఎలా చేస్తున్నాడో చూసి వస్తానని బయలుదేరితే, నా వెంటనే అతడూ వచ్చాడు నాగభూషణానికి తన స్నేహితుడి శక్తి సామర్థ్యాలు తెలుసు నన్ను వాటికి బలి కాకుండా ఆపడానికి సర్వవిధాల ప్రయత్నించాడు అన్నీ విఫలమయి, అతను సందేహించినట్లే, నేను శరీరం, మనసూ అన్నీ వశం దప్పి అతని స్నేహితుడి వెంట తిరుగుతుంటే సహించలేక పోయాడు

అన్నీ నా చేయి దాటి పోయాయి

ఇపుడు నేను నా కాళ్ళమీద నిలబడవలసి వచ్చింది

ధర్మయ్య నాటకమవుతుంటే, నాగభూషణం పడిపోయాడని, వెంటనే వైద్య సహాయం కావలసిందని, సంస్థ సెక్రెటరీకి చెప్పాను

అప్పుడు సంక్షోభం ప్రారంభమయింది

కాని నా హృదయాన్ని ఎవరో తనతో తీసుకు .

(అంతవరకే ఆ డైరీలో ఉంది అపుడు రాగలత లేచిపోయి, గదిలోకి వచ్చింది)


★ ★ ★

లాయరు ఆదిశేషయ్య గారి ఆఫీసు గది చాల విశాలమైనది సరిగ్గా సాయంకాలం నాలుగు గంటలకు రాగలత, రాజశేఖరం అక్కడికి చేరారు రాగలత చేతిలో ఒక బ్రీఫ్ కేసుంది

విశాలమైన పెద్ద టేబిలు ముందు అయిదారు కుర్చీ లున్నాయి వాళ్ళు లోపలికి ప్రవేశించేసరికి అక్కడ మరిద్దరు పెద్ద మనుషు లున్నారు అందులో ఒకరు విజయవాడ నుండి వచ్చారు ఆయన పేరు ఆనందరావు గారు- 'నాట్య భారతి" సంస్థకు ఆయన కార్యదర్శి రెండవ అతను జ్ఞానానందస్వామి వారు 'గౌతమీ రక్షాసమితి' నుండి వచ్చారు వీరిద్దరినీ ఆదిశేషయ్య గారి యింట్లో సాయంకాలం నాలుగు గంటలవేళ కలియవలసిందని రాగలత పది రోజుల క్రిందే ఉత్తరం రాసింది

ఆదిశేషయ్య గారు యింకా ఇంట్లోంచి రాలేదు

"నా పేరు రాగలత మీకు ఉత్తరం నేనే రాశాను మీరిద్దరూ వచ్చినందుకు మా కృతజ్ఞతలు తెలుపు తున్నాను ఆదిశేషయ్య గారు రాగానే విషయం విపులంగా మీతో విన్నవించడం జరుగుతుంది



ఇంతలో ఆదిశేషయ్యగారు వచ్చారు

నమస్కారాలు, పరిచయాలు అయిన తరువాత రాగలత అంది

'ఇతను రాజశేఖరం మనం ఇక్కడ ఎందుకు కలుస్తున్నామో వివరంగా చెప్తారు '

"నా మిత్రుడు నాగభూషణం అతను తన జీవితాన్ని రంగస్థల నటనకు ధారపోశాడు అతను రెండున్నర సంవత్సరాలయి అస్వస్థుడయి ఈ మధ్యనే దివంగతు డయాడు ఇవాళ అతను పోయి పన్నెండు రోజులయింది రాజమహేంద్రవరంలో నే అతని కర్మ పూర్తి చేశాము అతడు చనిపోడానికి ఆరు నెలల ముందే ఒక వీలునామా రాసి రిజిస్ట్రేషను చేయించాడు ఆ వీలునామా ప్రకారం అతని యావదాస్తి అతని సెక్రెటరీగా పని చేసిన రాగలతకు చెందుతుంది కొవ్వూరులో అతనికో మంచి యిల్లు, దాని వెనుక విశాలమైన కాళీస్థలం ఉన్నాయి అతని పేర బాంకులో మూడు లక్షల రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్లలో ఉన్నాయి రాగలతా' ఇంటి క్రయచీటి', వీలునామా, ఫిక్సెడ్ డిపాజిట్ రసీదులు ఆదిశేషయ్యగారి చేతికియ్యి

బ్రీఫ్‌కేస్ తెరిచి రాగలత కాగితాలన్నీ ఆదిశేషయ్య గారి కిచ్చింది ఆయన వాటి నన్నిటినీ పరిశీలించి, రాజశేఖరం చెప్పిన వివరాలు సరిపోయినట్లు తల ఊపారు

ఇంత చెప్పిన తరువాత నాగభూషణం గురించి తెలపడం సమంజసం

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ, యితర రచనలు పంపదలచుకున్నవారు

సంపాదకుడు,
ఆంధ్రసచిత్ర వారపత్రిక,
గాంధీనగరం, విజయవాడ-520 003.
అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షికపేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి — హామీపత్రం జతచెయ్యాలి

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు — వారి స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనేగాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయంకోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు. కాని— తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు — రచన పేరు — అది పంపినతేదీ, వాటి గురించి పరిశీలించడం కష్టం

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్లలంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్‌లు పంపేవారుకూడా ఎనిమిది వారాలలోగా మా మీద ఉత్తరాలదాడి చెయ్యకూడదు ... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్‌ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలువెంబడి జరుగుతుంది.

☞ రచయితలకు, కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ ''ప్రతు''లను — కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం॥

రాగలత

నాగభూషణం చిన్నప్పటి నుండీ నాటకాలంటే మోజుపడి, జ్ఞాన మొచ్చిన దగ్గిర నుండి స్టేజి మీద నటించాడు సినీమాలకు పిలుపులు వచ్చినా, రంగస్థల నటన ఒక గొప్ప కళ అని, దానిని పోషించడం తన కర్తవ్యమని దృఢంగా నమ్మి ఒకే మార్గంలో ముందుకు నడిచాడు అతను వివిధ పాత్రలు ధరిస్తూ, శాస్త్రం క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అద్భుతమైన ప్రజ్ఞ చూపించాడు అతడు నిజంగా అదృష్టవంతుడు అతని భావి జీవితం కోసం అతని మేనత్త తన ఆస్తినంతా యిచ్చింది ఆ ఆస్తిని రాగలత చాల నేర్పుగా దక్షతతో కాపాడింది అతను కీర్తి శిఖరాలకు చేరుకొని రాగలతను పెళ్ళాడాలని నిశ్చయానికి చేరుకున్నాడు కీర్తి శిఖరం చేరిన రాత్రే అతను పక్షవాతంతో పడిపోయాడు రాగలత అతనికి రెండున్నర సంవత్సరాలయి నిరవధికంగా సేవ చేసింది ఆమెను వివాహ మాడాలన్న అతని కోరిక తీరకుండా మిగిలి పోయింది కాని, అతడేమి ఆమెకు లోటు చేయదలచుకో లేదు తన యావదాస్తిని ఆమెకు రాసి యిచ్చాడు రాగలత మాత్రం ఈ ఆస్తి నాగభూషణం పేరు నిలిచే విధంగా ధర్మ కార్యాలు చేయాలని ఒక నిశ్చయానికి వచ్చింది వాటి వివరాలు ఆమే చెప్తుంది' అన్నాడు రాజశేఖరం

నాగభూషణం గారు నాకిచ్చిన ఈ ఆస్తి సద్వినియోగం చేయాలని నా అభిప్రాయం గౌతమీ రక్షాసమితి వారు రాజమహేంద్రవరంలో రెండు అనాథ బాలల హాస్టళ్ళు నడుపు తున్నారు వారికి కొవ్వూరులో కూడా ఒకటి నడపాలని ఉద్దేశమున్నట్లు తెలిసింది నాగభూషణం గారి యింటి ప్లాను ఈ కాగితాలలో నే ఉంది ప్రస్తుతమున్న యింట్లో క్రింది భాగంలో పాతిక మంది విద్యార్థు లుండడానికి సరిపోతుంది మేడమీద నున్న రెండు గదులలోను, ఒకదానిలో వార్డెను ఉండడానికి, రెండవది ఆఫీసు కింద వినియోగించడానికి బాగుంటుంది ఆదిశేషయ్య గారిని ఆ విధంగా గిఫ్టు డీడ్ తయారు చేయమని కోరుతున్నాను ' అంది రాగలత

'మరొక్క విషయం కూడా చెప్పవలసివుంది పెరట్లో వున్న ఖాళీ జాగాలో డార్మిట్రీ కట్టిస్తే మరొకపాతిక మందికి చోటు దొరుకుతుంది ఆ పనికోసం అదనంగా ఒక లక్ష రూపాయలుకూడా ఆమె యిస్తారని నేను ఆశిస్తున్నాను' అన్నాడు రాజశేఖరం

రాగలత రాజశేఖరం వేపు ఓ అయిదు నిమిషాలు చూచింది

'ఆదిశేషయ్యగారు—ఆవిధంగానే కానియ్యండి'

ఆ యింటిని "నాగభూషణం హాస్టల ని పిలిచే షరతుకూడా చేర్చండి ఆవిధంగా ఆ యిల్లు, డబ్బు సద్వినియోగమౌతవి అంది రాగలత

"నాగభూషణం నమ్మిన నాటక కళకు సహాయం చేయడానికి రాగలత నిశ్చయించింది ఆ వివరాలు కూడా ఆమే చెప్తుంది' అన్నాడు రాజశేఖరం

వివరంగా చెప్పడానికేమిలేదు మిగిలిన రెండు లక్షల రూపాయలు, 'మహానట బిరుదం ప్రతీ ఏటా ప్రదానం చేస్తున్న నాట్యభారతీ సంస్థ వారికి విరాళంగా యిస్తున్నాను వారు ఆ ధనం ఫిక్సిడ్ డిపాజిట్లో వుంచి, దానిమీద వచ్చిన వడ్డీతో ఒక బంగారు పతకం, నగదు బహుమతి మహానట" బిరుదం పొందినవారికి నాగభూషణం పేర ఏర్పాటు చేయవలసింది"

"మీకి ఆస్తిలో ఏమి మిగలలేదే' అన్నారు ఆదిశేషయ్యగారు

నా కీ ఆస్తి ఏమి అక్కరలేదు బి ఇడి పాసయ్యాను ఏదేనా ఉద్యోగం చేసుకొని బతగ్గలను అతని కష్టార్జితం, మేనత్త యిచ్చినది మంచి పనులకుపయోగిస్తే అదే పదివేలు" అంది రాగలత.


రాగలత చెప్పిన వాటికి మరికొన్ని వివరాలున్నాయి. "నాట్యభారతి" వారికిచ్చిన రెండు లక్షల రూపాయలలోను, ఒక లక్ష మీద వచ్చే వడ్డీ "మహానట" బిరుదాంకితుడికి చాలు మిగిలిన రెండవ లక్ష మీద వచ్చే వడ్డీ రంగస్థల నటులలో బీదవారైన వారికి ఆర్థిక సహాయం కింద ఖర్చు పెట్టవలసింది అందరూ మహానటులై పారితోషికాలు పొందలేరు వారు నాటకాలను నమ్ముకుంటే చివరిదశలలో మరీ యిబ్బందిపడతారు అట్టివారికి నాగభూషణం నిధి నుండి సహాయం అందజేసే బాధ్యత నాట్యభారతి వారిదే" అన్నాడు

మూర్ఖుల వింతధోరణి

మూర్ఖులలో వివిధ పద్ధతుల వారు కానవస్తారు. కొందరికి బొత్తిగా వివేకం ఉండదు కొందరు చదువుకున్నా, తాము చదివిన వాటిని సరిగా అర్థం చేసుకోక అనేక అనర్థాలకు గురి అవుతూ ఉంటారు కొందరికి తెలివితేటలు వున్నా యుక్తాయుక్త వివేకం ఉండదు. అట్టి వారు తెలిసీ, తెలియని వారన్న మాట! వాళ్ళకు ఎలా తోస్తే అలా చేస్తారే కాని యితరులు చెప్పే మంచిని గ్రహించలేరు అలాటి వారిని బట్టే "తెలిసియు, తెలియని నరుదెల్ల బ్రహ్మదేవుని వశమే!" అనే లోకోక్తి ఏర్పడింది.

తమ వంటి మూర్ఖుల ప్రోత్సాహం వల్లగాని, స్వయంగా గాని అట్టి వారికి పట్టుదల ఏర్పడడం కూడా సహజం ఆ పట్టుదల వల్ల వారికి దయా దాక్షిణ్యాలు నశిస్తాయి దాని వల్ల యితరులకు తీరని అపాయం, ఉపద్రవం కలుగితే వారికి చీమ కుట్టినట్లయినా ఉండదు.

ఇట్టి వారి మూర్ఖ ధోరణిని రూపుమాపుటకు ప్రయత్నించాలి. ఇట్టి ధోరణి వల్ల ఇతరులకు హాని కలగడమే కాకుండా, తమకి హాని కలుగుతుందని గ్రహించేటట్లు చేయాలి. సహృదయులైన ఉత్తములే దానికి పూనుకొనవలసి ఉంటుంది. ఇతరులు "మనకేం పట్టింది" అని ఉపేక్షిస్తారు. కుటిల ప్రవృత్తి గలవారు, ఇలాటి వారికి ప్రోత్సాహ



మిస్తూ ఉంటారు "అసలె కోతి. కల్లు తాగింది కూడా. ఇక మీద దాని ప్రవృత్తి ఎలా ఉంటుంది!" అనే రీతిగా ఆ ప్రోత్సాహం వల్ల యీ మూర్ఖులు విజృంభిస్తారు అప్పుడు, తనవాడూ, పయివాడూ అనే విచక్షణ గాని, ఇది మంచి, ఇది చెడ్డ" అనే ఆలోచన గాని ఉండదు సంఘ విద్రోహ శక్తుల ప్రేరణతో వీరు ఎలాటి అత్యాచారాల కయినా సిద్ధపడతారు. మత దురహంకారం దీనికి తోడ్పడితే ఎన్నో దుర్ఘటనలు సంభవిస్తాయి. హత్యలు కూడా జరుగుతాయి. ఏమీ యెరుగని అమాయక ప్రజలు ప్రాణాలు పోగొట్టుకోవలసి వస్తుంది. ఇలాటి దుర్ఘటనలను మనం ఎన్నింటినో వింటూ ఉన్నాము. చూస్తున్నాము కూడా.

ఇట్టి మూర్ఖుల వల్ల దేశానికీ, ఆ మూర్ఖత ఉన్న వారికీ కలిగే అపాయాన్ని గుర్తించి దేశ క్షేమం కోరేవారు, వారి చర్యలను నిలిపి వేసేటందుకు గట్టి ప్రయత్నం చెయ్యాలి ఈ మూర్ఖుల్లో తెలివితేటలు ఉన్నందు వల్ల, వాటిని సరియైన మార్గంలో ప్రవేశ పెట్టడానికి ఎడతెగని కృషి చెయ్యాలి "ఇట్టివి నశించాలి" అనే నినాదాల వల్ల, ప్రయోజనం ఉండదు ప్రయత్నాల వల్ల వారి బుద్ధి మారడానికి అవకాశం ఉన్నది. దేశంలో ఐకమత్యం ఏర్పడి అత్యాచారాలు నశించాలంటే ఇట్టి మూర్ఖతను వేళ్లతో కూడా పెల్లగించాలి. దీనికి ప్రజల తోడ్పాటు కూడా ఎంతో అవసరం.

బులుసు వేంకటరమణయ్య

రాజశేఖరం.

రాగలత అతని సలహాకు అడ్డు చెప్పలేదు

ఆవిధంగా రాతకోతలయిపోయాయి ఎవరికాగితాలు. చెక్కులు వాళ్ళు తీసుకొని సెలవుతీసుకోడానికి నిలబడ్డారు

"నాగభూషణం ఇంట్లో రెండు అలమరాలలో రమారమి పదిహేను వందల పుస్తకాలు–నాటకాలు, నాట్య శాస్త్ర గ్రంథాలు ఉన్నాయి వాటిని అలమరాలతో సహా నాట్యభారతివారికి యిప్పించమని జ్ఞానానందస్వామివారిని కోరుతున్నాము అన్నాడు రాజశేఖరం

రాగలత తన ఆమోదం తెలిపింది

ఇద్దరూ లాడ్జి చేరేసరికి రాత్రి ఎనిమిది గంటలయింది

నాగభూషణం చనిపోయిన తరువాత వాళ్ళిద్దరూ కొవ్వూరు వెళ్ళలేదు రాజమండ్రిలో నే లాడ్జి తీసుకొని సత్రవులో కర్మ చేయించారు పన్నెండో రోజు రాత్రికి అన్ని పనులూ అయిపోయాయి

రాగలతా! నేను వచ్చిన పని అయిపోయింది ఇకమీద నువ్వు చెప్పేది విని ఆవిధంగా చేయాలి'

'నువ్వా?

"అవును నేనే! నాగభూషణం బాధ్యత నుండి ముక్తి పొందావు నీ ఆలోచనలకు అనుగుణంగా నడుచుకోడం నా ధర్మం"

"అయితే విను నాకు రెండే దారులున్నాయి మొదటిది– ఉద్యోగానికి ప్రయత్నించి మా అమ్మతో ఉండడం ఉద్యోగం చేయవచ్చు కాని మా అమ్మతో ఉండడం సరిపడదు మా అమ్మ నుండి తప్పించుకోడానికి ఏ అయ్యనో చేసుకోవాలి '

'సుందరకాండ లో సీతాదేవి రెండు మాటలంటుంది తానూ, రామచంద్రుడూ, సువర్చలా సూర్యులకు మల్లే, శచీదేవి ఇంద్రులకు మల్లే, అరుంధతీ వశిష్ఠులకు మల్లే, రోహిణీ శశాంకులకు మల్లే, లోపాముద్ర అగస్త్యులవలె, సుకన్యా చ్యవనులవలె, సావిత్రీ సత్యవంతుల వలె, శ్రీమతీ కపిలుల వలె, దమయంతీ సేదాసులవలె, కేశినీ సగరులవలె, దమయంతి నలులవలె–ఆదర్శదంపతులమని, తన చుట్టూ ఉన్న రాక్షసస్త్రీలతో చెప్తుంది అందులో ఒక రాక్షసస్త్రీ అంటుందికదా, రాముడిని విడిచి ఓ సీతా రావణుని పెళ్ళాడు అప్పుడు మీ రిద్దరూ ఎలా వుంటా రంటే అగ్నిదేవుడు స్వాహాదేవి వలె, శచీదేవి– ఇంద్రుడు వీరి వలె మీరు దంపతులుగా పేరొందుతారు సవ్యమైనా, అపసవ్యమైనా, స్త్రీ పురుషుల మధ్య దాంపత్యం సర్వశ్రేయమని వీరి అభిప్రాయం నాదికూడా అంతే '

"ఓ రాజశేఖరా! నీ అభిప్రాయాని కీ రాగలత ఎదురుచెప్తుందా? అంది రాగలత రాజశేఖరం కంఠం మీద చేతులు బిగిస్తూ


(అయిపోయింది)

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

దేశవ్యాప్తంగా ఈనాడు ఎక్కడ చూసినా పిల్లలపై జరుగుచున్న అత్యాచారాలు, నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి ఖచ్చితమైన వివరాలు (గణాంకాలు) లభ్యం కాకపోవడానికి కారణం ఎక్కువ సంఖ్యలో జరిగే నేరాలు బయటకు తెలియకపోవడము, తెలిసినా సరి అయిన శిక్షలు పడకపోవడము విచారించవలసిన విషయము ఏమిటంటే వీళ్ళు ఎక్కువ నిరాదరణకు గురి అయ్యేది తల్లితండ్రుల నుండి మరియు దగ్గిర బంధువుల వల్లనే అంటే ఆశ్చర్యం కలుగక మానదు.

గుజరాత్ రాష్ట్రంలోని హసన్ నగర్ అనే గ్రామంలోని కాలాజీ పటేల్ అనే బాలుని దీన చరిత్ర వింటే తల్లి తండ్రులు పిల్లల పట్ల ఇంత పైశాచికంగా వ్యవహరించగలరా అన్న అను



మానంతో పాటు పెరుగుతున్న నాగరికతతో మనం ఎటు వైపు పయనిస్తున్నామన్న అనుమానం కలుగకమానదు వ్యవసాయం వృత్తిగా గల కుటుంబంలో పుట్టిన ఈ 'కాలాజీ అనే బాలుడు పుట్టుకతో అందుడు 18 సంవత్సరములపాటు ఈ బాలుడు తల్లితండ్రులచే సంకెళ్ళు వేయ్యబడి, చీకటి గదిలో బందింపబడి మాట్లాడే తోడు లేక ఒంటరిగా, అట్టలుగా పెరిగిన తలతో, వాడిగా పెరిగిన గోళ్లతో బయంకరంగా అడవి మృగం కంటె హీనంగా పెరిగాడు 18 సంవత్సరములు వచ్చినప్పటికీ నడుపలేక, మాట్లాడలేక నరకం అనుబవించాడు ఒక సంఘ సంస్కర్త యిది గుర్తించి ఆ బాలుణ్ని బయట ప్రపంచంలోకి తీసుకు వచ్చినప్పటికీ అతడు

బాధ్యత మనందరిదీ

జీవితంలో అమూల్యమైన 18 సంవత్సరముల కాలాన్ని పోగొట్టుకున్నాడు దీనికి కారణం ఎవరు? ఖచ్చితంగా అతని తల్లితండ్రులు ఈ విధమైన శిక్ష అనుబవించడానికి కారణం అతడు గుడ్డివానిగా పుట్టడమే!

ఇంట్లోనూ, బయటే కాదు స్కూళ్లలో కూడ వీరు అనేక రకములైన చిత్రహింసలకు గురి అవుతున్నారు. మంచి బుద్ధులు నేర్పించవలసిన కొందరు గురువులే బాద్యతలను విస్మరించి "దెబ్బలకు దెయ్యం వదులుతుందన్నట్లు" మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారు. అహ్మదాబాదలోని ఒక ప్రైమరీ స్కూల్‌లో టీచర్ నోటి మీద కొట్టడం మూలంగా ఒక బాలుడు శాశ్వతంగా మూగవాడై పోయాడు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ విధమైన శిక్షలు నిరోధించినప్పటికి ఆచరణలో ఇవి అమలు కావడంలేదు.

మైనరు బాలికలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలు మరింత హీనమైనవి. చాలావరకు యిటువంటి నేరాలు వెలుగులోనికి రావడంలేదు. అందుకు కారణం తద్వారా వారికి జరిగే న్యాయంకంటే నష్టమే ఎక్కువ కాబట్టి ఒకానొక సంఘటనలో మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ప్రభుత్వం వారిచె నడుపబడుతున్న ఆదివాసులకు చెందిన రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన 6 నుండి 10 సంవత్సరములు వయసుగల 14 ఉంది బాలికలను ఆ స్కూలు సూపరింటెండెంట్ మరియు వంటవాడు మానబంగం చేసారన్న విషయము బొంబాయి విధాన సభలో ప్రకటించినపుడు సభ్య ప్రపంచం సిగ్గుతో తలవంచుకోవలసి వచ్చింది

ఇంటిలోనూ, బయటా అనేక రకాలుగా నిరాదరణకు గురి అవుతున్న పిల్లలు స్వేచ్ఛకై పోరాట పడటం తద్వారా నేర ప్రవృత్తులకు లోనవుతున్నారు రోజు రోజుకు పెరుగుతున్న బాల నేరస్తుల సంఖ్యల ఇందుకు ఉదాహరణ

ఈ అత్యాచారాలకు ఆధునిక జీవనంలో పెరిగిపోతున్న ఒత్తిడులు ముక్కలైపోతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, ఉద్యోగాలు చేస్తున్న (చేయవలసి వస్తున్న) తల్లి తండ్రులు, పెరిగిపోతున్న విడాకులు, మద్యపానం, ఉద్యోగ మరియు వివాహ విషయాలలో నిరాశ, నిస్పృహలు మరియు తల్లితండ్రుల



మానసిక పరిస్థితులు కారణాలుగా చెప్పవచ్చును. కారణాలు ఏమైతేనేం బలి అయిపోయేది మాత్రం అబం శుబం తెలియని చిన్నారి పాపలు

ఈ నేరాల్నుంచి పిల్లలను కాపాడడానికి చిల్డ్రన్స్ ఏక్ట్ (1948) ఏర్పరిచినప్పటికి ఈ నేరాలు పునరావృతమవుతూనె ఉన్నాయి కారణం దీనిని సక్రమంగా అమలు చెయ్యడానికి ప్రత్యేకమయిన విబాగం పోలీసు వ్యవస్థలో లేకపోవడమే!

ఒక కవి చెప్పినట్లుగా పాపలు మంచికి రూపాలు దేవుడి గుడిలో దీపాలు ఈ దీపాలు ప్రకాశవంతంగా వెలిగి, ఆ వెలుగులతో దేశమంతా కాంతివంతం కావాలంటే, ఆ దీపాలు సక్రమంగా వెలిగేటట్లు చూడవలసిన బాద్యత మనందరిదీ కాదంటారా?!

- ఎల్. రఘుబాబు,
ఖైరతాబాద్. హైదరాబాద్ □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

పిన్ కోడ్

హైదరాబాద్ నోట్‌బుక్

కొండపల్లి శేషగిరిరావుకు మాడపాటి సుకుమార్ అవార్డు

మాడపాటి వారి కుటుంబంలోని ప్రతి వారు ధన్య జీవులు ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంత రావు గారు హైదరాబాద్ రాష్ట్ర ప్రజల సర్వతో ముఖ వికాసానికి చేసిన సేవ, స్వాతంత్ర్యా నంతరం, ఆంధ్ర రాష్ట్రావతరణానంతరం విశాలాంధ్ర నిర్మాణం కోసం చేసిన సేవ ఆంధ్రావళి విదితం ఆయన సతీమణి శ్రీమతి మాణిక్యాంబగారు, భర్తకు అన్ని విధా‸ బాసటగా వున్న వీర నారీమణి అకాల మరణం చెందిన వారి కుమారుడు శ్రీ సుకుమార్ పేర ఎన్నో సంస్థలు స్థాపించారు కోడలు శ్రీమతి సుజాత గారు తమ భర్త పేరును చిరస్థాయి చేయడానికి ఎన్నో సత్కార్యాలు చేస్తున్నారు ఆ సత్కార్య పరంపరలలో ఒకటి శ్రీకృష్ణదేవరాయాంధ్ర బాషా నిలయం నిర్వహిస్తున్న శ్రీ మాడపాటి సుకుమార్ స్మారకోపన్యాసావళి ఈ ఉపన్యాసావళి కింద భాషా నిలయం పలువురు ప్రముఖులతో ఉపన్యాసాలు చేయించి, సత్కరించేది ఇప్పుడు ఏటా ఒక కళా కారుణ్ణి గాని విద్వాంసుని గాని రచయితను గాని, కవినిగాని వేయిన్నూట పదార్లు, మెమెంటో, శాలువలతో సత్కరించాలని నిశ్చయించి దీనికి మాడపాటి సుకుమార్ స్మారక అవార్డ్ అని పేరు పెట్టింది దీనిని తొలిసారిగా ఒక కళా కారునికి ఇచ్చి సత్కరించాలని నిర్ణ యించింది ఈ సముచిత నిర్ణయం మేరకు మే 6వ తేదీ సాయంకాలం భాషా నిలయంలో ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది ఆంధ్రప్రభ దిన పత్రిక సంపాదకులు శ్రీ పొత్తూరు వేంకటేశ్వరరావు గారు అధ్యక్షత వహించారు ప్రారంభంలో బాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం ఎల్ నరసింహారావు స్వాగతం చెబుతూ అవార్డు వివరాలు తెలిపారు మాడపాటి కుటుంబం వారిచ్చిన ధనంతో కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం పై అంతస్తులో ఆడిటోరియం నిర్మించామని తెలిపారు వారి ధనంతో నే ఈ అవార్డు ఏర్పాటు చేశామని, ఇది అవిచ్ఛిన్నంగా సాగుతుందని అన్నారు బూర్గుల రామకృష్ణరావు అవార్డును కూడ ఏర్పాటు చేయదలచా మన్నారు అధ్యక్షులు శ్రీ పొత్తూరు వేంకటేశ్వరరావు మాడపాటి కుటుంబ త్యాగ నిరతిని వివరించిన మీదట శ్రీ పి డి రావుగారు (రిజర్వు బ్యాంకు ఆఫీసర్) శ్రీ కొండపల్లి శేషగిరిరావుగారి చిత్ర కళా కౌశలం గురించి గంట సేపు ప్రసంగించారు శేషగిరి రావుగారి చిత్రాలలో ప్రకృతి పౌరాణిక, మూర్తి, కుడ్య, సాంఘిక, బావ ప్రధాన చిత్రాలున్నాయని, బృహత్తర 'కుడ్య చిత్రాలు నిర్మించడంలో ఆయన నిపుణులని అన్నారు కళా సాంకేతిక దృష్టితో శేషగిరి రావు కళా ఖండాలు అసమానమని , కళాదృష్టి అంతర్ముఖత్వం, ఆధ్యాత్మిక సాంఘిక ప్రయోజనం మున్నగు వివిధ దృష్టులు ఉన్నాయని, క్యూబిజం రియలిజం సాంప్రదాయకత మున్నగు పద్ధతులలో అసంఖ్యాక చిత్రాలురచించారని అన్నారు పిదప శ్రీ శేషగిరిరావు సరికొత్తగా రచించిన అశ్వారూఢయై రణరంగానికి బయిలు దేరిన ఝాన్సీరాణి చిత్రాన్ని బాషానిలయం అధ్యక్షులు శ్రీ అవ్వా సత్యనారాయణ ఆవిష్కరించారు తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీ రాజ్ శాఖా మంత్రి మాన్యశ్రీ కరణం రామచంద్ర రావు శ్రీ శేషగిరి రావుకు కాశ్మీర శాలువతోను, చందన పుష్ప ఫలాలతోను, మెమెంటోతోను సత్కరించి అవార్డు బహూకరించారు ప్రముఖ గ్రంథాలయోద్యమ నాయకులు శ్రీ కోదాటి నారాయణరావు, ప్రముఖ కవి తత్వవేత్త డాక్టర్ అరిపిరాల విశ్వం శేషగిరిరావును ప్రశంసిస్తూ శుభాకాంక్షలు అందజేశారు కళలకు ఆదరణ తగ్గుతూందని, ప్రభుత్వం ప్రోత్సహించాలని శ్రీ కోదాటి అమాత్యులను కోరారు కళను గురించి పత్రిక అవసర మన్నారు అవార్డు గ్రహీత శ్రీ శేషగిరిరావు కృతజ్ఞత తెలుపుతూ, తన కళా జీవితానికి మొట్ట మొదటి నుంచి సహాయం చేసిన వారు శ్రీ మెహ్దీ నవాజ్‌జంగ్ అని, మాడపాటి హనుమంత రావుగారు మున్నగు వారు ప్రోత్సహించారని, తూపరాన్ ఆంధ్ర మహాసభలో కళా ప్రదర్శనానికి తొలిసారిగా వారు అవకాశ మిచ్చారని అన్నారు శ్రీ ఎ వి జనార్దనరావు వందన సమర్పణతో అవార్డు ప్రదానోత్సవం సమాప్త మైంది

"మైమ్"లో దివిజ శిక్షణ శిబిరం

మాటలు లేకుండా చెప్పదలచిన విషయాన్ని కేవలం ఆంగికాభినయం ద్వారా ఎదుటి వారికి అర్ధ మయ్యేలా చెప్పగలిగే ప్రక్రియ మైమ్ చతుర్విధాభినయాలలో వాచికాభినయం మినహాయిస్తే, తక్కిన మూడు ప్రక్రియల సమాహారం మైమ్ అనవచ్చు ఈ నిశ్శబ్ద కళారూప మైన మూకాభినయంలో ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్ట మొదటి సారిగా పిల్లలకు వారం రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని నగరంలోని దివిజ సాంస్కృతిక సంస్థ నిర్వహించింది ఈ శిక్షణ శిబిరం శ్రీకృష్ణ దేవరాయాంధ్ర బాషా నిలయం. మాడపాటి సుకుమార్ బాల విభాగం, దివిజ సాంస్కృతిక సంస్థ సంయుక్తంగా గడచిన ఏప్రిల్ 27 నుండి మే 3వ తేదీవరకు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో తరగతులను ప్రముఖ మైమ్ కళాకారులు శ్రీ జెన్ని,మధు ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలు శ్రీ భిక్షు, ప్రముఖ చిత్ర కారులు శ్రీ ఆనంద్, మూకేంద్రజాల కళాకారులు శ్రీ చొక్కాపు వెంకటరమణ, మేకప్ కళాకారులు శ్రీ గోపాలకృష్ణ నిర్వహించారు శ్రీ డి ఎస్ దీక్షిత్ డైరక్టర్‌గా వ్యవహరించారు ముగింపు సభకు అధ్యక్షత వహించిన శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం ఎల్ నరసింహరావు తమ ప్రసంగంలో పిల్లలలో అభినయ కళ పట్ల ఆసక్తి, అభినివేశం కలుగడానికి ఇలాటి శిక్షణ శిబిరాలు తోడ్పడు తాయని మాడపాటి సుకుమార్ బాలల విబాగం నుండి ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి సహకారం ఎప్పుడూ వుంటుందని హామీ యిచ్చారు పిల్లలు సహజంగానే మూకాభినయంతో తమ భావాలు ప్రకటిస్తారని, వారికి శాస్త్రీయంగా ఈ పద్ధతిలో శిక్షణ ఇస్తే, వారి మనస్సు, బుద్ధి వికసిస్తాయని శ్రీ తిరుమల రామచంద్ర శుభాకాంక్షలు అందజేస్తూ అన్నారు అంతకు ముందు దివిజ కార్యదర్శి తమ నివేదికలో ఐంద్రజాలికుడు శ్రీ చొక్కాపు వెంకటరమణ సహకారంతో మైమ్, మాజిక్ సమ్మిళితం చేసి, మూకేంద్ర జాలం ప్రయోగం చేయగలిగామని, ఇంకా మైమ్‌లో మరికొన్ని నూతన ప్రయోగాలు చేసి ఈ కళ ప్రజాదరం పొందే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు ఇంకా నటన, ఇంద్రజాలం, మిమిక్రీ, పప్పెట్రీ, చిత్రకళలలో కూడ శిక్షణ శిబిరాలు నిర్వహించ దలచామని అన్నారు పిదప అధ్యక్షులు మైమ్ శిక్షణ పొందిన వారికి పుస్తకాలు బహూకరించారు

ఉపశ్రుతి :–

అఖిల భాషా కమిషన అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు గారికి శుభ లేఖ అందిస్తూ, అంతా వైష్ణవం – అన్నాను నేనూ వైష్ణవుణ్నే సర్వ ధర్మాన్ పరిత్యజ్య వరకు వచ్చాను– అంటూ ఆయన ఛలోక్తి విసిరారు

–తిరుమల రామచంద్ర

ఇటీవల శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ప్రముఖ చిత్ర కారులు శ్రీ కొండపల్లి శేషగిరిరావుకు ఆం ప్ర పంచాయితిరాజ్ శాఖమంత్రి శ్రీ కరణం రామ చంద్రరావు మాడపాటి సుకుమార్ అవార్డు ప్రదానం చేస్తున్నప్పుడు తీసిన ఫొటో బాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం ఎల్ నరసింహారావు, అధ్యక్షులు శ్రీ అవ్వా సత్యనారాయణరావు గార్లని కూడా చిత్రంలో చూడవచ్చు



అపీ - ఇపీ - అన్నీ

"తిరగబడ్డ భూమి"కి నూతలపాటి సాహితీ సత్కారం

గంగాదరం సాహితీ కుటుంబం (రిజి) ప్రతి సంవత్సరం మే 29న శ్రీ నూతలపాటి గంగాదరం వర్ధంతి నాడు అందజేస్తున్న నూతలపాటి సాహితీ సత్కారం యీ సంవత్సరం శ్రీ ఉప్పల నరసింహం కథాసంకలనం తిరగబడ్డ భూమి కి లభించింది ఆరుగురు సలహా సంఘ సభ్యులు మరియు ముగ్గురు న్యాయ నిర్ణేతల నిర్ణయం ప్రకారం యీ అవార్డు యివ్వబడింది 29 మే నాడు చిత్తూరులో జరిగే శ్రీ గంగాదరం 12వ వర్ధంతి సభలో రచయితకు రు 1500/-లు, యోగ్యతా పత్రం యివ్వబడుతుంది కథా సంకలనాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలుగా డా ఎల్ కన్నయ్య నాయుడు డా బి భాస్కర చౌదరి, శ్రీ కలువ కొలను సదానంద వ్యవహరించారని కార్యదర్శి ఎస్ ముని సుందరం తెలియ జేస్తున్నారు ☐

ఉత్తరాలు

(7 వ పేజీ తరువాయి)

సీరియల్స్

జి బవానీ కృష్ణమూర్తి గారి ప్రత్యూష పవనాలు సీరియల్ నన్నెంతగానో ఆకట్టుకుంది సీరియల్‌లో ప్రఫుల్ల పాత్ర చాలా బాగుంది ఇటువంటి సీరియల్‌ను పాఠకులకు అందజేస్తున్న రచయిత్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

—యస్ పద్మజ, నందమూరు

వ్యాసాలు

ముచ్చెర్ల అరుణ ముఖచిత్రంతో వెలువడిన సంచిక అత్యంత మనోహరంగా వుంది ప్రయోగవాద పితామహుడు అజ్ఞేయ వ్యాసం ప్రయోజనాత్మకంగా వుంది అలాగే గర్భిణీలు చిగుళ్ళ జాగ్రత్త!! వ్యాసం విజ్ఞానదాయకంగా ఉంది

—మోదేకుర్తి సత్యనారాయణ అన్నవరం

శీర్షికలు

ముచ్చర్ల అరుణ ముఖచిత్రం బాగుంది చిన్నారి బాలల దీనగాథలలో ప్రచురించిన తనూజగారి వ్యాసం చదివితే కొందరయినా మారవచ్చును —రావెళ్ళ ప్రసూనాంబ, బలిజేపల్లి

★ ★ ★

చిన్నారి బాలల దీనగాథలు శీర్షికన ప్రచురిస్తున్న కథలూ వ్యాసాలు వారి హీన స్థితిని తెలియపర్చి మనసును కలవర పరుస్తున్నాయి

—సాయిని రాజా నేలకొండపల్లి

★ ★ ★

గర్భస్థ శిశువు చెప్పిన కథలు వెరైటీగా ఉంటున్నాయి

—మేకా శ్రీధర్‌కుమార్, మండపేట ☐

సాధ్యం కాదు రాజీవ్ గాంధీ దుస్తులు లేకుండా కనబడిన నాడే రాజు గారవ్వయి పోయారు

శ్రీమతి ఇందిరాగాంధీ పరిస్థితి వేరుగా ఉండేది ఆమె ఎన్నడూ తాను స్వచ్ఛమైన వ్యక్తినని గప్పాలు కొట్టలేదు ఆమె లంచగొండిగానే ఉండేవారు తమను లంచగొండి అని ప్రజలు బావించినా లెక్క చేసేవారు కాదు లంచగొండితనం అంతర్జాతీయంగా ఉన్న లక్షణం అని ఆమె అంటూ ఉండేవారు ఇంకోరకంగా చెప్పాలంటే అది ప్రపంచంలో ప్రతి ఒక్కరూ లంచగొండులే అయినప్పుడు నేను మాత్రం ఎందుకు కాగూడదు అని అడగడంతో సమానం నిజానికి ఆమె రాజకీయ బలంలో ఒక అంశం ఈ లంచగొండి తనమే మీరు ఒక లంచగొండితో వ్యవహరిస్తున్నారని తెలిసినప్పుడు ప్రతి విషయమూ పూర్తిగా లౌకిక విషయాల దగ్గరికి వస్తుంది దీనికెంత దానికెంత అని సూటిగా వ్యాపారం చేయవచ్చు ఒక దశాబ్దం పైగా ఫిలిప్పైన్స్‌లో ఫెర్డినాండ్ మార్కోస్ చేసిందదే వేరే చోట్ల బనానా రిపబ్లిక్కులలో దేశాధినేతలు చేస్తున్నదదే

కాంగ్రెస్ (ఐ) రాజకీయ వేత్తలకు ఇప్పుడిక తమ నాయకునితో వ్యవహరించడం చాలా సులభమయి

న్యూఢిల్లీ లేఖ

(4 వ పేజీ తరువాయి)

సటువంటి విషయమవుతుంది ఎందువల్లనంటే ఆయిన, వాళ్ళు ఇక ఒకే బాష మాట్లాడుతుంటారు జె బి పట్నాయక్ వంటి మనుషుల అజేయత్వం గురించి ఆశ్చర్య పడుతున్నటువంటి మాలాటి వాళ్ళకు ఇప్పుడు ఆయన ఇన్నాళ్ళూ ఎలా నదుపుకు వచ్చారో తెలిసి పోయింది డబ్బు ఒక విశ్వవ్యాప్తమయినటువంటి బాష దానికదిగా అది దుబాసీలను రద్దు చేస్తుంది అది విషయాలను సులభతరం చేస్తుంది అది ప్రదాన మంత్రులను, ముఖ్య మంత్రులను, వ్యాపారస్తులను, సంపాదకులను కొనగలుగుతుంది అత్యున్నత స్థానాలలో డబ్బు చేతులు మారేటటువంటి దేశంలో ప్రతి వస్తువూ– ప్రతి మనిషీ – ఒక అరటి పండు స్థాయికి దిగి పోవటం జరుగుతుంది ఇట్లా మనం వస్తువులుగా దిగజారి పోవడం సిగ్గు చేటయిన విషయమే కాని ఒక వ్యక్తిని కేవలం ఆయన ఆతల్లికి కొడుకయినందు వల్ల మాత్రమే మన నాయకుడిగా ఎన్నుకున్నందుకు మనం చెల్లించ వలసిన మూల్యం అది

అస్థిరత గురించి వినబడుతున్న మాట లన్నీ అబద్ధాలు మొన్న ఒక రోజు పార్లమెంటేరియన్స్ ఫర్ గ్లోబల్‌యాక్షన్ అనే సంస్థ (దాని అర్థం ఏమన్నా కానీండి) ఢిల్లీలో యుద్ధ వ్యతిరేక సమావేశం జరపడం కోసం కలుసుకుంది ఆ సమావేశంలో ప్రసంగించ నున్నదెవరు? ఇంకెవరు ప్రదానమంత్రి స్వయంగా ప్రసంగిస్తారు ఎన్నో రక్షణ లావాదేవీలలో జోక్యం ఉన్నటు వంటి ఆయనకు యుద్ధాల గురించి పూర్తి పరిజ్ఞానం ఉండి ఉంటుంది కాని మీరు రక్షణ కంట్రాక్టులు చర్చిస్తూ, పనిలో పనిగా డబ్బు చేసుకుంటూ, మరోవైపు శాంతి గురించి, సౌభ్రాతృత్వం గురించి ఉపన్యాసా లివ్వడం పొసగుతుందా? మరి డబ్బు, శాంతి అనేవి రెండూ రెండు విబిన్నమైన కార్య కలాపాలు, ఆ రెంటి మద్య సంబందాల్ని నెలకొల్ప డానికి ప్రయత్నించడం మూర్ఖత్వమే అవుతుంది

తోటి బస్సు ప్రయాణీకుని నుంచి కొన్ని రూపాయలని కొట్టేసిన ఒక జేబు దొంగకు మూడు నెలల జైలు శిక్షపడుతుంది మరి కోట్ల రూపాయలు కొట్టేసిన వాళ్ళ సంగతేమిటి? ఇటువంటి తమాషా ప్రశ్న అడిగితే అలాంటి సమాదానమే వస్తుంది మరి ☐



చౌకరకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య బోలెడు తేడా ఉంది...అందుకే కొనాలి నాణ్యమైన సర్ఫ్.
"త్రూంచి చూస్తే మీకే తెలుస్తుంది—సర్ఫ్ యొక్క పవర్ ప్యాక్డ్ ఫార్ములా మీ డబ్బుకి మించిన విలువ ఇస్తుందని".
డబ్బుకి మించిన విలువా? అసలే సర్ఫ్ ఖరీదైనది కూడా కదా?
"చూడండి. దీనివల్ల ఎంత ఎక్కువ లాభమో గ్రహించారా మీరు. కేవలం సర్ఫ్ మాత్రమే నా బట్టల్ని అతి తెల్లగా ఉతుకుతుంది. పైగా వాటిని సంరక్షిస్తుంది కూడా. అంచేత అవి కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి. అంటే ఇంక ఆదాయే ఆదా. అందుకే డబ్బుకి మించిన విలువ ఇస్తుందని అన్నాను నేను".
సరేగానీ, లలితగారూ, ఆ మాత్రమే చాలంటారా మీరు?
"అబ్బే. ఇంకా ఎంతో వుంది! ఒక కిలో చౌక రకం పౌడర్ ఎంత వుంటుందో అంత ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో ఉంటుంది. అంటే ఒక కిలో చౌక రకం పౌడర్ ఉతికేటన్ని బట్టల్ని అర కిలో సర్ఫ్ ఉతుకుతుందన్నమాట.
అంటే సర్ఫ్ నుంచి మీరు
మరింత లాభం
పొందుతున్నట్లుగా మరి"
1 కిలో చౌక రకం పౌడర్
½ కిలో సర్ఫ్
అంటే, కొనేందుకు సర్ఫ్‌ని మించినది లేదన్నమాట!
"అందులో సందేహం ఏముంది? సర్ఫ్ మరెంతో తెల్లగా ఉతుకుతుంది. మరే మామూలు పౌడర్లకన్నా రెట్టింపు బట్టల్ని. చౌక రకంవి కొనడానికీ, మంచి నాణ్యమైనవి కొనడానికీ మధ్య బోలెడు తేడా ఉంది. అందుకే సర్ఫ్ కొనడంలో మరింత వివేకం ఉంది".
Surf



దూరదర్శనం

లత

నరసింహమూర్తి జానపద గేయాల్లో ప్రసిద్ధుడు విష్ణు ఈశ్వర బ్రహ్మ ముగ్గురు అన్నదమ్ములంటా. ఈ భూదేవికి ఆకాశవాణికి వీరె కర్తలంటా అనగానే టి ఎ కాస్త నోరు మూసుకుని నిముషంన్నర తరవాత విప్పింది


చక్రవర్తి

ఎనిమిదవ బాగం ఈ నాటకం కన్నడ డబ్బింగు అని వ్రాసినట్లున్నాను ఒకమ్మాయికి భర్త పోయి చూసిన వాడినల్లా బర్త అనుకుంటుంది – అలాగే చక్రవర్తి మేనేజరుని కూడా బర్త అనుకుంటుంది ఆ ఇంట్లో ఎవరూ ఆమె మాట నమ్మరు చివరకు తండ్రి వచ్చి పిల్లను తీసుకెడతాడు

రామాయణం

ఈవారం దశరథుడు రాముడికి రాజనీతి ఉపదేశించటం బాగుంది కాని, మంధర మేడమీద నుంచి చూసి రామ పట్టాభిషేకం విషయం తెలుసుకున్నట్లు వాల్మీకి కృతం ఈ మందర ప్రజల్లో జొరబడి దీపాలార్పి పళ్ళాలు పడగొట్టి అల్లరి చేసి కైకకి దుర్బోధ చేస్తుంది కైక అద్భుతంగా నటించింది– అయితే రంగనాద కృత్తివాస తులసీదాస కంబ రామాయణాల్లో మందర అల్లరిలేదు దశరథుడు రాముడికి రాజనీతి బోధించటం లేదు అయినా అదీ బాగానే వుంది ప్రజలు పాట పాడుతూ అయోధ్య రావటం వలన వేగం తగ్గింది కథలో

"రామాయణం"లో రాముడుగా అరుణ్ గోవిల్
(ఫొటో · ఎం ఎ మోహనరావు)



ఆదిశంకరాచార్య


ప్రపంచంలోనే సంస్కృతంలో తీసిన మొదటి సినిమా అని నా ఉద్దేశ్యం నాదీ పొరపాటా? కాదను కుంటాను సంగీతం పద్యం శ్రీ డాక్టర్ బాలమురళీ కృష్ణ నిర్మాత జి వి అయ్యర్– శ్రీ శంకరులవారు హిమాలయాల్లో తపస్సు చేసుకుంటుంటే మంచు రాలుతున్న చప్పుడు ఎలా రప్పించడమా అని ఆలోచించి ఒక వేపమండతో తంబురాల్ని మెల్లిగా స్పృశించారట అది ఆయనే స్వయంగా నాతో చెప్పారు– ఆకాశాత్ పతితంతోయం సాగరం ప్రతిగచ్ఛతి ప్రాణం గురించి చెప్పిన శంకరుల సూక్తి శ్రీ ఇది బాలమురళీ గారి గానం అద్భుతం సంస్కృతం లేక పోవటం దేశం కర్మ ఆదిశంకరుల దేవీస్తుతి లాటివి కొన్ని తీసేసారు హేతువాదానికి నిలిచేట్లు శాపాలూ వరాలూ ఇందులో లేవు ఏమైనా ఇలాటి సినిమాలు మనకి రావాలి సంస్కృతం అనే మహానిధి మనకందకుండా మేదో రహిత ఉన్మాద సర్పాలు కావలి కాస్తున్నాయి మనఖర్మ □

చెవిటి వారి జాతీయ టి. టి. పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు విజయం

సమాజంలో వికలాంగులకు స్థానము కల్పించే ఉద్దేశముతో అనేక కార్యక్రమాలు చేపట్ట బడినవి వారికి విద్యాబోధన, జీవన భృతి సంపాదించు కొనుటకు వృత్తి విద్యలు, ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామము, క్రీడలు, వినోదానికి కళలలో ప్రవేశము కల్పించటానికి నాట్యము మొదలగు వాటిలో శిక్షణ యిచ్చు చున్నారు సామాన్యుని కన్న వికలాంగులకు తర్ఫీదు యిచ్చుటకు ప్రత్యేక నేర్పు, ఓర్పు కావాలి వివిధ కళలు, విద్యతో బాటు క్రీడలలో వికలాంగులు ఎంతో ప్రతిభ చూపుటయే గాక కొన్నింటిలో సామాన్యుని కన్న ఎక్కువ నైపుణ్యము కలిగి యున్నారు

క్రీడలలో తెలుగునాట వికలాంగులకు ప్రత్యేక శిక్షణ యిచ్చు ఏర్పాట్లు లేక పోయినా యితరులతో బాటు ఆడి జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలలో ప్రఖ్యాతి పొందిన వారు కలరు

ఇటీవల మద్రాసు కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన చెవిటి వారి జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలుగు బాల



రామకృష్ణ రాజు
ఇంటర్నేషనల్ సింగిల్స్, డబుల్స్ విజేత

బాలికల జట్లు అఖండ విజయం సాధించాయి మన జట్టులో పాల్గొన్న కె మారుతీ ప్రసాద్, ఎ రామకృష్ణం రాజు లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రపంచ వికలాంగుల క్రీడా పోటీలలో మన దేశం తరఫున పాల్గొన్నారు మహిళల విభాగములో ఆడిన మన



మహిళల సింగిల్స్ విజేత సత్య భారత మాత (తెల్ల దుస్తులు)
డబుల్స్ విజేతలు సుధీరరెడ్డి, సత్యభారత మాత

సుధీరరెడ్డి, సత్య బారతమాత కూడా అంతర్జాతీయ పోటీలలో ఆడిన క్రీడా కారిణులు వీరు మన జట్టు విజయానికి సహాయకులు పంజవానీ, సాంఘీ ట్రాఫీలు తిరిగి మన జట్లు కైవసం చేసుకొన్నాయి

మన జట్టు లోనే కాదు యీ పోటీలలో ఆడిన అందరి క్రీడాకారులలో మన మహిళా క్రీడాకారిణి సత్య భరత మాతకు అతి చెవుడు ప్రక్కన ఎంత శబ్దము చేసినా ఆమెకు తెలియదు ఆమెను పలకరించుటకు తట్ట వలసినదే అంతేగాక అవిటి తనము కూడా కలదు పోలియో వలన ఎడమకాలుకు అవిటి తనము వచ్చినది కాని ఆమె తన అవిటితనము, అతి చెవుడు వలన కృశించక, ధైర్యముగా పరిస్థితులను ఎదుర్కొని జాతీయస్థాయి క్రీడాకారిణి అయినది ఇప్పుడు ఆమె వయసు పదహారు ఏళ్ళు 1985లో టేబుల్ టెన్నిస్ ఆడుట మొదలు పెట్టినది సరదాకు, కాలక్షేపానికి ప్రారంభించినప్పుడు తాను జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదగ కలనని ఆమె ఆశించలేదు విశాఖపట్నంలో వివిధ వికలాంగుల పోటీలలో పాల్గొని విజయాలు సాధించినది అందిన ప్రోత్సాహమును, సాధించిన విజయాలతో తృప్తి చెందక రాష్ట్రస్థాయి పోటీలలో ఆడి గెలుపొందినది

మహిళల వికలాంగుల టేబుల్ టెన్నిస్ పోటీలయందు విజయాలకు ర్యాంకింగులో ప్రథమ స్థానము పొందిన యీ బాలిక విశాఖపట్నం ఓంకార్ స్కూలులో పదవ తరగతి చదువుచున్నది హైదరాబాద్‌లో కాని లేక ఏయితర రాష్ట్రములో నైన ఆమె యుండిన ఆమె ప్రతిభకు గుర్తింపు ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహము లభించేది ఆమెలోని ప్రతిభ గుర్తించిన టేబుల్ టెన్నిసు కోచ్ ముక్కామల వెంకటేశ్వరరావు అవిటి, చెవిటి అయిన బారత మాతకు ప్రత్యేక పద్ధతులలో తర్ఫీదు యిచ్చారు

మద్రాసులో జరిగిన జాతీయ పోటీలలో నాల్గవ సీడింగ్ పొందిన సత్య భారత మాత క్రిందటి సంవత్సరము విజేత, ప్రథమ సీడింగ్ పొందిన కేరళకు చెందిన ఆషా సురేష్ పై సెమీ ఫైనల్సులో అఖండముగా ఆడి 22–20, 21–10 విజయం సాధించి అందరి ప్రశంసలు పొందినది ఫైనల్సులో సుధీరరెడ్డి (ఆంధ్ర) పై గెల్చి మహిళల వ్యక్తి గత ఛాంపియన్ షిప్ కైవసం చేసుకొన్నది

సబ్ జూనియర్ విభాగములో ఆంధ్రప్రదేశ్‌కు



మారుతీ ప్రసాద్
డబుల్స్ పార్టనర్

చెందిన రితేష్, హరీంద్రకుమార్ ప్రథమ, ద్వితీయ, స్థానములు గెల్చారు మహిళల సింగిల్స్‌లో హెచ్ సత్య బారత మాత, సుధీరరెడ్డి, డబుల్స్‌లో వరిద్దరు విజేతలు పురుషులలో రామకృష్ణ రాజా గెల్చాడు

–ముకరమ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor: M. Madhava Rao, Chief Editor S. Radhakrishna.
Phones · Business: 61247, 61248, 75569 Editorial · 75667



"రాక్షస సంహారం"లో అర్జున్



'అత్తగారూ జిందాబాద్''లో డాక్టర్ భానుమతీ రామకృష్ణ

బావా మరుదుల సవాల్

ఇద్దరు ప్రాణమిత్రులలో ఒకరు లాయరు మరొకరు పోలీసు అధికారి అవుతారు సందర్భ వశాత్తు ఒకరి చెల్లిలిని మరొకరు ప్రేమించి పెద్దల ఆశీస్సులతో వివాహాలు చేసుకుని బావా బామ్మరుదులు అవుతారు అయితే ఆ నగరంలోని ఓ జమీందారు కేసు విషయమై వృత్తిపరంగా పరస్పరం సవాల్ చేసుకునే పరిస్థితి ఏర్పడింది వారి చెల్లెళ్ళకు దిక్కు తోచక ఖిన్నులవుతారు ఈ సవాల్‌లో చివరికి ఎవరు నెగ్గుతారనేది కథాంశం జూన్ విడుదల" అన్నారు సి వి గణేశ్ ఈయన దర్శకత్వంలో పాలమరశెట్టి అన్నపూర్ణ సమర్పించే క్వాలిటీ పిక్చర్స్ వారి పై చిత్రంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా రాజేంద్రప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాజశేఖర్ వీరి చెల్లెళ్ళుగా రమ్యకృష్ణ కల్పన జమీందారుగా శరత్‌బాబు ఇతర భూమికల్లో జె వి సోమయాజులు కాశీ విశ్వనాథ్ థమ్ వంకాయల పాట్నీప్రసాద్ జీవిత లక్ష్మీప్రియ

సినిమా

(37 వ పేజీ తరువాయి)

నటించారు పద్మజానాయుడు కథకు కాశీ విశ్వనాథ్ మాటలు రాశారు తెర వెనుక వేటూరి శివాజీరాజా స గోపాల్ కొండవనేని పెద లింగేశ్వరరావు ఎస్ వి ఎస్ వీరప్ప కృష్ణారావు జగన్నాధరావు సి హెచ్ వెంకటేశ్వరరావు కృషి చేశారు వి అప్పారావు నిర్మాత

బాల మురళి, ఎం ఎ కల్యాణ చక్రవర్తి

ఒక విజయవంతమైన మలయాళ చిత్రం మాతృక రాజమండ్రి ప్రాంతాలలో పూర్తిగా ఔట్‌డోర్ షూటింగ్ ప్లాన్ చేశాం అన్నారు ఎం రామకృష్ణ ఈయన్ని డైరెక్టర్‌గా పరిచయం చేసే గీతాకృష్ణా కంబైన్స్ చిత్రంలో కల్యాణ చక్రవర్తి నాయకుడు కె వి మహదేవన్ సంగీత దర్శకుడు చింతా రామకృష్ణా రెడ్డి ఎన్ భాస్కరరెడ్డి నిర్మాతలు

జూన్‌లో చిలిపి దంపతులు

పచ్చని సంసారంలో చిన్న చిన్న కలతలవల్ల ఏర్పడ్డ అపోహల కారణంగా ఎడబాటైన భార్యాభర్తలను వారిపిల్లలు ఎలా ఏకం చేశారన్నది ముఖ్య కథాంశం సున్నితమైన హాస్యం కూడా ఉంటుంది అన్నారు అల్లారెడ్డి జగన్మోహనరెడ్డి ఈయన నిర్మాణ సారథ్యంలో పెళ్ళకూరు అమరేంద్రరెడ్డి నిర్మించిన హరిత చిత్ర వారి పై చిత్రంలో చంద్రమోహన్ పూర్ణిమ నూతన్‌ప్రసాద్ వేలు వీరభద్రరావు రావికొండలరావు వై విజయ కృష్ణవేణి నిర్మల విజయవాణి నటించారు. సహ నిర్మాత వెంకట హరీష్ పర్యవేక్షణ వి రామసుబ్బారెడ్డి తెర వెనుక దివాకర్‌బాబు ఆత్రేయ సి నారాయణరెడ్డి సీతారామ శాస్త్రి వాసూరావు టి కోటేశ్వరరావు రాజగోపాల్ ఆంథోని లీలాకృష్ణ ఎం ఎస్ ఎన్ రాజా ఎ వి శేషయ్య సి వి బ్రహ్మయ్య,డి సహదేవరెడ్డి కృషి చేశారు రేలంగి నరసింహారావు దర్శకుడు □

వేయి పడగలు

నా అభిమాన నటుడు వెంకటేష్ ముఖచిత్రంతో వెలువడిన అంధ్రసచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా, అందంగా ఉంది శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి "వేయిపడగలు' నవల చదువుతుంటే ఎంతో అనందంగా వుంది

యం యజ్ఞేశ్వరరావు, పార్వతీపురం

★ ★ ★

మీరు ప్రచురిస్తున్న వేయిపడగలు సీరియల్ నవల ఈతరానికి అమూల్యమైన కానుక శైలి సులభంగా ఉంది అందరికి అర్థమగుచున్నది

ఎ సూర్యనారాయణ, కాకినాడ

★ ★ ★

విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగలు పాఠకలోకానికి మరొకసారి అందిస్తున్నందుకు కృతజ్ఞతలు వేయిపడగలు నవల 'విజ్ఞానసర్వస్వము" అనుటలో సందేహము లేదు

బి గోవర్ధన్, నారాయణపేట

★ ★ ★

శతావధాని, కవిసామ్రాట్, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ గారి వేయి పడగలు సీరియల్ అఖిలాంధ్ర పాఠక లోకానికి వారం వారం సీరియల్‌గా అంధ్రసచిత్ర వారపత్రిక ద్వారా అందజేయుచున్నందుకు మీకు ధన్యవాదములు నవలా రత్నమైన ఈ సీరియల్‌ను మాకు అందజేయుచున్నందులకు మీకు సర్వదా కృతజ్ఞులం ఈ నవలలోని భాష, వాడిన పదములు, చేర్చిన సందర్భములు అపూర్వం ఇంతటి మహాభాగ్యమును పాఠకులకు కలుగ జేసినందులకు మీరు ఎంతైనా అభినందనీయులు చదువుతున్నంత సేపూ ఏమి జరుగునో యని ఉత్కంఠత కలిగించు చున్నది ఇంతటి మహా కావ్యమును చదువుట నిజముగా అదృష్టం నేటి రచయితలు కూడ ఇందలి భాషను గ్రహించి, తమతమ మనోభావములకు నీరు పోయుదురని ఆశిస్తాను

–తన్నీరు సీతారామాంజనేయులు, మచిలీపట్నము

కథలు

హీరో వెంకటేష్ ముఖచిత్రంతో అంధ్రసచిత్ర వారపత్రిక అందంగా ఆకర్షణీయంగా ఉంది

కథలలో "తుంపర నాకు నచ్చింది భార్యాభర్తల అనుబంధాన్ని ఈ కథానికలో పాండ్రంకి సుబ్రమణిగారు చక్కగా వివరించినారు రుక్మిణి పాత్ర నాకు నచ్చింది కందాళ శేషగిరి, నల్లగొండ

★ ★ ★

8–14 మే 87 నాటి అంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రంపై నటుడు వెంకటేష్ చోటుచేసు కోవడం అభిమానులకు కన్నులపండుగగా ఎంతో అనందాన్ని యిచ్చింది "ధన్యజీవి' కథ ఎంతో బాగుంది వృద్ధాప్యంలో వున్న తల్లికి సిగ్గుపడ కుండా సపర్యలు చేయడంలో తప్పులేదని భావించి తన మాతృమూర్తిని ఎంతో ప్రేమగా, అరాధనగా, తన కంటిపాపగా చూసుకునే శర్మలాంటి కొడుకులు ఈనాడు నిజ జీవితంలో చాలా తక్కువ తల్లి తండ్రులను వారి వృద్ధాప్యంలో ఆసరాగా చూడని



ఉత్తరాలు

కొడుకులకు ఈ కథ ఓ కనువిప్పు అని చెప్పడంలో అతిశయోక్తి కాదు రచయిత్రికి అభినందనలు

–హిమబిందు, నాగినీప్రియ, దోర్నకల్

★ ★ ★

వెంకటేష్ ముఖపత్రం కల "పత్రిక' ఈ వారం చాలా బావుంది ఈ సంచికలో తుంపర" మరియు ఎన్ కౌంటర్' కథలు చాలా బావున్నాయి మన సమాజంలో రాజు లాంటి అమాయకులూ, అన్యాయానికి గురయే వారు చాలా మంది ఉన్నారని తెలియచేస్తుంది ఎన్‌కౌంటర్ కథ

సాయిని రాజు, నేలకొండపల్లి

★ ★ ★

వెంకటేష్ ముఖచిత్రంతో వెలువడిన సంచిక ఎంతో ఆకర్షణీయంగా వుంది ఈ వారం కథలలో ధన్యజీవి', 'పశ్చాత్తాపం' కథలు నాకు బాగా నచ్చాయి మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

★ ★ ★

8–14 మే సంచికలో వెలువడిన 'ధన్యజీవి' కథ చాలా బాగుంది ముసలితనంలో తల్లిదండ్రుల బాధలు చక్కగా వివరించారు రచయిత్రికి అభివందనాలు పశ్చాత్తాపం, తుంపర కథలు ఆలోచింప చేసేవిగా వున్నాయి

మేచినేని అనూరాధ, అశ్వారావుపేట

సీరియల్స్

నటుడు వెంకటేష్ ముఖచిత్రంతో విడుదలైన ఈ వారం అంధ్రపత్రిక వీక్లీ మమ్మల్నెంతో ఆకర్షించింది సీరియల్ రాగలత వెరీ ఇంట్రెస్టింగ్‌గా మేము వూహించని మలుపులతో కథాగమనం చక్కని శైలితో పరుగెత్తిస్తున్నారు రచయితకు మా అభినందనలు

–హేమసుందర్, ఉమామనోహరి, దోర్నకల్

శీర్షికలు

చిన్నారి బాలల దీనగాథలు, గర్భస్థ శిశువు చెప్పిన కథలు ఈ రెండు శీర్షికలు జీవితాలకు దగ్గరగా అద్దం పట్టినట్లు విశదీకరిస్తున్నారు

వోడవరపు నాగేశ్వరరావు, రమాదేవి, హైదరాబాదు

★ ★ ★

గర్భస్థ శిశువు చెప్పిన కథలు', చిన్నారి బాలల దీనగాథలు శీర్షికలు మంచి కథలతో బావుంటున్నాయి

కె బి గీతారాణి, పెద్దాపురం ☐

మనవి

సకాలానికి అందని కారణంగా ఈవారం 'హైదరాబాద్ నోట్‌బుక్' ప్రచురించలేక పోతున్నాము

–సం

అంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

5-11 జూన్, '87

శ్రీ ప్రభవ నామ సం జ్యేష్ఠ శు అష్టమి

సంపుటము 79 : సంచిక 40

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు " 2 75
పోస్టులో 6నెలల చందా	రు 80 60
పోస్టులో 12నెలల చందా	రు 161 20

అంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం ·

నటి రజని

(ఫొటో సురేష్‌చంద్ర బచావత్)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :